

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



v i s y i t a u @ m h t t p : / / e సంపుటి 11 | సంచిక 124a

బుధవారం | 28 ఫిబ్రవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, శుక్ల పక్ష తిథి : త్రయోదశి ఉ.10.39, ఆశ్లేష రా.1.17, వర్జ్యం మ. 2.47 నుంచి 4.17 వరకు,
రాహుకాలం: మ.1.30 నుంచి 3.00 వరకు; దుర్ముహూర్తం: ఉ. 10.00 నుంచి 10.48 వరకు, తిరిగి మ. 2.48 నుంచి 3.36 వరకు సూర్యోదయం : ఉ.6.39 గం; సూర్యాస్తమయం: సా. 6.19 గం.

ముగిసిన పోలింగ్



- నాగాలాండ్‌లో 75, • మేఘాలయలో 67 శాతం పోలింగ్ • అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత • రెండు రాష్ట్రాల్లోనూ 60 చొప్పన అసెంబ్లీ సీట్లు • 59 సీట్లకు ఎన్నికల నిర్వహణ • అభ్యర్థి మృతితో విలియమ్ నగర్‌లో పోలింగ్ రద్దు • మార్చి 3న ఈ రెండు రాష్ట్రాల ఫలితాలు వెల్లడి • అకులుటో పట్టణంలో స్వల్ప ఘర్షణ • మరో పోలింగ్ బూత్‌లో నాటు బాంబు పేలుడు • ఒకరికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు

వివరాలు 6లో

జిన్‌పింగ్ పదవిపై చైనాలో నిరసనలు



- 2022 తర్వాత కూడా అధ్యక్షునిగా కొనసాగేందుకు రంగం సిద్ధం • ఇది నియంతృత్వ పోకడలకు నాంది అంటూ విమర్శల వెల్లువ • ఉత్తర కొరియాకు మనకు తేడా ఉండదని హాంకాంగ్ ప్రజాస్వామ్యవాది వ్యాఖ్య • ప్రభుత్వ ప్రతిపాదనలపై పలువురు అభ్యంతరం

వివరాలు 6లో

శ్రీ కేసు కంచికి

ముంబయికి శ్రీదేవి పార్థివదేహం



వెండితెర అతిలోక సుందరి శ్రీదేవి పార్థివదేహం మంగళవారం రాత్రి ముంబయి చేరుకుంది. అనేక ఉత్కంఠ పరిస్థితుల మధ్య దుబాయ్ పోలీసులు ఆమె భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. విమానాశ్రయంలో అన్ని ప్రక్రియలు పూర్తిచేసుకున్న అనంతరం ప్రత్యేక విమానంలో శ్రీదేవి భౌతికకాయాన్ని భారత్‌కు తరలించారు.

- శ్రీదేవి కేసును మూసివేస్తున్నాం : వెల్లడించిన దుబాయి పోలీసులు • స్పృహకోల్పోయి బాత్‌టబ్‌లో మునిగి చనిపోయిందని వెల్లడి • అనేక ఉత్కంఠ పరిస్థితుల మధ్య భౌతికకాయం అప్పగింత • ప్రత్యేక విమానంలో శ్రీదేవి భౌతికకాయం భారత్‌కు తరలింపు • అదే విమానంలో బోనీకపూర్, అర్జున్‌కపూర్, సంజయ్‌కపూర్‌లు • మంగళవారం రాత్రి 9.30 గంటల సమయంలో ముంబయికి చేరిక • శ్రీదేవి నివాసానికి భారీ సంఖ్యలో సినీ ప్రముఖులు • నేటి ఉదయం 9 గంటలకు గ్రీన్ ఏకర్స్ నుంచి కంట్రీ క్లబ్‌కు పార్థివదేహం తరలింపు • 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు అభిమానుల సందర్శనకు అనుమతి • 2 గంటలకు అంతిమ యాత్ర ప్రారంభం • 3.30కి విలే పార్లే హిందూ శ్మశానవాటికలో అంత్యక్రియలు

6లో

రాష్ట్రాభివృద్ధికి యజ్ఞం చేస్తున్నా

కేసీఆర్‌కి మంత్రి పదవి ఇవ్వకపోవడం వల్లే విభజన : చంద్రబాబు

- వ్యక్తిగతంగా నాకు ఎవరిపైనా కోపం లేదు • రాష్ట్ర ప్రయోజనాలే ఎంతో ముఖ్యం • ఉన్నత స్థాయికి చేరినా మూలాలు మరవద్దు
- ఎవరూ వేలెత్తి చూపకుండా ముందుకు సాగుతున్నా
- ప్రతిపక్షంలోనూ ప్రజా సమస్యల కోసం పోరాటాలు
- 'సూర్య' ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : తప్పుగా అంచనా వేయడం వల్లే కేసీఆర్‌కి మంత్రి ఇవ్వలేదని, అందువల్లే రాష్ట్ర విభజన జరిగిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చి 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 'సూర్య' ప్రధాన ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చంద్రబాబు పలు విషయాలను వెల్లడించారు. ఒక్కొక్కసారి చరిత్రను తిరిగిరాయలేమని, కానీ చరిత్రను ఒకసారి సమీక్ష చేసుకోవచ్చన్నారు. కేసీఆర్ కూడా నాతో చాలా బాగుండేవారని, ఇద్దరం కలిసే ఉండేవాళ్లం అన్నారు. కేసీఆర్ కంటే విజయరామరాజు మంచి లీడర్ అని, అందుకే 1999 కేబినెట్‌లో కేసీఆర్‌కు స్థానం ఇవ్వలేదని స్పష్టం చేశారు. విజయరామరాజు ఎప్పటి నుంచో ఉన్నారు. సీబీఐలో కూడా పని చేశాడు. అందుకే మంత్రి పదవి ఇచ్చాం. తప్పుగా అంచనా వేయడం వల్లే కేసీఆర్‌కు మంత్రి పదవి ఇవ్వలేకపోయామని చెప్పారు. చరిత్రలో మిగతా 6లో



చంద్రబాబుకు శుభాకాంక్షల వెల్లువ

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాల్లోకి ప్రవేశించి 40ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన నివాసం వద్ద ఉదయం నుంచి నేతల సందడి నెలకొంది. చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపేందుకు నేతలు, కార్యకర్తలు పెద్దయెత్తున తరలివచ్చారు. టీఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో 40కిలోల భారీ కేక్ తెప్పించి సీఎంతో కట్ చేయించారు.

బాబు రాజకీయాల్లోకి వచ్చి 40 ఏళ్లు

భవిష్యత్ తరాల కోసమే ఈ కష్టం

- ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా • పనిని ఎంతో పవిత్రమైనదిగా అనుకుంటా • లెక్చరర్ పోస్టు ఇస్తామంటే వద్దన్నా
- 'సూర్య' ఇంటర్వ్యూలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు

సూర్య కలర్స్ 9లో




సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

వ్యాపార బంధం

పెట్టుబడులకు భారత్ అనుకూలం



- పారిశ్రామికవేత్తలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలి • వారికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది • దక్షిణ కొరియాతో స్నేహ సంబంధాలు మరింత బలోపేతం • కొరియా చిన్న దేశమైనప్పటికీ అద్భుత ప్రగతి సాధిస్తోంది • ఇండియా - కొరియా వ్యాపార సదస్సులో నరేంద్ర మోడీ • 60 ఏళ్లలో కాంగ్రెస్ రైతులకు ఏం చేసింది? • కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇకపై ఎవరూ కాపాడలేరు • తాము అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో రైతులకు పలు సంక్షేమ పథకాలు • కర్నాటక రైతుల బహిరంగ సభలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: దేశరాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న 2వ ఇండియా - కొరియా వ్యాపార సదస్సులో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడులకు భారత్ అనుకూలమైన దేశమని వెల్లడించారు. పారిశ్రామిక వేత్తలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని మోడీ చెప్పారు. దక్షిణ కొరియాతో స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశలో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కొరియా చిన్న దేశమైనప్పటికీ అద్భుత ప్రగతి సాధిస్తోందని కొనియాడారు. భారత్, కొరియా దేశాల మధ్య వ్యూహాత్మక వ్యాపార సంబంధాలు, పెట్టుబడులే లక్ష్యంగా ఈ సారి సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు భారత్, కొరియాలకు చెందిన దాదాపు 200 మంది వ్యాపారవేత్తలు హాజరయ్యారు. కేంద్ర మంత్రులు అరుణ్‌జైట్లీ, సురేశ్ ప్రభు, రవిశంకర్ ప్రసాద్ కూడా సదస్సులో ప్రసంగించారు. మరోవైపు కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇకపై ఎవరూ కాపాడలేరని మిగతా 6లో

నేటితో వంద రోజులు

జనంతో మమేకమవుతూ జగన్ ప్రజా సంకల్పయాత్ర

- హామీలు...భరోసా..సమస్యలపై ఆరా...ప్రత్యేక దృష్టి
- ఇవే వై.ఎస్.జగన్ కీలక అజెండా
- నాడు ఇడుపుల పాయల నుంచి ప్రారంభమై నేటికి వందో రోజు చేరుకుంటున్న యాత్ర
- సీమల జిల్లాలలో విజయవంతం
- అదే తరహాలో బ్రహ్మరథం పట్టిన నెల్లూరు





(ఏపీ-పొలిటికల్‌బ్యూరో) : రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టే ప్రధాన ఉద్దేశంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఓ కీలక ఘటానికి చేరుకొంది. బుధవారంనాటికి ఆయన చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర వందో రోజుకు చేరుకొంది. దీంతో ఆ పార్టీ నేతల్లో, శ్రేణుల్లో ఎనలేని ధీమా పెరుగుతోంది. జనంతో మమేకం అవుతూ, వారి సమస్యలు తెలుసుకొంటూ, నేనున్నానని భరోసా ఇస్తూ, తాను అధికారంలోకి వస్తే ఏం చేస్తానోనన్న దానిపై ప్రతి బహిరంగసభలో స్పష్టతనిస్తూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముందుకు సాగడం ఆ పార్టీ నేతల్లో నూతనోత్సాహం నింపుతోంది. కడపజిల్లా ఇడుపులపాయలో ప్రారంభమైన ప్రజా సంకల్పయాత్ర ఆ జిల్లా నుంచి కర్నూలుజిల్లాలోకి అక్కడి నుంచి అనంతపురంజిల్లా, అక్కడి నుంచి చిత్తూరుజిల్లా మీదగా అక్కడి నుంచి నెల్లూరుజిల్లాలో పూర్తిచేసుకొని ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో ఈ పాదయాత్ర కొనసాగుతోంది. రాయలసీమలోని అన్ని జిల్లాలలో పాదయాత్ర పూర్తిచేసుకొన్న విషయం తెలిసిందే. అయితే సీమ జిల్లాలలో వై.ఎస్.జగన్‌కు మిగతా 6లో

అంతా ఇంతే!



ఇప్పటికీ లెక్చరర్‌గా కార్యకర్తలకు క్లాసులు తీసుకుంటున్నారు కదా సార్

భూ సర్వే దరఖాస్తులు

30 రోజుల్లో పరిష్కారం

- భూమి సర్వే దరఖాస్తుల పరిశీలన వేగవంతం • సహకరించని సంబంధిత అధికారులపై చర్యలు • నూతన రాష్ట్రం ఏర్పడిన తరువాత సర్వేశాఖపై పనిభారం • మీ సేవా ద్వారా సర్వే కోసం దరఖాస్తులు • త్వరితగతిన పట్టాదారు పాసు పుస్తకాల మంజూరు • సర్వేయర్ల కొరతతో ఇబ్బందులున్నాయి • వాటిని పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు • ఉప ముఖ్యమంత్రి కెఇ కృష్ణమూర్తి

విజయవాడ, సూర్య బ్యూరో : భూమి సర్వే కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోపు పరిష్కరించాలని లేని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతందని ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ శాఖ మంత్రి కె.ఈ కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం ఇరిగేషన్ కాంపౌండులో సర్వే శాఖ రెండు రోజుల సమీక్షా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ శాఖ మంత్రి కె.ఈ కృష్ణమూర్తి సమావేశాన్ని ప్రారంభించారు. తొలుత సెంటర్ ఫర్ గుడ్ గవర్ననెస్ రూపొందించిన హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి కె.ఈ కృష్ణమూర్తి మాట్లాడుతూ నేటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయాల్లోకి వచ్చి 40 సంవత్సరాలు పూర్తయిందన్నారు. నూతన రాష్ట్రం ఏర్పడిన మిగతా 6లో



సూర్య
హైదరాబాద్
బుధవారం
28 ఫిబ్రవరి 2018

కేంద్రంపై నెపాన్ని నెట్టి చేతులు దులుపుకుంటున్న సీఎం కేసీఆర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని సీఎల్పీ ఉపనేత, మాజీమంత్రి జీవన్‌రెడ్డి విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిందిపోయి, కేంద్రంపై నెపాన్ని నెట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులు దులుపుకునే ప్రయత్నాన్ని చేస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీ మీడియా కమిటీ హాల్‌లో జీవన్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు అనుకూలంగా జైరాం రమేష్ నిర్ణయం తీసుకున్నారని టీఆర్ఎస్ మంత్రులు తప్పు పట్టడం హాస్యాస్పదంగా ఉందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జైరాంరమేష్ రూపకల్పన చేసిన విభజనచట్టం వల్లే తాము నష్టపోయామని ఆంధ్రప్రదేశ్ నేతలంటుంటే, టీఆర్ఎస్ నేతలిప్పుడు కొత్త రాగాన్ని అందుకోవడం విడ్డూరంగా ఉందని ధ్వజముత్తారు. విభజన హామీలపై పార్లమెంట్‌లో టీఆర్ఎస్ ఎందుకు నోరు మెదపడం లేదో ప్రజలకు చెప్పాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధనకు ఈనాలుగేళ్లలో ఎందుకు కృషి చేయలేదని ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాల నుంచి టీఆర్ఎస్ ఉద్యమ స్ఫూర్తి ఏమైందన్నారు. జై తెలంగాణ నుంచి జై ఆంధ్ర వరకు టీఆర్ఎస్ స్ఫూర్తి వెళ్లిందంటూ ఎద్దేవా చేశారు. సీబీఐ విచారణ భయం వల్ల కేంద్రంతో, టీఆర్ఎస్ కుమ్మక్కై తెలంగాణకు ద్రోహం చేస్తుందని జీవన్ రెడ్డి ఆరోపించారు. టీఆర్ఎస్ నేతలు ఇంకా గాలిలో మేడలు కడుతున్నారని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా కేసీఆర్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రైతు సమన్వయ సమితులు సమావేశాలు ప్రభుత్వ సమావేశమాలా? లేకపోతే టీఆర్ఎస్ పార్టీ సమావేశమా? అంటూ ఆయన ప్రశ్నించారు. నల్గొండ ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి ఉద్యమ నాయకుడు అయితే, తమ పార్టీ నాయకులు కూడా ఉద్యమకారులేనని అని జీవన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ సాధన కోసం కాంగ్రెస్‌నేతలు సైతం ఉద్యమం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.



భవిష్యత్ తరాల కోసమే ఈ కష్టం

- ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా
- పనిని ఎంతో పవిత్రమైనదిగా అనుకుంటా
- లెక్చరర్ పోస్టు ఇస్తామంటే వద్దన్నా
- 'సూర్య' ఇంటర్వ్యూలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని వారి శ్రేయస్సు కోసం సుదీర్ఘ ఆలోచనలతో ప్రణాళికలు రూపొందించడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్న నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. తెలుగు జాతి భవిత కోసం తన విజన్‌తో సరికొత్త చరిత్రకు నాంది పలికిన దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన రాజకీయాల్లోకి ప్రవేశించి నాలుగు దశాబ్దాలు పూర్తయ్యాయి. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని 'సూర్య' ప్రతినిధితో పంచుకున్నారు.

ప్రశ్న : మామూలుగా, జీవితంలో అమ్మకు సెలవు ఉండదు. ప్రతిరోజూ పనే. అలాగే రాజకీయాల్లో మీకు సెలవు ఉండగా చూడలేదు. మీరు అధికారంలో ఉన్నప్పుడు, అధికారంలో లేనప్పుడు కానీ ఏదైనా అధికారిక పనుల్లో విదేశాలకు పోయినప్పుడు గానీ, ఎప్పుడైనా సెలవుల్లో కుటుంబంతో బయటకువెళ్లినప్పుడు గానీ ఏదోఒక పనిలో నిమగ్నమై ఉంటారు. ఎప్పుడూ మీకు విసుగు అన్పించలేదా?

జవాబు : నేను చేసే పని ఒక పవిత్రమైన భావనతో దాన్నో యజ్ఞంగా భావిస్తాను. అందుకే ఏ పనిచేసినప్పుడైనా దాంట్లోనే ఆనందం పొందుతాను. పనిలో నిమగ్నమై ఆనందంగా పనిచేసినప్పుడు విసుగు ఉండదు. ఎంత టైమైందో కూడా తెలియదు. ఇంకోవైపు ఫలితాలు వస్తుంటే ఆ ఫలితాలు చూసినప్పుడు పది మంది సంతోషంగా ఉండేటప్పుడు వచ్చే సంతృప్తి ఎక్కడా రాదు. అందుకే నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో నేననుకున్న లక్ష్యం కోసం నిరంతరం పనిచేస్తున్నా. దాంట్లో నిరంతరం ఆనందం పొందుతున్నా.

ప్రశ్న : ఓ స్టూడెంట్ పాలిటిక్స్‌లో ఉన్నప్పుడు, యూత్‌లో ఉన్నప్పుడు కమ్యూనిజం వైపు ఆకర్షితులు కాకపోతే ఏదో లోపం ఉన్నట్టు. ఆ తర్వాత కూడా కంటిన్యూ అవుతుంటే దాన్ని కొంచెం ఆలోచించాలని సాధారణంగా అప్పట్లో అనుకుండేవాళ్లు. కానీ మీరు యూనివర్సిటీ రాజకీయాల్లో ఎన్ఎస్‌యూఐ వైపు ఎలా ఆకర్షితులయ్యారు?

జవాబు: రాజకీయంగా ఆలోచించినప్పుడు ప్రజలకు రాజకీయంగా సేవచేయాలి అనుకున్నప్పుడు సైద్ధాంతిక ఆలోచన వేరే. ప్రాక్టికల్ ఆలోచన వేరే. నేను ఆ రోజు ప్రాక్టికల్‌గా దృష్టితో ఆలోచించాను. ఫలానా పార్టీ వల్ల అయితే మనం అనుకున్న లక్ష్యం నెరవేర్చుకోగలుగుతాం. మనం అనుకున్న పనులు చేయగల్గుతాననిపించింది. అది అడాప్ట్ చేసుకున్న తర్వాత వాస్తవమని కూడా రుజువైంది. ఓ వ్యక్తి ఒక లక్ష్యాన్ని ఎంపిక చేసుకునే సమయంలో ఏ దారిలో వెళ్తే అనుకున్న లక్ష్యాన్ని చేరగుల్గుతారని భావించినప్పుడు ఎమోషనల్‌గా నిర్ణయించుకోవడం వేరే. వయస్సును బట్టి, అక్కడున్న పరిస్థితులు, పదిమందిని ఆకర్షించే పరిస్థితిని బట్టి వెళ్లడం వేరే. కానీ దూరదృష్టితో ఆలోచించినప్పుడు దాన్ని బట్టి వెళ్లడం వేరు. నేను అదే దారిలో వెళ్లాను. అదే నా జీవితాంతం జరిగింది.

ప్రశ్న : మీరు స్కూల్‌లో ఉన్నప్పుడు కూడా కొంతమంది ఉపాధ్యాయులు ఈ స్టూడెంట్ భవిష్యత్తులో ఓ గొప్ప నాయకుడిగా కావడానికి కావాల్సిన లక్షణాలు ఉన్నాయని గుర్తించారు కదా. అంత చిన్న వయస్సులోనే నాయకత్వం పట్ల అంత ఆకర్షణ మీకు ఎక్కడి నుంచి వచ్చింది?

జవాబు : చిన్నప్పట్నుంచి నేను వినూత్నంగా ఆలోచించేవాడిని. నేనేదో ఇంటెలిజెంట్ అని చెప్పుకోవడం లేదు. నాలో ఎప్పటికప్పుడు మనవల్ల ఓ సమస్య పరిష్కారం కావాలని అనుకునేవాడిని. సమస్యను పరిష్కారం దృష్టితోనే చూసేవాడిని. మా వూరికి చిన్న ప్రైవేటు బస్సు వచ్చేది. రోడ్లు బాగాలేకపోతే వచ్చేది కాదు. నడిచివెళ్లే పరిస్థితి ఉండేది కాదు. గోతులతో ఆ రోడ్డు బాగుండేది కాదు. ఇది సమష్టి కృషితో సాధ్యమవుతుందని నేను ఇంటికొకర్ని ఎడ్లబండ్లు కట్టుకొని రావాలని ఆహ్వానించాను. రాళ్లతో రోడ్లను పూడ్చాం. దేనికైనా కృషి అవసరం. నేను చిన్నోడ్ని. విద్యార్థిని. మన వూరువాళ్లు వింటారా? మా వాళ్లు వింటారా? అనుకుంటే నేను చేయలేను. ప్రయత్నం చేశాను. ఫలించింది. ఫలితం వచ్చింది.

ప్రశ్న : లక్ష్యం మనం నిర్ణయించుకోవాలి. దాన్ని చేరుకునేందుకు నిరంతర శ్రమ, వ్యూహం ఉండాలని మీరు నిరంతరం చెబుతుంటారు కదా. చిన్నతనంలోనే రాజకీయాల్లోకి రావడానికి మీరు ఏమైనా వ్యూహం పెట్టుకున్నారా? లేదంటే అలా వచ్చి ఈ స్థాయికి ఎదిగారా?

జవాబు : చిన్నప్పుడు నేను విద్యార్థి నాయకుడిని. తొలిసారిగా యూనివర్సిటీ రాజకీయాల్లోకి వచ్చి సామాజిక న్యాయం కోసం మేం పనిచేసి అంతకుముందున్న మొత్తం పరిస్థితిని తారుమారు చేసి సామాజిక న్యాయం చేశాం. అది నా తొలి విజయం. అది చూశాక నేను కూడా వర్సిటీ రోజుల్లో ఎంఏ పాసయ్యాను. పీహెచ్‌డీలో చేరాను. అప్పుడే నేనొక లక్ష్యం పెట్టుకోవాలని అనుకున్నా. అప్పటి పరిస్థితుల్లో యూనివర్సిటీ లెక్చర్ పోస్టు ఇస్తామన్నారు. కానీ నేను తిరస్కరించాను. నేను ఎమ్మెల్యేగా పోటీచేస్తాను. గెలుస్తాను అనే సంకల్పంతోనే ఉండేవాడిని. ఏ దారిలో పోతే మనకంటూ మంచి జీవితం ఉంటుందని ఆలోచించినప్పుడు పోతే ఐఏఎస్‌కు పోవాలి. అందుకు ఆలిండియా సర్వీసెస్ పరీక్షలు రాయాలి. ఇప్పట్లో నాకంత ఓపిక లేదు. రాసినా పాసవుతామనే నమ్మకంలేదు. రెండోదారి ఏమిటని ఆలోచించాను. రాజకీయాల్లోకి వస్తే దాని ద్వారా ప్రజాసేవ చేయవచ్చని భావించాను.

'కేసీఆర్ క్షమాపణ చెప్పాలి'

బీజేపీ ఎమ్మెల్సీ రామచందర్ రావు



న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కించప రిచే విధంగా తెలంగాణ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని బీజేపీ ఎమ్మెల్సీ రామచంద్రరావు తెలిపారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మోదీపై చేసిన వ్యాఖ్యలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎక్కువగా రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయన్నారు. అంతే కాకుండా కేసీఆర్ సొంత జిల్లాలో రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఫసల్ భీమా యోజన, ఇన్ పుట్ సబ్సిడీ పథకాలను సరిగ్గా అమలు చేయడం లేదని విమర్శించారు. ఎన్నికలు వస్తున్నాయని కేసీఆర్ రైతు జపం చేస్తున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్‌పై రైతులు తిరగబడటం ఖాయమని.. 2019 లో కేసీఆర్‌కు రైతులు బుద్ధి చెబుతారన్నారు.

తెలుగు రాష్ట్రాల సీఎస్‌లకు ఢిల్లీ నుంచి పిలుపు

5న కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం



న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ విభజన హామీలపై చర్చించేం దుకు తెలుగు రాష్ట్రాల సీఎస్‌లకు కేంద్రం నుంచి పిలుపు వచ్చింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యద ర్శులు శైలేంద్రకుమార్ జోషి, దినేష్‌కుమార్‌లకు ఆహ్వానాలు పంపింది. మార్చి 5న సాయంత్రం 4గంటల కు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధికారులు వీరిద్దరితోనూ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. విభజనచట్టం అమలు తీరు, మౌలిక వసతుల ప్రాజెక్టులు, 13వ షెడ్యూల్‌లోని అంశాలపై చర్చించనున్నారు. ఈ నెల 23నే ఈ భేటీ కావాల్సి ఉన్నప్పటికీ తెలంగాణ సీఎస్‌కు వీలు పడకపోవడం వల్ల వాయిదా పడింది. విభజన హామీలపై ఆంధ్రప్రదేశ్ నుంచి ఒత్తిడి వస్తున్న నేపథ్యంలో మార్చి 5న ఈ భేటీ ఏర్పాటుచేసినట్టు సమాచారం.

బీజేపీ, టీడీపీలను రద్దు చేయాలి

ఎన్. రఘువీరా రెడ్డి



రాజమండ్రి, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ కాంగ్రెస్ పార్టీ మంగళవారం కాగడాల ప్రదర్శన ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా 5 కోట్ల మంది ప్రజల ఆకాంక్ష అన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చలేని బీజేపీ, టీడీపీలను రద్దు చేయాలని ఎన్నికల కమిషన్‌ను కలుస్తామని తెలిపారు. ఆ రెండు పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. సాక్షాత్తు పార్లమెంటులో అయిన చట్టాలు, ప్రధాన మంత్రి హామీలు, కెబినెట్ నిర్ణయాలకు దిక్కు లేకుండా పోయిందని మండిపడ్డారు. ప్రతీ ఆంధ్రుడి గుండె లబ్ డబ్‌కు బదులు ప్రత్యేక హోదా అని కొట్టుకుంటుందన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల దగ్గర చంద్రబాబు తాకట్టు పెట్టారన్నారు. తెలుగుదేశం పార్టీని చంద్రన్న పార్టీగా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేక హోదాపై కట్ మోషన్ ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే,ఎంపీల కేసుల పరిష్కారంకోసం ప్రత్యేక కోర్టు

అమరావతి,సూర్యబ్యూరో: ఎంపీలు,ఎమ్మెల్యేలపై ఉన్న క్రిమినల్ కేసులపై సత్వరమే విచారణ చేపట్టేందుకు సుప్రీం ఆదేశాలతో రాష్ట్రంలో ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయనున్నారు. విజయవాడలో జిల్లా సెషన్స్ జడ్జి కేడర్‌లో ప్రత్యేక కోర్టుఏర్పాటుతో పాటు సిబ్బందిని మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చారు. జిల్లా జడ్జి,చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, సూపరింటెండెంట్ హెడ్‌క్లర్క్, సూపరిరింటెండెంట్ ట్రాన్సలేటర్,సీనియర్ అసిస్టెంట్ స్టెనోగ్రాఫర్,జూనియర్ అసిసెంట్లు5, టైపిస్టులు2, ఫీల్డ్ అసిస్టెంట్లు3, తదితర సిబ్బందిని నియమిస్తూ న్యాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

సుబాబుల్ రైతులకు న్యాయం చేస్తాం

ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : సుబాబుల్ రైతులకు ధరల విషయంలో న్యాయం చేస్తామని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇటీవలవిడుదల చేసిన జీవో నెంబర్ 31 ప్రకారం పేపర్ మిల్లులు రైతుల నుండి సుబబుల్, జామాయిల్ కర్ర కొనుగోలు చేయటం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిదులు, రైతు నాయకులు పేపర్ మిల్లు యాజమాన్యం తో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం వెలగపూడి సచివాలయంలో సమీక్ష జరిపింది. ఈ చర్చలలో ప్రధానంగా జీఓ నెంబర్31 ప్రకారం నిర్ణయించిన ధరలు అయిన సుబబుల్ టన్నుకు రు.4200, జామాయిల్ రు. 4400 లో కర్ర నరికిన కూలి, రవాణా ఖర్చులు, కర్ర తోలు వలిచిన కూలి, మొదలైనవి మినహాయించి రైతు నుండి నేరుగా కర్ర కొనుగోలు చేయుటకు నికర ధరను తేల్చి కమీషనర్, మార్కెటింగ్ వారికీ తెలియపరచి నేరుగా రైతులకు చెల్లింపులు జరిపేలా ఆదేశాలు ఇచ్చారు. అలాగునే ప్రభుత్వ ఉత్తర్వులలో పొందుపరిచిన విదంగా ప్రతి జిల్లా నుండి కొనవలసిన కర్ర మొత్తం నిర్ణయించిన కొనుగోలు నిష్పత్తి తప్పనిసరిగా అనుసరించాలని పేపరు మిల్లుల యాజమాన్యాలను ఆదేశించడమైంది. వీలైనంతవరకు ఈ పంటలకు ప్రత్యామ్నయ పంటలు వేసుకొనేందుకు రైతాంగాన్ని చైతన్యవంతులను చేయడానికి విస్తరణ విభాగాన్ని కోరారు. బిల్ట్ ట్రీ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ కంపెనీ వారు రైతులను ఈ కర్ర కొనుగోలు తాలూకు రూ.40 కోట్లు చెల్లించాల్సి ఉన్నందున దాని చెల్లింపుల తాలూకు షెడ్యూల్ తెలియచేయాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో మార్కెటింగ్ శాఖా మంత్రి ఆదినారాయణ రెడ్డి గారు , అటవీ శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండేపి డోలా వీరాంజనేయ స్వామి ,మార్కెటింగ్ శాఖ కమీషనర్ శ్యామ్యూల్ ఆనంద్, రైతు సంఘాల నాయకులు మరియు పేపర్ మిల్లుల కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

దేశానికే 'భగీరథ' రోల్‌మాడల్

- ఢిల్లీ 2018-19 వార్షిక తాగునీటి ప్రణాళిక
- రూ. 41.10 కోట్ల రూపాయల ఇన్సెంటివ్
- కేంద్ర తాగునీటి సరఫరా సలహాదారు దినేష్‌చంద్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: దేశానికే తెలంగాణ మిషన్‌భగీరథ ప్రాజెక్టు రోల్‌మాడల్‌గా మారింది. 2022 నాటికి దేశంలోని ప్రతీ ఒక్కరికి సురక్షిత తాగునీటిని అందించాలన్న కేంద్రప్రభుత్వ సంకల్పమని, అయితే తెలంగాణలో ఈకల త్వరలోనే నెరవేరబోతుందని కేంద్ర తాగునీటి సరాఫరా విభాగం అడిషనల్ అడ్వైజర్ దినేష్ చంద్ అన్నారు. మిగతా రాష్ట్రాల కంటే నాలుగేళ్ల ముందుగానే తెలంగాణ ఈ ఘనత సాధించడం గొప్ప విషయమన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలోని పర్యావరణ్ భవన్ లో జరిగిన 2018-19 వార్షిక తాగునీటి ప్రణాళిక సమావేశంలో పాల్గొన్న దినేష్ చంద్, మిగతా రాష్ట్రాలు తెలంగాణ మోడల్ ను అనుసరించాలని సూచించారు. మిషన్ భగీరథ పనులను ఆన్ లైన్ లో పర్యవేక్షించడానికి వెబ్ సైట్, మొబైల్ యాప్ ను సంస్థాగతంగానే రూపొందించుకోవడాన్ని దినేష్ చంద్ ప్రశంసించారు. దాదాపు 30 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మిగిల్చిందన్నారు. దీనితో పాటు పలు పథకాల కోసం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను తెలంగాణ సమర్థవంతంగా ఖర్చు చేసిందన్నారు. అందుకే ఈ సంవత్సరానికి రూ. 41.10 కోట్ల రూపాయల ఇన్సెంటివ్ ఇస్తున్నట్టు ప్రకటించారు. తక్షణమే ఆ నిధులను విడుదల చేయాలని అధికారులను దినేష్ చంద్ ఆదేశించారు. ఎన్ఆర్‌డీడబ్ల్యూపి కింద కేంద్రం ఇచ్చిన 115కోట్ల రూపాయల్లో 92 శాతం నిధులను, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో రక్షిత మంచినీటి సరాఫరా కోసం వాటర్ సబ్ మిషన్ స్కీంలో భాగంగా మంజూరు చేసిన 516 కోట్ల రూపాయల్లో 75 శాతం నిధులను ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం ఖర్చు చేసింది. ఆయా నిధులతో తెలంగాణలోని కొన్ని గ్రామాల్లో తాగునీటి సరాఫరా పథకాలను నిర్వహిస్తుంది. ఈ సమావేశానికి హాజరైన తెలంగాణ గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ఇంజనీర్-ఇన్-చీఫ్ బిజ్జల సురేందర్ రెడ్డి, మిషన్ భగీరథపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణలోని ప్రతీ ఇంటికి సురక్షిత మంచినీటిని అందించేందుకే మిషన్ భగీరథను ప్రారంభించామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న తాగునీటి పథకాలను మిషన్ భగీరథలో అనుసంధానించి మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర తాగునీరు,పారిశుద్ధ్య విభాగం డిప్యూటీ అడ్వైజర్ రాజశేఖర్, ఎన్ఆర్‌డీడబ్ల్యూపి కన్సల్టెంట్ నర్సింగరావు, ఈఈ మూర్తితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మీ నేతృత్వంలో ఏపీ అగ్రగామిగా నిలవాలి

సీఎం చంద్రబాబుకు మంత్రి కాలవ శ్రీనివాసులు శుభాకాంక్షలు



వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : సీఎం చంద్రబాబునాయుడు రాజకీయ అరంగేట్రం చేసి 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉండవల్లి సమీపంలో ఉన్న సీఎం చంద్రబాబు నివాసంలో మంగళవారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా పెన్సిల్ తో గీసిన చంద్రబాబునాయుడు చిత్రపటాన్ని సీఎంకు ఎం గ్రూప్ పతినిధులతో కలిసి మంత్రి కాలవ శ్రీనివాసులు అందజేశారు. భవిష్యత్తుల్లోనూ రాజకీయాల్లో తమదైన శైలిలో ముందుకు సాగాలని, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధి పరంగా దేశంలోనే అగ్రగామిగా నిలవాలని మంత్రి కాలవ శ్రీనివాసులు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ - గవర్నెన్స్ ద్వారా సుపరిపాలన

కేంద్ర మంత్రి జితేంద్రసింగ్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఈ-గవర్నెన్స్ ద్వారా సుపరి పాలన సాధ్యమవుతుందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. హెచ్ ఐసీసీలో జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సు ముగింపు కార్యక్రమానికి కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సదస్సులో ప్రతిని ధులు దేశవ్యాప్తంగా అనుసరిస్తున్న వినూత్న విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా జితేంద్రసింగ్ మాట్లాడుతూ కనిష్ట ప్రభుత్వం-గరిష్ట పాలన నినాదంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగ్గా వినియోగిస్తూ సేవలను అభివృద్ధి చేస్తోందని చెప్పారు. ప్రతిభ కనబరిచిన అధికారులకు పురస్కారాలు అందించి ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రధాని మోదీ దిశానిర్దేశంతో టెక్నాలజీని భారీగా వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ-గవర్నెన్స్ ద్వారా సేవలను సులభతరంగా అందించగలుగుతున్నట్లు వెల్లడించారు. మెరుగైన ఈ-గవర్నెన్స్ (ఈ-పాలన) అందించిన 8 విభాగాల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన విధానాలకు పురస్కారాలు లభించాయి. తెలంగాణకు చెందిన మీసేవా 2.0కు ఈ-గవర్నెన్స్ పురస్కారం లభించింది.

ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: మంగళవారం నుంచి మార్చి ఒకటి వరకు మూడు రోజుల పాటురాష్ట్ర పర్యటనకు వచ్చిన ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడుకు బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్, రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి అధర్‌సిన్హా, హైదరాబాద్ జిల్లా సంయుక్త కలెక్టర్ నిఖిల ఘనస్వాతం పలికారు. మంగళవారంనాడు మధ్యాహ్నం ఉపరాష్ట్రపతి భారత వాయుసేన ప్రత్యేక విమానంలో బేగంపేటకు చేరుకున్నారు.

తెలంగాణకు ఢిఫె ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్ కేటాయించాలి

- కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామాన్‌కు మంత్రి కేటీఆర్ లేఖ
- అన్ని విధాల అనువైన పరిస్థితులున్న తెలంగాణను విస్మరించరాదు
- ఢిపెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్ యువతకు ఉపాధివకాశాలు
- హైదరాబాద్‌లో అనేక రక్షణరంగ సంస్థల కార్యకకలపాలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణకు ఢిపెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి పరిశ్రమల మంత్రి కేటీ రామారావు కోరారు. ఈ కారిడార్ ఎర్పాటు తెలంగాణకు అన్ని రకాల అర్హతలున్నాయన్నారు. తెలంగాణకు ఢిపెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్ ఏర్పాటు ద్వారా తెలంగాణ స్థానిక యువతకు మరింత ఉపాది లభిస్తుందన్నారు. గత 5 దశాబ్దాలుగా అద్భుతమై ఏయిరో స్పేస్ అండ్ ఢిపెన్స్ ఈకోసిస్టమ్ తెలంగాణలో ఉన్నదన్న మంత్రి, ఈ మద్య బుందేల్ ఖండ్, చెన్నై-బెంగళూర్ ప్రాంతాలకు ఢిపెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్ కేటాయించిన తీరుగానే తెలంగాణకు సైతం కేటాయించాలన్నారు. ఈ మేరకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామాన్ కు మంత్రి ఒక లేఖను రాశారు. ఈ బడ్జెట్ లో రెండు ఢిపెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్లను ప్రకటించిన కేంద్రం, అన్ని విధాల అనువైన పరిస్థితులున్నప్పటికీ తెలంగాణను విస్మరించడం పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. నూతన రాష్ట్రానికి ఈ కారిడార్ల కేటాయిస్తే ఇక్కడి యువతకు అనేక

ఉద్యోగా ఉపాధి అవకాశాలు వస్తాయని మంత్రి తెలిపారు. తెలంగాణలో ఉన్న ఏయిరో స్పేస్ డిఫెన్స్ అనూకూల వాతావరణాన్ని మంత్రి తన లేఖలో వివరించారు. ఈకో సిస్టమ్ ఉన్న చోట ఢిపెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్ కేటాయిస్తేనే మరిన్ని పెట్టుబడులు వస్తాయని మంత్రి కెటి రామారావు అన్నారు. తెలంగాణ వ్యహాత్మకంగా ప్రదేశంలో ఉన్నదని, ఇక్కడి డిఆర్ డివో, అర్ సిఐ, డిర్ డియల్, బిడియల్,

మిధాని, ఏన్ సియల్ వంటి అనేక రక్షణ రంగ సంస్థలు ఇక్కడే ఉన్నాయని మంత్రి తన లేఖలో గుర్తు చేశారు. దీంతోపాటు టాటా అడ్వాన్స్ సిస్టమ్స్, హెచ్ బియల్, అస్ట్రా మెదలయిన ప్రయివేట్ రంగంలోనూ పలు సంస్థలు ఏయిరో

స్పేస్ మరియు ఢిపెన్స్ రంగంలో పనిచేస్తున్నాయన్నారు. అయా సంస్థలు ప్రపంచ ప్రఖ్యాత సంస్థలకు భాగస్వాములుగా ఉన్నాయని, ఇలాంటి చోటనే ఢిపెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్ ఎర్పాటు చేస్తే పెట్టుబడులు భారీగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి విమాన సౌకర్యం ఉన్న శంషాబాద్ అంతర్జాతీ విమానాశ్రయం, వరంగల్, బేగంపేట, దుండిగల్, హకీంపేటలో విమానాశ్రమ సదుపాయం ఉందన్నారు. దీంతోపాటు ఇతర నగరాలకు లేని ఏనిమిది లేన్ల హైస్పీడ్ అవుటర్ రింగ్ రోడ్డు ఉందన్నారు. తెలంగాణకు ఉన్న మౌలిక

వసతులతోపాటు తెలంగాణ ప్రభుత్వం ఏయిరోస్పేస్ ఢిపెన్స్ రంగాన్ని ప్రాధాన్యత రంగంగా పెట్టుకున్నదన్నారు. ఈ మేరకు ఆదిబట్ల, జియంఅర్ విమానాశ్రానికి అనుకుని ఉన్న రెండు పార్కుల్లో ఇప్పటికే ఉత్పత్తులు కొనసాగుతున్నాయన్నారు. దీంతోపాటు ఎలిమినేడులో మరోపార్కు, మెదక్ లోని నిమ్జ్ లో ప్రత్యేకంగా మరోక ఏయిరో స్పేస్ ఢిపెన్స్ క్లస్టర్ ను ఎర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. దీంతోపాటు నగరంలో ఢిఫెన్స్ ఇంక్యూబేటర్ ఎర్పాటును సైతం ప్రభుత్వం పరిశీలీస్తుందన్నారు. ఇంతలా ప్రభుత్వ ఢిపెన్స్ తయారీ రంగానికి ప్రాధాన్యత

ఇస్తున్న విషయాన్ని కేంద్రం పరిగణలోకి తీసుకోవాలని మంత్రి నిర్మలా సీతారామన్ కోరారు. దీంతోపాటు అంతర్జాతీయ స్థాయి కంపెనీలైన బోయింగ్, లాకీడ్ మార్టిన్, సికోర్స్కీ వంటి కంపెనీలు హైదరరాబాద్ నగరాన్ని తమ తయారీ కేంద్రాలుగా ఎంచుకున్న విషయాన్ని తెలిపారు. ప్రాట్ అండ్ విట్నీ వంటి సంస్థలు తమ ఇంజిన్ శిక్షణ కేంద్రంగా నగరాన్ని ఎంపిక చేసుకుందన్నారు. తెలంగాణలో 26 యూనివర్సీటీలు, 700లకు పైగా ఇంజనీరింగ్ కాలేజీలు, సూమారు 280 పాలిటెక్నిక్ కాలేజీలున్నాయని, వీటి ద్వారా ప్రతి ఏటా టెక్నికల్ పరిజానం ఉన్న యువకులు బయటకు

వస్తున్నారన్నారు. నగరంలో కనీసం 1000 యంయస్ యంఈలు ఢిపెన్స్ మరియు ఏయిరో స్పేస్ రంగంలో పనిచేస్తున్నాయని, అనేక భారత రక్షణ, అంతరిక్ష కార్యక్రమాల్లో వీటికి భాగసామ్యం ఉందని, ఇలా అన్ని విధాలుగా తెలంగాణకు ఢిపెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్ కేటాయించేందుకు అన్ని అర్హతలున్నాయని తెలిపారు. ఈ

నేపథ్యంలో కేంద్రం సానూకూలంగా స్పందించి తెలంగాణకు ఢిపెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్ కేటాయించాలని కోరారు.

ఆయన అత్యంత దుర్మార్గమైన రాజకీయ నేత

హైదరాబాద్, మేజర్‌న్యూస్: పదవి కోసం ఎవరినైనా ముంచు అన్నదే చంద్రబాబు తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజలకు ఇచ్చిన సందేశమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నమ్మించు, వంచించు, దోచేయ్ అన్నది చంద్రబాబుకు బాగా తెలిసిన పదాలని అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. చంద్రబాబు అత్యంత దుర్మార్గమైన రాజకీయ నేత అంటూ నిప్పులు చెరిగారు. హైదరాబాద్‌లోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో అంబటి రాంబాబు మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆయన ఈ సందర్భంగా చంద్రబాబు నలభై ఏళ్ల రాజకీయ జీవితం గురించి మీడియాకు వివరించారు. రాజకీయ జన్మనిచ్చిన ఎన్టీ రామారావు మరణానికి చంద్రబాబే కారణమని, వెన్నుపోటు పొడవటం చంద్రబాబు వ్యక్తిత్వమని అన్నారు. "ఎన్టీఆర్ మరణానికి చంద్రబాబే కారణం. పైగా ఆయన ఫోటోకు దండలు వేసి గొప్పలు చెబుతారు. ఊసరవెల్లికి రంగులు మార్చడంలో తర్ఫీదు ఇవ్వగల సమర్థుడు చంద్రబాబు. మిమిక్రీ ఆర్టిస్టులకు స్వరాలు నేర్పగల నైపుణ్యం చంద్రబాబుది. అలాంటి సమర్థుడిని భవిష్యత్‌లో ఎవరూ చూడరు. ఎన్టీఆర్ తెరపై నటిస్తే చంద్రబాబు నిజ జీవితంలో నటిస్తున్నారు. సందర్భాన్ని బట్టి మాటలు మార్చడంలో చంద్రబాబు తర్వాతే ఎవరైనా. 1983లో ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చంద్రబాబు మంత్రిగా ఉన్నారు. ఎన్టీఆర్ పార్టీలోకి వెళతారా అని మీడియా అడిగితే ఇందిరగాంధీ ఆదేశిస్తే మామపై పోటీ చేస్తానని ప్రగల్భాలు పలికాడు. ఆ తర్వాత ఓడిపోయి ఎన్టీఆర్ పంచన చేరాడు. తర్వాత మెల్లిమెల్లిగా టీడీపీని కబ్జా చేశాడు. లక్ష్మీపార్వతిని ఎన్టీఆర్ వివాహం చేసుకోవడం ద్రోహంగా చిత్రీకరించి గద్దెనెక్కాడు. చివరకు ఎన్టీఆర్‌పై చెప్పులు వేయించాడు. కాంగ్రెస్ నుంచి వచ్చి సొంతమామను మెడ పట్టుకుని గెంటిన నీచ చరిత్ర చంద్రబాబుది. రెండెకరాల చంద్రబాబు 40 ఏళ్లలో 2 లక్షల కోట్లు సంపాదించారు. పైగా నీతి నిజాయితీ అని మాట్లాడతారు. చంద్రబాబు అవినీతికి వ్యతిరేకంగా కేసులు వేస్తే కోర్టుకెళ్లి స్టే తెచ్చుకున్నారు. నిజంగా విచారణ జరిగితే చంద్రబాబు జైలుకు వెళ్లడం ఖాయం. అందుకని అన్ని వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నాడు. ఈ 40ఏళ్లలో చంద్రబాబు చేసిందేమీ లేదు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలా చంద్రబాబు ఒక్క మంచిపనీ చేయలేదు.

సాంకేతిక పరిజ్ఞానంతో అక్రమాలకు అడ్డుకట్ట

- సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి
- పారదర్శకపాలనకు శ్రీకారం
- రెండోరోజు ఈ-గవర్నెన్స్ సదస్సు
- పౌర సరఫరాల శాఖ కమిషనర్ సి.వి. ఆనంద్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంత వరకు ఉపయోగించుకుని పారదర్శకత, జవాబుదారీతనం, సత్వర ఫలితాలే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం గత కొంతకాలంగా పౌరసరఫరాల శాఖలో చేపట్టిన సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సి.వి. ఆనంద్ అన్నారు. సాంకేతికతతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా, రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరుగుతున్న 21వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో రెండవ రోజు మంగళవారంనాడు సాంకేతిక పరిజ్ఞానంతో తెలంగాణ ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ బలోపేతానికి తీసుకుంటున్న వినూత్న చర్యలను, సంస్కరణలను పవర్‌ఫాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆనంద్ వివరించారు. జాతీయ ఆహార భద్రత కార్డుదారులకు కేంద్ర ప్రభుత్వం ఒక్కో వ్యక్తికి నెలకు కిలో రూ. 3 లకు ఐదు కిలోల చొప్పున బియ్యాన్ని సరఫరా చేస్తుండగా, తెలంగాణ ప్రభుత్వం కుటుంబంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున కిలో రూ. 1కే సరఫరా చేస్తుందని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2.75 కోట్ల మంది లబ్ధిపొందుతున్నారని తెలిపారు. ప్రతి నెల 1.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని అన్నారు.

దళారులకు చెక్: మధ్యవర్తుల ప్రమేయం లేకుండా కనీస మద్దతు ధరకు రైతుల నుంచి ధాన్యం సేకరించి, ఆన్‌లైన్ (ఆన్‌లైన్ ప్రొక్యూర్మెంట్ మేనేజ్‌మెట్ సిస్టం – ఒపిఎంఎస్) ద్వారా చెల్లింపులు చేస్తున్నామని, 2016 ఖరీఫ్, 2017 రబీ, ఖరీఫ్లలో రూ. 11 వేల కోట్లు 15 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ విధానాన్ని దేశంలోని పలు రాష్ట్రాలు సైతం అనుసరిస్తున్నాయని అన్నారు. రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసే నిత్యావసర సరుకులు పక్కదారి పట్టకుండా అర్హులకు అందేలా సరఫరా నుండి పంపిణీ వరకు కంప్యూటరీకరణ, రేషన్ దుకాణాల్లో ఈపాస్ మెషీన్లు, ఎలక్ట్రానిక్ తూకాలు, సరుకుల రవాణా వాహనాలకు జీపిఎస్, గోదాముల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేశామని వివరించారు. అక్కడ జరిగే లోడింగ్, అన్లోడింగ్ లావాదేవీలను ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు హైదరాబాద్ కేంద్రంగా పౌరసరఫరాల భవన్లో కమాండ్ కంట్రోల్ సెంటర్ను ఏర్పాటు చేశామని, త్వరలో అన్ని జిల్లా పౌరసరఫరాల కార్యాలయాల్లోను ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

12–15శాతం బియ్యం మిగులు: రేషన్ షాపుల్లో ఈపాస్ విధానం అమలు వల్ల ప్రతి నెల 12 నుంచి 15 శాతం బియ్యం మిగులవుతుందని అన్నారు. రేషన్ లబ్ధిదారులు కోరుకున్న రేషన్ షాపుల నుండి సరుకులు తీసుకునేలా పోర్టబిలిటీ విధానాన్ని అమలు చేస్తున్నాం. గోదాముల నుంచి రేషన్ షాపులకు సరుకులు చేరగానే లబ్ధిదారులకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందిస్తున్నాం. రేషన్ లావాదేవీలను సామాన్య ప్రజలు సైతం ప్రత్యక్షంగా తెలుసుకునేలా టీ-రేషన్ మొబైల్ యాప్‌ను రూపొందించామని, పౌరసరఫరాల శాఖ అధికారులు ఎక్కడినుంచైనా ఈ యాప్ ద్వారా తన రోజువారీ కార్యక్రమాలు నిర్వహించుకునేలా 13 అప్లికేషన్లద్వారా ప్రభుత్వ సేవలను రూపొందించామని అన్నారు.

'బస్సు యాత్రకు లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని టీఆర్ఎస్ నేతలు'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రజా చైతన్య బస్సు యాత్రపై టీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను హాస్యాస్పదంగా ఉన్నాయని టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి మండిపడ్డారు. బస్సు యాత్రకు లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ముఖ్యమంత్రి కేసీఆర్, రైతు సమన్వయ సమితులు, ప్రమాద బీమాను ప్రకటించారని అన్నారు. తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పే కేసీఆర్, నాలుగేళ్లుగా ముఖ్యమంత్రికి వ్యవసాయ సంక్షోభం గుర్తు రాలేదని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయం, రైతులపై కక్ష సాధింపు ధోరణితో ఉన్న కేసీఆర్, ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు బీమా గుర్తుకొచ్చాయని ఎద్దేవా చేశారు. దొంగ సర్టిఫికెట్‌తో డాక్టర్ గా చెలామణి అవుతున్న మంత్రి లక్ష్మారెడ్డి సైతం కాంగ్రెస్ ప్రజా చైతన్యయాత్రపై విమర్శలు చేయటం హాస్యాస్పదంగా ఉందని మల్లురవి ఎద్దేవా చేశారు. పాలమూరులో పట్టులేని లక్ష్మారెడ్డి బస్సుయాత్రపై విమర్శలు చేయడం ద్వారా పబ్లిసిటీ తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆర్టీసీ నష్టాలు, నగరంలో డొక్కు బస్సులు తిరుగుతుంటే ఏసీ కార్లలో తిరుగుతూ సామాన్యుల బాధలు పట్టించుకోని రవాణామంత్రి మహేందర్ రెడ్డి సైతం విమర్శలు చేయటం దెయ్యాలు వేదలు వల్లించినట్లుగా ఉందన్నారు. రవాణాశాఖపై పట్టులేక అనుమతులు లేని బస్సులు, రోడ్లపై అడ్డగోలుగుగా తిరుగుతూ సామాన్యులను బలిగొంటున్న నోరుమెదపని మహేందర్ రెడ్డి, బస్సుయాత్రపై విమర్శలు చేయడం ద్వారా ముఖ్యమంత్రి వద్ద మార్కులు కొట్టేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సాగునీటి ప్రాజెక్టుల పేరుతో అడ్డగోలుగా దోచుకుంటున్నారని మల్లురవి ఆరోపించారు.

గ్రూపు 1, 3, 4 ఉద్యోగాల నోటిఫికేషన్ జారీ చేయాలి

- ఏడు, ఎనిమిదేళ్లుగా నియామక ప్రక్రియ శూన్యం
- వెంటనే భర్తీ చేయాలన్న ఆర్. కృష్ణయ్య



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో గ్రూపు 1, 3, 4 ఉద్యోగాలకు నోటిఫికేషన్లను జారీ చేయాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఆయన చర్చలు జరిపారు. డిగ్రీ, జూనియర్ లెక్చరర్ల భర్తీ గురించి, ఎయిడెడ్ విద్యా సంస్థల పోస్టుల భర్తీ, యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి నోటీపికేషన్లను జారీ చేయాలని సీఎస్‌ను కోరారు. గ్రూపు 1, 3, 4 ఉద్యోగాల కోసం రాష్ట్రంలో ఎనిమిది లక్షల మంది సన్నద్ధమవుతున్నారని కృష్ణయ్య చెప్పారు. పాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి మాత్రం జాప్యం చేస్తున్నదని కృష్ణయ్య అన్నారు. నూతనంగా 125 కొత్త మండలాలను, 25 రెవిన్యూ డివిజన్లను ఏర్పాటు చేశారని, అలాగే 40 పోలీసు డివిజన్లను నూతనంగా ఏర్పాటు చేశారన్నారు. కొత్త రెవిన్యూ డివిజన్లు, పోలీసు డివిజన్లు ఏర్పాటు చేసినప్పటికీ, చాలిచాలని సిబ్బంది వల్ల ఇబ్బందులు తప్పడం లేదన్నారు. తక్షణమే ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని సీఎస్‌ను కోరారు.

ఇంటింటికి 'నీటి' పథకం అమోఘం

కర్నాటక ప్రెస్ అకాడమీ చైర్మన్ సిద్ధరాజు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ప్రజల కనీస అవసరమైన తాగునీటిని అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న భగీరథ ప్రయత్నం అభినందనీయమని కర్నాటక ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ సిద్దరాజు అన్నారు. మిషన్ భగీరథతో తెలంగాణ చరిత్ర సృష్టించిందన్నారు. తెలంగాణలో అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడానికి కర్నాటక ప్రెస్ అకాడమి నేతృత్వంలో 30 మంది కన్నడ జర్నలిసుబృందం రాష్ట్రంలో పర్యటిస్తున్నది. ఇందులో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం కోమటిబండలో నిర్మించిన మిషన్ భగీరథ హెడ్ వర్క్స్ ను పరిశీలించింది. అక్కడ ఏర్పాటుచేసిన భగీరథ పనుల ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. మిషన్ భగీరథ పై రూపొందించిన వీడియో ప్రజెంటేషన్‌నుచూసి ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ ప్రెస్ అకాడమి ఛైర్మెన్ అల్లం నారాయణ , కర్నాటక జర్నలిస్టుల బృందానికి వివరించారు. ఆ తర్వాత కోమటిబండ హెడ్ వర్క్స్ సాంకేతిక వివరాలను మెదక్ మిషన్ భగీరథ ఎస్.ఈ చక్రవర్తి తెలియచేశారు. పనులు జరిగిన తీరుతో పాటు నీటి సరాఫరా జరుగుతున్న ఆవాసాల్లోని ప్రస్తుత పరిస్థితిని వివరించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన కర్నాటక ప్రెస్ అకాడమి ఛైర్మెన్ సిద్దరాజు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతీ ఒక్కరికి రోజుకు 100 లీటర్ల నీటిని అందించాలన్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పం చాలా గొప్పదన్నారు. ఇంత గొప్ప ప్రాజెక్టును చూసే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయత్నం దేశానికి ఆదర్శమన్నారు. కోమటిబండలో నిర్మించిన భగీరథ హెడ్ వర్క్స్ ను ఇప్పటిదాక చూడనందుకు బాధగా ఉందని తెలంగాణ ప్రెస్ అకాడమి ఛైర్మెన్ అల్లం నారాయణ అన్నారు. మిషన్ భగీరథలో భాగంగా ఇంత భారీ పరిమాణంలో కట్టడాలను నిర్మించడం అద్భుతమన్నారు. మిషన్ భగీరథతో తెలంగాణ సమాజంలో ఆర్థిక, ఆరోగ్య రంగాల్లో మౌలికమైన మార్పు కచ్చితంగా వస్తుందన్నారు. ఇంటింటికి నీటితో పాటు ఇంటర్నెట్ అందించి డిజిటల్ రంగంలో తెలంగాణ విప్లవాత్మక విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్.ఈ చక్రవర్తి, ఈఈ రాజయ్య, కమలాకర్,డీ.ఈ నాగార్జున, సీనియర్ జర్నలిస్టులు టంకశాల అశోక్, పల్లెరవికుమార్, ఇస్మాయిల్, మారుతీసాగర్ తో పాటు కర్నాటక జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

మంత్రిగంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం,సూర్యబ్యూరో: ఆంధ్రప్రదేశ్ బోర్డు ఆఫ్ ఇంటర్‌మీడియట్ పరీక్షలు నిర్వహించే పరీక్ష పత్రాల సెట్ నెంబరును బుధవారం ఉదయం 5.30 నిముషాలకు విడుదల చేయనున్నట్లు మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు.ఇంటర్మీడియెట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం నుంచి ప్రారంభమయ్యే ఇంటర్‌ప్రథమ,ద్వితీయ సంవత్సరాల పరీక్షలకు 10,26,891 మంది విద్యార్థులు హాజరవుతారని మంత్రి గంటా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1423 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. 116 కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామని, విజయవాడలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని సులువుగా గుర్తించడానికి యాప్ తయారు చేశామని ఆయన తెలిపారు.

ప్రజా సంకల్ప యాత్ర 99వ రోజు సాగిందిలా



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రతిపక్షనేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర ప్రకాశం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. మంగళవారం ఉదయం మార్కాపురం నియోజకవర్గంలోని కటురివారిపాలెం నుంచి ఆయన 99వ రోజు పాదయాత్రను ఆరంభించారు. దారిపొడవునా ప్రజలు జగన్‌కు ఘనస్వాగతం పలుకుతున్నారు. అక్కడి నుంచి కొండేపి నియోజకవర్గంలోని అగ్రహారం క్రాస్ రోడ్డు మీదుగా తలమళ్ల చేరుకొని మధ్యాహ్న భోజన విరామం తీసుకున్నారు. అనంతరం ఫిరదోసినగర్, గోగినేనిపాలెం క్రాస్ రోడ్డు మీదుగా ఉప్పలపాడు చేరుకున్నారు. అక్కడ ప్రజలతో జగన్ మమేకమయ్యారు. ఇప్పటి వరకు వైఎస్ జగన్ 1,323.8 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు.

ప్రజాసంకల్పయాత్ర 100వ రోజు షెడ్యూల్ ఇలా

ప్రతిపక్షనేత, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర 100వ రోజు షెడ్యూల్ ఖరారు అయింది. ఈమేరకు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం పాదయాత్ర షెడ్యూల్‌ను విడుదల చేశారు. బుధవారం ఉదయం ఉప్పలపాడు శివారు నుంచి వైఎస్ జగన్ పాదయాత్రను ప్రారంభిస్తారు. అక్కడ నుంచి వెల్లురు క్రాస్, మర్రిచెట్లపాలెం, బుదవాడ, రామతీర్థం మీదుగా చీమకుర్తి వరకు కొనసాగిస్తారు. వైఎస్ జగన్ రాత్రికి అక్కడే బస చేస్తారు. ఇదిలావుంటే వైఎస్ జగన్ తన 99వ రోజు పాదయాత్రను ముగించారు. నేడు 16.2 కిలోమీటర్లు నడిచారు. ఇప్పటివరకు ఆయన మొత్తం 1340 కిలోమీటర్లు నడిచారు. కాటూరివారి పాలెం, అగ్రహారం, అన్నారం క్రాస్, తలమళ్ల, ఫిరదోసి నగర్, గోగినేనిపాలెం క్రాస్ మీదుగా ఉప్పలపాడు వరకు పాదయాత్ర సాగింది.

2019 జూన్ నాటికి దేవాదుల మూడో దశ, మల్కాపూర్ పనులు పూర్తి

- 365 రోజులు నీటిని లిఫ్ట్ చేసే విధంగా తుపాకుల గూడెం వద్ద బ్యారేజీ నిర్మాణం
- మల్కాపూర్ రిజర్వాయర్ పూర్తయితే స్టేషన్ ఘన్‌పూర్ కరవు మాయం
- వచ్చే జూన్ నుంచి స్టేషన్ ఘన్‌పూర్‌లో డిగ్రీ కాలేజీ ప్రారంభిస్తాం
- స్టేషన్ ఘన్‌పూర్ ప్రజల రుణం తీర్చుకునేందుకు పనిచేస్తున్నాను
- ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో తాగునీరు, సాగునీరు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే విధంగా దేవాదుల మూడో దశ పనులు, తుపాకులం గూడెం వద్ద బ్యారేజీ పనులు వేగంగా జరుగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియ శ్రీహరి అన్నారు. 2019 జూన్ నాటికి పూర్తిచేసేలా పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం, రాజవరం గ్రామంలో పగాల సంపత్ రెడ్డి తల్లిమృతి చెందిన సందర్భంగా కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాడు భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా దేవాదులకు రూపకల్పన చేసి మొదటి దశ పనులు ప్రారంభించడం జరిగిందని, దేవాదుల మొదటి, రెండో దశ పనులు పూర్తయి, మూడో దశ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. సవరించిన అంచనాల ప్రకారం దేవాదులకు 13,400 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందన్నారు. ఇందులో ఇప్పటికే 9,400 కోట్ల రూపాయలు ఖర్చుచేయడం జరిగిందన్నారు.జూన్ 2019 వరకు మొదటి, రెండో, మూడో దశ పనులు పూర్తి చేయాలని సంకల్పించామని చెప్పారు. గోదావరి నది నుంచి 365 రోజులు నీటిని లిఫ్ట్ చేసే విధంగా తుపాకుల గూడెం వద్ద 2100 కోట్ల రూపాయలతో బ్యారేజీ నిర్మాణం జరుగుతుందని, దీనిని 2019 వరకు పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈరెండింటి పనులు పూర్తయింతే మొదటి దశలో రెండు మోటర్లు, రెండో దశలో రెండు మోటర్లు, మూడో దశలో ఆరు మోటర్లు ఉపయోగించి మొత్తం పది పంపులతో దాదాపు 270 రోజులు గోదావరి నుంచినీటిని లిఫ్ట్ చేసి 60 టిఎంసీలను వ్యవసాయానికి ఉపయోగించుకునే వీలుందన్నారు. మల్కాపూర్ రిజర్వాయర్ నుంచి ధర్మసాగర్ రిజర్వాయర్ కు నేరుగా 90 రోజులపాటు 10.7 టిఎంసీల నింపే విధంగా లిఫ్టులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మల్కాపూర్ రిజర్వాయర్ నుంచి స్టేషన్ ఘన్ పూర్, అశ్వరావు పల్లి రిజర్వాయర్‌కు నీటిని తీసుకోవచ్చని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. ఎత్తైన ప్రదేశంలో మల్కాపూర్ రిజర్వాయర్ కడుతుండడం వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాకు తాగునీరు, సాగునీరు సమస్య శాశ్వతంగా తీరుతుందని చెప్పారు. వరంగల్ లో పెద్ద రిజర్వాయర్లు లేవని దేవాదులలో భాగంగా మాకొక రిజర్వాయర్ కావాలని అడిగినప్పుడు మల్కాపూర్ రిజర్వాయర్‌కు ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిపాదనలు సిద్ధం చేయించారని చెప్పారు. ఇదే అంశాన్ని నిన్న కరీంనగర్ సభలో కడియం శ్రీహరి ప్రతిపాదనల మేరకు మల్కాపూర్ రిజర్వాయర్ ఇచ్చామని చెప్పారని గుర్తు చేశారు. మల్కాపూర్ రిజర్వాయర్ కు సహకరించాలని లింగంపల్లి గ్రామాలకు, మల్కాపూర్ రిజర్వాయర్ కింద ఉన్న ఇతర గ్రామస్తులను కోరుతున్నానని చెప్పారు. నాడు దేవాదుల అన్నప్పుడు కడియం శ్రీహరి రాజకీయాల కోసం దేవాదుల అంటున్నారని చెప్పారు. కానీ నేడు అన్నింటికి అదేముఖ్యమైందని, అదేవిధం గామల్కాపూర్ రిజర్వాయర్ పూర్తయితే స్టేషన్ ఘన్ పూర్ లో కరువు, వలసలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో రాజకీయంగా నాకు జన్మనిచ్చిన స్టేషన్ ఘన్ పూర్ ప్రజల రుణం తీర్చుకోవాలనే నాడు దేవాదుల, నేడు మల్కాపూర్ లకు శ్రీకారం చుట్టానని చెప్పారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజక వర్గంలో డిగ్రీ కాలేజీ కావాలని అడుగుతున్నందున 2018–19 జూలై నుంచి ప్రారంభం అయ్యే విధంగా కాలేజీని మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సంక్షేమ చర్యలు చేపట్టాలి

దివ్యాంగుల జాతీయ చీఫ్ కమిషనర్ కమలేష్ కుమార్ పాండే



వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమ కోసం పలు చర్యలు చేపట్టవలసి ఉందని దివ్యాంగుల జాతీయ కమిషన్ చీఫ్ కమిషనర్ డాక్టర్ కమలేష్ కుమార్ పాండే అన్నారు. వెలగపూడి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో దివ్యాంగుల పథకాలు అమలు తీరుని సమీక్షించేందుకు ఇక్కడికి వచ్చామని, అయితే విశాఖలో భాగస్వామ్య సదస్సుకు వెళ్లడం వల్ల అధికారులు ఎక్కవమంది సమావేశానికి హాజరుకాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సారి మళ్లీ వస్తానన, సీఎం, సీఎస్, ఇతర అధికారులను కలసి మాట్లాడాతానని చెప్పారు. దేశంలో దివ్యాంగుల కోసం 1983లో మొట్టమొదటిసారిగా ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ దేనన్నారు. అయితే ప్రస్తుతం దీనికి పూర్తి స్థాయి కమిషనర్ ని, ఇతర సిబ్బందిని నియమించి, వాహనం వంటి ఇతర సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉందన్నారు. దేశంలో 2.6 కోట్ల మంది దివ్యాంగులు ఉన్నారని, వారి సంక్షేమం, వారి హక్కుల కోసం జాతీయ కమిషన్, రాష్ట్ర శాఖలు పని చేస్తుంటాయన్నారు. దివ్యాంగుల అంశం రాష్ట్రాలకు చెందిన అంశమని, కేంద్రం నమూనాగా కొన్ని అంశాలను అమలు చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలోని దివ్యాంగులకు 10 లక్షల సర్టిఫికెట్లు ఇచ్చారని తెలిపారు. భవిష్యత్ లో ఈ సర్టిఫికెట్లను ఆన్ లైన్ లో జారీ చేస్తామన్నారు. రాష్ట్రంలో దివ్యాంగులకు సంబంధించిన స్వచ్ఛంద సంస్థలకు కేంద్రమే రూ.6 కోట్లు మంజూరు చేసిందని, రాష్ట్రం కూడా మంజూరు చేస్తే బాగుంటుందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో ఆ విధంగా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల చీఫ్ కమిషనర్ కార్యాలయంలో 1998 సెప్టెంబర్ నుంచి 2018 జనవరి వరకు 35,417 ఫిర్యాదులు నమోదు కాగా, వాటిలో 33,636 పరిష్కరించినట్లు వివరించారు. ఒక్క జనవరిలో 162 ఫిర్యాదులు రాగా, 110 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. వికలాంగులకు ప్రత్యేక గుర్తింపు కార్డు (యుడిఐడి) పథకం కేంద్రం ప్రవేశపెట్టిందని, ఈ పథకం కింద కొంతమందికి శిక్షణ ఇస్తారని, నిధులను కూడా కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. దీనికి రాష్ట్ర కోఆర్డినేటర్ ని నియమించవలసి ఉందని చెప్పారు. చిన్న పిల్లల్లో వినికిడి సమస్య పరిష్కారానికి కాక్లియా అమరిక పథకాన్ని కేంద్ర ప్రభుత్వం, మరికొన్ని రాష్ట్రాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఒక్కో కాక్లియా అమరికకు రూ.6 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. అటువంటి పథకం రాష్ట్రంలో కూడా ప్రవేశపెడితే బాగుంటుందని సలహా ఇచ్చారు. రాష్ట్రంలోని ఏదైనా విశ్వవిద్యాలయంలో దివ్యాంగులకు సంబంధించిన ఒక శాఖ ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగులైన పిల్లలను సాధారణ పాఠశాలలో చేర్చుకోవడానికి నిరాకరిస్తే, దానిని శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తారని హెచ్చరించారు. దివ్యాంగులకు సంక్షేమ పథకాల అమలులో తమిళనాడు రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో పని చేసే దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి తాము ముందుంటామని చెప్పారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి ఆయా రాష్ట్రాల కమిషనర్లతో కలసి జాతీయ చీఫ్ కమిషనర్ మొబైల్ కోర్టులు నిర్వహిస్తుంటారని తెలిపారు. ఏపీతో సహా 22 రాష్ట్రాల్లో 40 మొబైల్ కోర్టులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగులు 8,80,800 మందికి సహాయం, వివిధ ఉపకరణాలు పంపిణీ చేయడం కోసం కేంద్రం రూ.550 కోట్లు ఖర్చు చేసి 5500 క్యాంప్‌లు నిర్వహించినట్లు వివరించారు. దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి కోసం కేంద్రం ఇప్పటి వరకు 44వేల మందికి శిక్షణ ఇప్పించిందని, ఈ ఏడాది చివరకు 5 లక్షల మందికి, 2022 నాటికి 25 లక్షల మందికి శిక్షణ ఇప్పించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కేంద్రం 46 వేల ప్రీ–మెట్రిక్, 30 వేల మెట్రిక్, విదేశాల్లో పరిశోధన కోసం 200 స్కాలర్ షిప్ లు ఇస్తున్నట్లు చెప్పారు. 2017 ఏప్రిల్ 19 నుంచి అమలులోకి వచ్చిన దివ్యాంగుల చట్టం–2016 ప్రకారం 3 శాతం ఉన్న రిజర్వేషన్‌ని 4 శాతానికి పెంచారని, అలాగే ఈ చట్టం ద్వారా వారికి అనేక సౌకర్యాలు, రాయితీలు కల్పించారని వివరించారు. దివ్యాంగులు తమ సమస్యలను సీసీపీడి ఎట్ ఎన్ఐసీ.ఇన్ ద్వారా చీఫ్ కమిషనర్ కు పంపవచ్చునని కమలేష్ కుమార్ పాండే చెప్పారు. ఈ సమావేశంలో జాతీయ డిప్యూటీ చీఫ్ కమిషనర్ రాకేష్ కుమార్ రావు, దివ్యాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ కెఆర్ బీహెచ్ఎన్ చక్రవర్తి, డిప్యూటీ డైరెక్టర్ ఎంఎ కుమార్ రాజా పాల్గొన్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

> "మనదేశంలో ప్రపంచ స్థాయి సదస్సులు వంటివి జరిగినప్పుడు పాక్ నేతలకు ఆహ్వానాలు పంపు తూనే ఉన్నాం. తాజాగా వచ్చే మార్చి నెలలో భారత్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) మంత్రుల స్థాయి సమావేశం జరగనున్నది. వివిధ దేశాల వాణి జ్య శాఖ మంత్రుల బృందం ఆ సమావేశానికి హాజరు కానున్నది. వారిలో ఒకరిగానే పాకిస్తాన్ వాణిజ్య శాఖ మంత్రి పర్వేజ్ మాలిక్‌కు భారత్ ఆహ్వానం పంపింది. ఇది స్వాగతనీయమైనదే. ఉభయ దేశాల మధ్య సంబంధాలు మెరు గుగా ఉన్నప్పుడే కాకుండా అవి దిగజారినప్పుడు కూడా భారత ప్రభుత్వం చర్చలకు అవకాశం కల్పిస్తూనే ఉండాలి. నిలకడగా, పరస్పర గౌరవనీయ రీతిలో చర్చలు జరిగినప్పుడే అత్యంత సంక్లిష్ట సమస్యలకు పరిష్కారాలు లభించగలవు. ఈ సందర్భంగా ఒక విషయం పరిగణనలోకి తీసుకోవచ్చు. పరస్పర దేశాల జైళ్లలోని ఖైదీలు అందరినీ విడుదల చేయాలని ఉభయ దేశాలు తీసుకున్న నిర్ణయం ఎంతో ప్రాముఖ్యం సంతరించుకుంటున్నది. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, మానసిక స్థిరత్వం లేనివారు వంటి ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించారు. మనదేశంలో ప్రపంచ స్థాయి సదస్సులు వంటివి జరిగినప్పుడు పాక్ నేతలకు ఆహ్వానాలు పంపు తూనే ఉన్నాం. తాజాగా వచ్చే మార్చి నెలలో భారత్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) మంత్రుల స్థాయి సమావేశం జరగనున్నది. వివిధ దేశాల వాణి జ్య శాఖ మంత్రుల బృందం ఆ సమావేశానికి హాజరు కానున్నది. పాకిస్తాన్ వాణిజ్య శాఖ మంత్రి పర్వేజ్ మాలిక్‌కు భారత్ ఆహ్వానం పంపింది. ఇది స్వాగతనీయమైనదే."

పాక్‌కు ఆహ్వానం సత్ఫలితం ఇస్తుందా?

సరిహద్దు ఆవలి నుంచి పాకిస్తాన్ ముష్కరుల చొరబాటు, దాడులతో ఉభయ దేశాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా మారిన విషయం విదితమే. పాకిస్తాన్ తన వికృత చర్యలు కొనసాగిస్తూనే చర్చలకు ప్రతిపాదనలు చేస్తూనే ఉంటుంది. ప్రపంచం దృష్టిలో భారతదేశాన్ని దోషిగా చూపించే ప్రయత్నంగా విదేశీ విశ్లేషకులు కూడా భావిస్తుంటారు. పాకిస్తాన్ దుందుడుకు చర్యలు సాగిస్తున్నా మనం సంయమనం పాటిస్తూనే ఉన్నాం. మనదేశంలో ప్రపంచ స్థాయి సదస్సులు వంటివి జరిగినప్పుడు పాక్ నేతలకు ఆహ్వానాలు పంపు తూనే ఉన్నాం. తాజాగా వచ్చే మార్చి నెలలో భారత్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) మంత్రుల స్థాయి సమావేశం జరగనున్నది. వివిధ దేశాల వాణి జ్య శాఖ మంత్రుల బృందం ఆ సమావేశానికి హాజరు కానున్నది. వారిలో ఒకరిగానే పాకిస్తాన్ వాణిజ్య శాఖ మంత్రి పర్వేజ్ మాలిక్‌కు భారత్ ఆహ్వానం పంపింది. ఇది స్వాగతనీయమైనదే. ఉభయ దేశాల మధ్య సంబంధాలు మెరుగుగా ఉన్నప్పుడే కాకుండా అవి దిగజారినప్పుడు కూడా భారత ప్రభుత్వం చర్చలకు అవకాశం కల్పిస్తూనే ఉండాలి. నిలకడగా, పరస్పర గౌరవనీయ రీతిలో చర్చలు జరిగినప్పుడే అత్యంత సంక్లిష్ట సమస్యలకు పరిష్కారాలు లభించగలవు. ఈ సందర్భంగా ఒక విషయం పరిగణనలోకి తీసుకోవచ్చు. పరస్పర దేశాల జైళ్లలోని ఖైదీలు అందరినీ విడుదల చేయాలని ఉభయ దేశాలు తీసుకున్న నిర్ణయం ఎంతో ప్రాముఖ్యం సంతరించుకుంటున్నది. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, మానసిక స్థిరత్వం లేనివారు వంటి ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించారు. అయితే, ఈ సందర్భంలో భారత నౌకాదళ మాజీ అధికారి కుల్ భూషణ్ జాదవ్ కేసు ప్రస్తావనకు వచ్చే అవకాశం లేకపోవచ్చు. ఎందుకంటే జాదవ్‌ను ఒక గూఢచారిగా పాకిస్తాన్ పరిగణిస్తోంది. ఆ వాదనను భారత్ ఖండిస్తోంది. ఇక జాదవ్ కేసుపై విచారణ నెదర్లాండ్స్‌లోని నగరం ది హేగ్‌లో గల అంతర్జాతీయ న్యాయస్థానంలో కొనసాగుతున్న విషయం విదితమే.

ఇది ఇలా ఉండగా, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో చివరి సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నందున పాకిస్తాన్ పట్ల మరింత స్పష్టమైన విధానాన్ని రూపొందించుకున్నట్లుగా కనిపిస్తోంది. ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వంతో భారత ప్రభుత్వం మిత్రత్వం పాకిస్తాన్ విషయంలో ఇందుకు దోహదం చేసిందనాలి. పాకిస్తాన్‌లో ప్రస్తుతం పరిస్థితులు సవ్యంగా లేవు. పాకిస్తాన్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దానికి అడ్డం పడుతోంది. ముంబయి దాడుల సూత్రధారి, ఎల్ఇటి, జెయుడి అధినేత హఫీజ్ సయీద్ విషయంలో పాకిస్తాన్ తప్పటడుగులు వేస్తూనే ఉంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న సంకేతాలు కూడా పాకిస్తాన్‌కు షాక్ ఇచ్చేవిగానే ఉంటున్నాయి. పాకిస్తాన్ ఒక ప్రభుత్వ విధానంగా ఉగ్రవాదాన్ని వినియోగించుకొనడానికి స్వస్తి చెప్పని పక్షంలో ఆ దేశాన్ని ప్రపంచ దేశాల ముందు ఉగ్రవాద మద్దతు దేశంగా ప్రకటించడం, అవమానించం అవసరమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రహించారు. పాకిస్తాన్ అనుసరిస్తున్న ఆ విధానం వల్ల అమెరికన్ ప్రయోజనాలకు విఘాతం కలుగుతోందని అమెరికన్ నేతలు చాలా కాలంగా ఆరోపిస్తున్నారు కూడా. ఈ లోగానే అంటే గత వారాంతంలో అంతర్ ప్రభుత్వ సంస్థ ఆర్థిక కార్యాచరణ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఎటిఎఫ్) పారిస్‌లో జరిపిన సమావేశంలో పాకిస్తాన్‌కు ఆ ముద్ర వేసింది. అందుకే పాకిస్తాన్‌ను దారిలోకి తెచ్చే పాత్రను పోషించడానికి భారత్‌కు ఇదే తగిన సమయం. బహుళ పక్ష సమావేశాలకు ఆహ్వానాలు, ఖైదీల మార్పిడి తదుపరి చర్యలుగా ఉభయ దేశాల సాధారణ పౌరుల మధ్య సంబంధాలను ప్రోత్సహించడం, అమృతసర్‌లో లంచ్, లాహోర్‌లో డిన్నర్ వంటి కార్యక్రమాలు సాగాలి. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన పైప్‌లైన్‌లు వంటి అంశాలను కూడా భారత్‌కు ఇందుకు ఉపయోగించుకోవచ్చు. ఇక జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించినంత వరకు సరిహద్దు, వాస్తవాధీన రేఖ (ఎల్ఒసి) వద్ద భద్రతను పెంచడం అవసరం. అదే సమయంలో జమ్మూ కాశ్మీర్‌లో ప్రభుత్వంలో భాగస్వాములైన పిడిపి, బిజెపి మధ్య ఉద్రిక్తతలను కూడా తగ్గించే చర్యలు తీసుకోవాలి.

కాగా, ఉభయ దేశాలు అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరిపి 20 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రెండింటి మధ్య చర్చలకు అజెండా శాంతి, మిత్రత్వం కాకుండా మామూలు పరిస్థితుల పునరుద్ధరణ కావాలి. ఏమైనా పాక్ వాణిజ్య శాఖ మంత్రికి ఆహ్వానంతో తొలి అడుగు వేసినందుకు మోడీ ప్రభుత్వం ప్రశంసార్హం.

అయితే, ఎఫ్ఎటిఎఫ్ నిర్ణయం పాకిస్తాన్‌కు కలవరానికి గురి చేయాలి. ఇప్పటికే పాక్ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉండగా ఎఫ్ఎటిఎఫ్ నిర్ణయం ఆ దేశానికి ఎదురుదెబ్బే అవుతుంది. 'ఉగ్రవాద సంస్థలకు నిధులు అందజేసే దేశం'గా ముద్ర పడడం పాకిస్తాన్ ప్రతిష్ఠకు భంగకరమైనదే. తరువాత ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్, ఎడిబి వంటి ప్రపంచ ఆర్థిక సంస్థలు, మూడీస్, స్టాండర్డ్ అండ్ పూర్స్‌వంటి రేటింగ్ సంస్థలు పాకిస్తాన్ ర్యాంకును తగ్గించవచ్చు. దీని ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి నిధులు సమీకరించడం పాకిస్తాన్ ప్రభుత్వానికి కష్టం కావచ్చు. విదేశీ కరెన్సీ అందడం తగ్గితే పాకిస్తాన్ సిఎడి లోటు మరింత పెరుగుతుంది. మనీ లాండరింగ్, ఉగ్రవాదంపై పోరుకు సంబంధించి ఎఫ్ఎటిఎఫ్ ప్రమాణాలు పాటించని దేశాలు బ్లాక్‌లిస్ట్‌కు గురవుతుంటాయి. అందువల్ల పాకిస్తాన్‌కు ఇటువంటి పరిస్థితి ఎదురుకావడం భారత్, ఆఫ్ఘనిస్తాన్‌లకు ఒకింత ఉపశమనం కలిగిస్తాయని ఆశించవచ్చు. ఎల్ఒసి పొడుగునా ఉగ్రవాద కార్యకలాపాలు, చొరబాటు యత్నాలు పెచ్చుమీరడం ఇటీవలి మాసాలలో ఉభయ పక్షాల మధ్య తరచు కాల్పుల పోరుకు దారి తీశాయి. ఆ ఘటనలలో కొంత ప్రాణ నష్టం కూడా జరిగింది. పాకిస్తాన్ నుంచి ఉగ్రవాదుల దాడుల వల్ల ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా గణనీయంగా ప్రాణ నష్టం వాటిల్లింది. అయితే, పాకిస్తాన్ ఉగ్రవాదులకు అండగా నిలుస్తున్న విషయాన్ని చైనా పట్టించు కోవడం లేదు. అదే పాకిస్తాన్‌కు ధైర్యాన్ని ఇస్తోంది. చైనా అండ చూసుకుని పాకిస్తాన్ మరింతగా చెలరేగిపోతోంది. ఇప్పుడు ఎఫ్ఎటిఎఫ్ నిర్ణయం పర్యవసానంగానైనా ఉగ్రవాదులకు మద్దతు విషయంలో పాకిస్తాన్ వైఖరి మారుతుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పాక్ తీరు కుక్క తోక వంకర సామెత చందం అవుతుందా?

చంద్రబాబుకు దీటుగా కమలనాథుల కొత్త ఎత్తులు



కృష్ణమూర్తి, ఎపి స్టేట్ బ్యూరో

(నిన్నటి తరువాయి)

కేవలం 50 కోట్లతోనే అభివృద్ధి అయిపోతాది అంటే ఇంక ఏ మొహం పెట్టుకుని 20000 కోట్లు డిమాండ్ చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌ను మరోసారి విభజిస్తాం అని బెదిరిస్తున్నారా? ఇటువంటి చీప్ రాజకీయం వారిని ప్రజలకు దగ్గర చేస్తుంది అనుకుంటే అది వారి అపోహే! రెండు రోజుల క్రితం కర్నూలులో రాయలసీమ డిక్లరేషన్ పేరుతో బీజేపీ నేతలు కొన్ని తీర్మానాలు చేశారు. రాయలసీమలో రెండో రాజధాని, హైకోర్టు, గవర్నర్ తాత్కాలిక విడిది, సీఎం నివాసం ఏర్పాటు చేయాలని, రాయలసీమలో అసెంబ్లీ భవనం ఏర్పాటు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. దీంతో రాయలసీమలో 6 నెలలకోసారి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని, రాయలసీమ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు, చేతి వృత్తిదారులకు 5 వేల రూపాయల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమరావతికే నిధులు ఇవ్వలేని బీజేపీ రాయల సీమలో రెండో రాజధాని అనడం హాస్యస్పదంగా ఉందని,.. జాతీయ పార్టీగా ప్రాంతీయ విభేధాలను రెచ్చగొట్టే ధోరణి రెచ్చగొట్టడమేంటన్నది టిడిపి ఆగ్రహం. సీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంలో ఉంటే ఇప్పటి వరకు కేంద్రం రూ. 50 కోట్లు ఇచ్చి దులుపుకొందని ఓవైపు టిడిపి మంత్రులు సైతం మండి పడుతుంటే... కేంద్రం నుంచి ఎలాంటి సహకారం అందకపోయినా సీఎం చంద్రబాబు రాష్ట్రానికి ఎన్నో ప్రాజెక్టులు తెచ్చారని, కర్నూలును దేశానికి రెండో రాజధాని చేయండని టీడీపీ నేతలు తిరిగి కౌంటర్లు ఇవ్వడం ప్రారంభించారు. 15 ఏళ్లుగా కర్నూలును రెండో రాజధాని చేయాలని వాదిస్తున్నారు. సీమలో రెండో రాజధానికోసం మద్దతు తెలిపేవారందరినీ మరో టిడిపి ఎంపి టీజీ స్వాగతించడం గమనార్హం.

ఇక ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని హామీలు అమలు చేకుండా మీనమేషాలు లెక్కిస్తున్నందున ఇక ప్రత్యేక హోదా విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్వరం పెంచడం నిజంగానే బిజెపి నేతలకు ఇబ్బంది కరంగా మారింది, ఇప్పటికే దక్షణాధిన బలపడాలని యోచిస్తున్న కమలనాథులు, అధి నాయకత్వం టీడీపీకి దూరంగా జరిగి ఏపిలో బలపడేందుకు వీలుగా పావులు కదుపుతోంది. విభజన హామీలకు సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాకున్నా 19 అంశాల హామీలను, తక్షణమే అమలు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తూ, బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలన్న డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాయలసీమ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి, తాము ఎదగాలని భావిస్తున్న కమలనాథులు ఏపీలో అనుసరించాల్సిన అజెండాను రూపొందించుకొన్నట్లుగా ఈ పరిణామాలను బట్టి తెలుస్తోంది.

గత ఎన్నికలలో తిరుపతి ఎన్నికల మహా సభలో ప్రజా బాహుళ్యం నినదించేలా ప్రధాని నరేంద్రమోడీ బిజెపి తరపున ప్రత్యే హోదా ఇస్తామని గర్జించిన విషయం తెలుగు ప్రజలలో ఇంకా మారుమోగుతోంది. తీరా అధికా రంలోకి వచ్చాక హోదా ఇచ్చేందుకు ప్రణాళికాస ంఘు అభ్యంతరాలను తెరపైకి తీసుకువచ్చి., హోదాకు తగిన ప్రత్యేక ప్యాకేజి ఇచ్చి ఆదుకుంటామని చెప్పింది. ఇందుకు అంగీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణ నిధులు అత్యవసరానికి అందుతాయని భావించారు. తీరా జరిగిందేంటే... నిధులు ఇచ్చే ప్రశ్నలేదన్న తీరుతో బిజెపి నేతలు వ్యవహరిస్తున్నారు. అంతెందుకు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల మద్దతుతో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు గతంలో మంత్రి వర్గ విస్తరణ సమయంలో పదవిని కాంక్షిం చారు. మాణిక్యాల రావుని తప్పించి తనకివ్వడమో, లేక చంద్రబాబు ఎమ్మెల్సీల నుంచి తమ పార్టీకి మూడో మంత్రి పదవి కేటాయిస్తారని భావించారు. అయితే అది జరగక పోవటంతో తెలుగుదేశం పార్టీపైనా, చంద్రబాబు మీదా చిందేయటం ప్రారంభించారు. అతని మాటలు చిత్రాచిత్రంగా ఉంటాయి. ఆయన ఏమి అనుకుని ఏం మాట్లాడతారో తెలీదు. బిజెపి బలం వల్లే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని చెపుతారు. తెలుగు నాట ఎంస్థాగతంగా పార్టీ నిర్మాణం లేని పార్టీలలో బిజెపి ఒకటనటంలో సందేహం లేదు. ఆ పార్టీలో నాయ కులు తప్ప కార్యకర్తలు కనిపించరు. వాస్తవాలను మరుగున పరచి తెలుగు దేశం ఓట్లతో గెలుపు సాధించిన ఆయన చేసే వితండ వాదం బీజేపీకి లాభం ఎంత వరకు చేకూరుస్తుందో తెలియదు కానీ, ఖచ్చితంగా భారీ నష్టమే చేస్తాయి,

- తెర మీదకు రాయలసీమ అంశం తీసుకువచ్చిన నేతలు
- అసెంబ్లీ సమావేశాలూ సీమలో పెట్టాలని డిమాండ్
- రెండో రాజధాని చేయకుంటే చీల్చేస్తామని హెచ్చరిక
- సీమ డిక్లరేషన్ పేరుతో ఏపి సిఎంకు ఫత్వా జారీ
- స్థానిక నేతల తీరుపై బిజెపి అధిష్ఠానం ఆగ్రహం



రాజధాని లేని రాష్టంగా మారిన ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా అమరావతిని నిర్ణయించిన తదుపరి శంకుస్థాపన కోసం వివిధ ప్రాంతాల నుంచి సీఎం చంద్రబాబు నాయుడు పవిత్ర మట్టి, నీరు తెప్పించారని.. ఆయన సెంటిమెంట్ గౌరవించి ప్రధాని మోడీ మోదీ పవిత్ర జలం, పార్లమెంటు నుంచి మట్టి తీసుకువస్తే తప్పు కనిపించిందా? అని పదే పదే ప్రశ్నిస్తున్నారు. నిజానికి మట్టీ నీరు తేవడం ఎవరూ తప్పు పట్టలేదు. ఢిల్లీ స్థాయి రాజధాని అని వాగ్దానం చేసిన ప్రధాని ఇప్పటివరకు అమరావతికి 1500 కోట్లు మాత్రమే ఇవ్వడాన్ని విమర్శిస్తున్నారు అంతా. విజయవాడ, గుంటూరు భూగర్భ డ్రైనేజీ కోసం ఇచ్చిన 1000 కోట్లు కూడా రాజధాని లెక్కలలో కలపడం అన్యాయం అంటున్నారు. ఇవన్నీ వదిలేసి కొంపతీసి మట్టీ నీరు ఇచ్చినందుకు ప్రధానికి రుణపడి ఉండాలని ఆయన కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది.

ఈ క్రమంలోనే టీడీపీ నాయకులకు ధీటుగా బీజేపీ రాష్ట్ర నాయకులు కూడా వ్యూహాలు రచిస్తున్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న పెట్టుబడుల సదస్సుకు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. ఇద్దరు మంత్రులు నితిన్ గడ్కరి, ధర్మేంద్ర ప్రధాన్ రావాల్సి ఉన్నప్పటికీ హాజరు కాక పోవటంపై ఒక ఆంగ్ల పత్రిక కథనాన్ని ప్రచురించింది. అయితే సదస్సుకు బిజెపిలో కీలకంగా ఉన్న గడ్కరీ వస్తే నిలదీసేందుకు తెలుగుదేశం శ్రేణులు సిద్ధమవుతున్నట్లు సమాచారం అందించి, బిజెపి నేతలు జాగ్రత్త వహించారన్నది మరో గుసగుస.

మరోవైపు ఆంధ్రప్రదేశ్‌కు కొంత అనుకూలంగా మాట్లాడే సురేష్ ప్రభు మాత్రం హాజరై ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో ఈ రాష్ట్రం వెలిగిపోతోందన్నారు. వాహనరంగం, ఆటోకంపోనెంట్ బాగా వృద్ధి చెందేందుకు అవకాశాలున్నాయని.. మరో మూడేళ్లలో ఏపీ పెద్ద ఆటోహబ్ మారుతుందని ప్రశంసలు గుప్పించారు.

దీంతో ఇన్నాళ్లూ ఎపిలో అంతా అవినీతి, అక్రమాలేనని విమర్శలు చేస్తూ, బిజెపి రాష్ట్రంలో వేళ్లూరుకుందని, ఈ సారి పోటీలో అధికారం చేపట్టడమే తరువాయన్న తీరుగా భగ్గుమంటున్న నేతల ఆశలపై నీళ్లు చిలకరించినట్లు అయ్యింది. ఈ క్రమంలోనేరాయలసీమ భారతీయ జనతా పార్టీ నాయకులు అందరూ కలిసి కర్నూలులో ఓ సమావేశం పెట్టుకున్నారు. వారంతా కలిసి రాయలసీమలో రెండో రాజధాని ఏర్పాటు చేయాలని.. హైకోర్టు శాశ్వతంగా సీమకు ఇవ్వాలని ఓ డిక్లరేషన్ రూపొందించి.. తక్షణం నిర్ణయం ప్రకటించాలంటూ.. చంద్రబాబు నాయుడుకు ఫత్వా జారీ చేశారు. అయితే ఈ విషయంలో కేవలం సమావేశం అంటూ కొందరు సీమ నాయకులు ఒక చోట కూర్చుని డిక్లరేషన్ అంటూ తీర్మానం చేయడం, చంద్రబాబు ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడం అనే వ్యవహారంపై ఢిల్లీలోని పార్టీ అధిష్టానం గుస్సాగా ఉన్నట్లు బీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విషయంలో డిక్లరేషన్ అంటూ హడావిడిచేసిన సీమ నాయకులకు ఇప్పటికే క్లాస్ తీసుకున్నట్లు కూడా తెలుస్తోంది. పార్టీ ఢిల్లీ అధిష్టానం నుంచి ఎలాంటి అనుమతి గానీ సంకేతంగానీ లేకుండా, హైకమాండ్ కు సమాచారం కూడా లేకుండా.. రెండో రాజధాని అడగడం వంటి కీలక డిమాండ్‌ను డిక్లరేషన్‌గా ఎలా ప్రకటిస్తారంటూ వారికి తలంటు పోసినట్లుగా తెలుస్తోంది.

పేరుకు సీమ బీజేపీ సదస్సు అని పెట్టారే తప్ప ఆ పార్టీ రాయలసీమ నాయకుల్లో కీలకమైన చిత్తూరుజిల్లా చల్లపల్లి నరసింహారెడ్డి, భానుప్రకాష్ రెడ్డి, కోలా ఆనంద్, చిలకం రామచంద్రారెడ్డి, కడప జిల్లా నాగోతు రమేష్ నాయుడు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, కనీసం కర్నూలు జిల్లా కాటసాని రాంభూపాల్ రెడ్డి ఎవ్వరూ హాజరు కాలేదని తెలుస్తోంది. పార్టీలో తమ అస్తిత్వం ప్రమాదంలో పడిన కొందరు నాయకులు ఇలా మీటింగు పేరుతో డిక్లరేషన్ చేసేసి.. దానికి యావత్ సీమ నాయకులంతా కలిసి చేసిన డిమాండ్ గా రంగు పులుముతున్నారని.. కమలదళంలోనే కొందరిలో అసంతృప్తి ఉంది. వారు ఈ విషయాన్ని హైకమాండ్‌కు కూడా ఫిర్యాదు చేశారు.

మరోవైపు నుంచి పైకి ఎన్ని తిడుతున్నప్పటికీ.. ఢిల్లీ వారితో సత్సంబంధాలే కలిగి ఉన్న చంద్రబాబు కూడా ఈ డిక్లరేషన్ రూపంలో ఇబ్బంది పెట్టడాన్ని పైవారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఇలాంటి దుడుకు నిర్ణయాలు ఎవరికి వారు తీసుకోరాదని.. పార్టీ సూచన మేరకే స్థానిక కార్యక్రమాలు ఉండాలని అధిష్టానం హెచ్చరించినట్లుగా పార్టీ నాయకులు చెబుతున్నారు.

త్వరలో తెలుగునాట ప్రధానితో పాటు అమిత్ షా పర్యటించే అవకాశాలున్నందున వారి నిర్ణయం మేరకు నడుచుకోవాలి మినహా వ్యక్తిగత ఎజెండాలతో ముందుకు సాగితే సహించబోమని స్థానిక నేతలకు బిజెపి అధిష్టానం వార్నింగ్ ఇచ్చినట్లు ఆ పార్టీ వర్గాల అంతర్గత చర్చల సారాంశం. మరి ఏం జరగనుందో చూడాలి.

జైలులోని చిన్నమ్మకు సరికొత్త చిక్కులు?

సత్య ఎం.వి.ఎస్, హైదరాబాద్ – 833011972

అక్రమాస్తుల కేసులో బెంగళూరులోని పరప్పన అగ్రహార సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న వీకే. శశికళ నటరాజన్ ప్రశాంతంగా జైలు జీవితాన్ని పూర్తి చేయాలని అనుకుంటున్నా, కోర్టులు, ఐటి, సిబిఐ అధికారులు ఉండనిచ్చేటట్టు లేవు. అది అక్రమాస్తుల కేసైనా, జయ ఆకస్మిక మరణమైనా, ఆమెకందిం చిన వైద్యపరమైన సేవలైనా.. అనేక అనుమానాలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో జరుగుతున్న విచారణలు తిరిగి చిన్నమ్మనే కేరాఫ్‌గా చూస్తుండటం గమనార్హం. ఈ క్రమంలో ఆమె చాలా చిక్కులు ఎదుర్కొటున్నారు.

గత ఏడాది బంధువుల ఇళ్లపై ఐటీ అధికారులు శశికళ, ఆమె మేనల్లుడు దినక`రన్‌తోపాటు బంధువుల ఇళ్లు, ఆఫీసులు కలిపి మొత్తం 187 ప్రదేశాల్లో జరి గిన సోదాల్లో రూ.7 కోట్ల నగదు, రూ.5 కోట్ల విలువైన నగలు, రూ.12 కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించడంతో పాటు వివిధ ప్రాంతాలలో వారిపేరున ఉన్న15 బ్యాంకు లాకర్లు, డైమండ్ నగలను సీజ్ చేసినట్లు ప్రకటించారు. మొత్తం అక్రమాస్తుల విలువ రూ.1430 కోట్ల వరకు ఉంటుందని ప్రాథమిక విచారణలో తేలగా. ఇక షెల్ కంపెనీలది వేరే సంగతని దీనిపై శశికళని ప్రశ్నించేందుకు సమాయుత్తమవుతున్నారు. ఈ మేరకు విచారణలకు సహకరించాలని నోటీసులూ ఇచ్చారు.

మరోవైపు తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత అనుమానాస్పద మృతి విచారణ చేస్తున్న మద్రాసు హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఆర్ముగస్వామి విచారణ కమిషన్ శశికళకు భారీ షాక్ ఇచ్చింది. ఏకంగా 2,956 పేజీల డాక్యుమెంట్లలో పలు ప్రశ్నలు వేస్తూ వీటన్నింటికి స్పష్టంగా సమాధానం చెప్పాలని శశికళకు ఆదేశాలు జారీ చేయటంతో ఆమె వర్గీయులంతా ఖంగుతిన్నారు. ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన జయలలిత వెంట నీడలా నడచిన శశికళ ఆమెకు సరైన చికిత్స అందివ్వకుండా అడ్డుపడ్డారని, అందుకే ఆమె మరణించారన్న అనుమానాలు తమిళనాట బలంగా నేటికీ వినిపిస్తున్నాయి. జయలలిత అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఆమెను చూడటానికి ఎవ్వరికీ అవకాశం ఇవ్వలేదని అన్నాడీఎంకే పార్టీ నేతలు ఆరోపిణలు సరేసరి. ఈ విషయంలో సీబీఐతో విచారణ జరిపించాలని పన్నీర్ సెల్వం మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నారు. సీఎం పళనిస్వామి నిర్ణయం జయలలిత మృతిపై వస్తున్న అనుమానాలు తొలగించడానికి మద్రాసు హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఆర్ముగస్వామి ఏకసభ్య కమిషన్ నియమించి విచారణ కు తమిళనాడు సీఎం ఎడప్పాడి పళనిస్వామి ఆదేశాలిచ్చారు. దీంతో రంగంలోకి దిగిన జస్టిస్ ఆర్ముగస్వామి విచారణ కమిషన్ ఇప్పటికే శశికళ కుటుంబ సభ్యులు వివేక్, క్రిష్ణప్రియ, దినకరన్, తమిళనాడు ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ షీలా బాలక్రిష్ణన్, ప్రభుత్వ వైద్యుడు బాలాజీ, అన్నాడీఎంకే, డీఎంకే పార్టీ నాయకులు, జయలలిత వ్యక్తిగత కార్యదర్శి పొన్ గుంద్రన్, పొయెస్ గార్డెన్‌లో పని చేసిన ఉద్యోగులు తదితరులను విచారణ చేసి వారిచ్చిన సమాచారం రికార్డు చేశారు కూడా. ఈ క్రమంలోనే బెంగళూరు పరప్పన అగ్రహార సెంట్రల్ జైల్లో ఉన్న శశికళను విచారణ చెయ్యాలని జనవరి నెలలో ఆర్ముగస్వామి విచారణ కమిషన్ సమన్లు జారీ చేసింది. అయితే తనను విచారణ చెయ్యాలని ఫిర్యాదు చేసిన వారి వివరాలివ్వాలని, తన న్యాయవాదులు వారిని ప్రశ్నించేం దుకు అవకాశం ఇవ్వాలని శశికళ రివర్స్ కావటంతో వాస్తవాల కోసం శశికళ డిమాండ్లకు అంగీకరించిన కమిషన్ ఫిర్యాదుదారుల వివరాలు, వారిని ప్రశ్నించ డానికి అవకాశం ఇచ్చారని సమాచారం. ఈ నేపథ్యంలోనే శశికళను విచారణ చెయ్యడానికి సిద్ధమై ప్రజలలో నెలకొన్న అనేక అనుమానాలను నివృత్తి చేసేందుకు శశికళకు పలు ప్రశ్నలతో కూడిన2,956 పేజీల డాక్యుమెంట్లు అందించి 15 రోజుల్లో అఫిడవిట్లు దాఖలు చెయ్యాలని జస్టిస్ ఆర్ముగస్వామి ఆదేశాలు జారీ చేసారు. నిజానికి చిన్నమ్మ జైలుకు వెళ్లిన తర్వాత అటు పార్టీలోనూ, ఇటు రాష్ట రాజ కీయాలలోనూ పరిస్థితులన్నీ ఆమెకు ప్రతికూలంగా మారిపోయాయి. ముఖ్యమంత్రిగా తాను పదవిలో కూర్చోబెట్టిన పళనిస్వామి ఎదురుతిరగటంతో పాటు తనకు ప్రధాన శత్రువైన పన్నీర్ సెల్వంతో చేతులు కలపటాన్ని జీర్ణించుకోలేక పోతున్నారామె. అన్నాడీఎంకే నుంచి శశికళ కుటుంబ సభ్యులను తొలగించడం, శశికళ భర్తనటరాజన్ అస్వస్థతకు గురి కావడం ఆమెని ఇబ్బందులు పెడు తుంటే, మరోవైపు మేనల్లుడు టీటీవీ దినకరన్ పదే పదే పలు అంశాలపై నోరుజారటం కొత్త చిక్కులు తెచ్చి పెట్టింది. జైలుకు వెళుతూ జయ సమాధి వద్ద తను చేసిన శపథాలు దినకరన్ ద్వారా తీర్చుకోవాలని చూసిన శశికళకు ప్రస్తుతం పరిస్థితి కలసిరావటంలేదన్న కలవరానికి గురి చేస్తోంది.

- జైలు జీవితం అనుభవిస్తున్నా వీడని విచారణలు
- జయ మృతిపై భారీ ప్రశ్నలతో శశికళ విలవిల
- ఏడాది పూర్తి చేసుకున్నా పట్టని బంధు జనం
- జైలులో రాజభోగాలపైనా కన్నడ ప్రభుత్వం విచారణలు
- తాను చేసిన శపథం నెరవేర్చేవారెవ్వరన్న దిగాలు



అలాగే జైలులో ఉన్న శశికళను ఆమె కుటుంబ సభ్యులు తప్ప పట్టించుకునే వారే లేరు. ఇక జైలులో శశికళ శిక్ష అనుభవిస్తూనే బెయిల్ కోసం లంచం ఇవ్వచూపారన్న ఆరోపణలు కూడా ఆమె మెడకు చుట్టుకుంటున్నాయి. జైలు నుంచి బయటకు వెళుతూ విలాసవంతమైన జీవితం గడువుతున్న ఆమె ఫొటోలు, వీడియోలు బయటకు రావడంతో కర్ణాటక సర్కార్ విచారణకు ఆదేశించింది. దీనిపైనా పదే పదే శశికళని విచారించేందుకు కన్నడ అధికారులు జైలుకు వస్తుండటం ఆమెకు ఇబ్బందికరంగా మారింది. ఇన్ని వత్తిళ్లను తట్టుకునేందుకు వీలుగా కొందరి సలహా మేరకు ఆమె కన్నడం నేర్చుకునే పనిలో పడ్డారు. బెంగుళూరు సెంట్రల్ జైలులో ఖైధీల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న అడల్ట్ లిటరసీ అనే కార్యక్రమం ద్వారా చదువు రాని ఖైధీలకు చదువు నేర్పిస్తుంగా శశికళ కూడా తన బంధువు ఇళవరసితో కలసి వెళ్లి, కన్నడ భాష ను నేర్చుకుంటున్నారు.. అందులో భాగంగానే లైబ్రరీ కి వెళ్లి పుస్తకాలను చదువుతున్నారు. అంతే కాకుండా కంప్యూటర్‌పై అవగాహన తెచ్చుకునేందుకు కంప్యూటర్ తరగతులకు ఆమె హాజరవుతూ సేద తీరుతున్నారు. మరి తాజా పరిణామాలను ఆమె ఎలా ఎదుర్కొంటారో చూడాలి.

చరిత్రలో ఈరోజు

ఫిబ్రవరి 28

జననాలు

1922: రాచమల్లు రామచంద్రారెడ్డి, తెలుగు సాహితీవేత్త.
1928: తుమ్మల వేణుగోపాలరావు, ప్రముఖ విద్యా, సాహితీ
1951: కర్సన్ ఘావ్రి భారత మాజీ క్రికెట్ ఆటగాడు.
1953: పాల్ క్రుగ్మాన్, అమెరికా ఆర్థికవేత్త, వ్యాసకర్త
1969: ఉప్పలవు శ్రీనివాస్, ప్రముఖ మాండలిన్ విద్వాంసుడు.
1979: అలీ లార్టర్, అమెరికన్ నటి మరియు ఫ్యాషన్ మోడల్

మరణాలు

1963: బాబూ రాజేంద్ర ప్రసాద్, మొదటి రాష్ట్రపతి.
2014: జానమద్ది హనుమచ్ఛాస్త్రి రచయిత

పాల్ రాబిన్ క్రుగ్మాన్


పాల్ రాబిన్ క్రుగ్మాన్ ఫిబ్రవరి 28, 1953న అమెరికాలో జన్మించారు. ఆయన ఆర్థికవేత్త, వ్యాసకర్త మరియు రచయిత. ప్రిన్సటన్ విశ్వవిద్యాలయంలోని ఉడ్రో విల్సన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ అండ్ ఇంటర్నేషనల్ ఎఫైర్స్‌లో ఆర్థికశాస్త్రం మరియు అంతర్జాతీయ వ్యవహారాల ప్రొఫెసరుగా, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు శతాబ్దిక ప్రొఫెసరుగా, ది న్యూయార్క్ టైమ్స్ కొరకు సంపాదకీయ వ్యాసకర్తగా ఉన్నారు. 2008లో, నూతన వాణిజ్య సిద్ధాంతం మరియు నూతన ఆర్థిక భూగోళ శాస్త్రాలకు అందిం చిన సేవలకుగానూ క్రుగ్మాన్ ఆర్థికశాస్త్రంలో నోబెల్ స్మారక పురస్కారాన్ని పొందారు. 2005లో ప్రాస్పెక్ట్ నిర్వహించిన అంతర్జాతీయ సర్వేలో ప్రపంచంలో మొదటి 100 మంది మేధావుల్లో ఆయనకు ఆరో స్థానం లభించింది.

జానమద్ది హనుమచ్ఛాస్త్రి



జానమద్ది హనుమచ్ఛాస్త్రి సెప్టెంబరు 5, 1926న జన్మించి, ఫిబ్రవరి 28, 2014న మరణించాడు. తెలుగులో ఒక విశిష్టమైన బహు గ్రంథ రచయిత. స్వస్థలం. అనంతపురం జిల్లా రాయదుర్గం. కడపలో సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయ ట్రస్టును నెలకొల్పాడు. ఈ కేంద్రానికి 15 వేల గ్రంథాలను శాస్త్రి సేకరించి, బ్రౌన్ ద్విశతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించాడు. 'బ్రౌన్ శాస్త్రి'గా పేరు గడించాడు. కడపజిల్లా రచయితల సంఘం 1973లో స్థాపించి 20 ఏళ్లు కార్యదర్శిగా పని చేశాడు. జానమద్ది కథా రచనే కాకుండా వివిధ పత్రికలలో, సంచికలలో 2,500 పైగా వ్యాసాలు రాసాడు. మా సీమకవులు, నాట్య కళా ప్రపూర్ణ బళ్ళారి రాఘవ (జీవిత చరిత్ర), కస్తూరి కన్నడ సాహిత్య సౌరభం, కడప సంస్కృతి–దర్శనీయ స్థలాలు, సి.పి.బ్రౌన్ చరిత్ర, మొండి గోడలనుంచి మహా సౌధం దాకా, గ్రంథాలు రచించాడు.

సివి రామన్



సి.వి.రామన్ భారతదేశానికి చెందిన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త. కాంతికి సంబంధించి, రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టాడు. 1930 డిసెం బరులో రామన్‌కు నోబెల్ బహుమతి వచ్చింది. 1954లో భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో సత్కరించింది. ఆయన పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన రోజు అనగా ఫిబ్రవరి 28ను జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది. చంద్రశేఖర్ వెంకట రామన్ 1888 నవంబర్ 7వ తేదీన తిరుచినాపల్లిలో జన్మించాడు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. వారిది మధ్య తర గతి కుటుంబం. వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేవారు. విశాఖపట్నంలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేశారు. సి.వి. రామన్ చిన్నతనం నుంచి విజ్ఞాన శాస్త్ర విషయాల పట్ల అమితమైన ఆసక్తిని ప్రదర్శించేవారు. ఆయన తండ్రి భౌతిక అధ్యాపకులవడం, అతనిని భౌతికశాస్త్రం వైపు మరింత కుతూహలం పెంచుకునేలా చేసింది. చిన్నతనం నుంచి తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ తన 12వఏట మెట్రిక్యులేషన్ (ఫిజిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించి) పూర్తిచేశాడు. 1907లో ఎం.యస్.సి (ఫిజిక్స్)లో యూనివర్సిటీకి ప్రథముడిగా నిలిచారు.



వరుసగా నాలుగవ రోజు బంగారం ధర పెరుగుదల

న్యూఢిల్లీ : వరుసగా నాలుగు రోజుల నుంచి బంగారం ధరలు పెరుగుతూ వస్తున్నాయి. స్థానిక జ్యుయెలర్ల కొనుగోళ్ల మద్దతుతో మంగళవారం బంగారం ధర 10 గ్రాములకు రూ. 190 మేర పెరిగి రూ. 31,850గా నమోదైంది. ఇదే సమయంలో వెండి ధరలు రూ. 150 మేర పడిపోయాయి. పారిశ్రామిక యూనిట్లు, నాణాల తయారీదారుల నుంచి డిమాండ్ తగ్గడంతో వెండి ధరలు కిలోకు రూ. 150 మేర తగ్గి, రూ.39,550గా ఉన్నాయి. డాలర్ బలహీనపడడంతో, అంతర్జాతీయంగా బంగారానికి పాజిటివ్ ట్రెండ్ కొనసాగుతోందని ట్రేడర్లు తెలియజేశారు. దీనితో బంగారం ధరలు పెరుగుతున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు 0.03 శాతం పెరిగి 1,333.30 డాలర్లుగా నమోదయ్యాయి. అంతే కాక స్థానికంగా కూడా జ్యుయెల్లర్లు తమ కొనుగోళ్లను పెంచారు. పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో జ్యుయెలర్ల నుంచి బంగారానికి డిమాండ్ పెరిగింది. దీనితో దేశీయ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం, 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధరలు రూ. 190 వంతున పెరిగి రూ. 31,850గా, రూ. 31,700గా రికార్డయ్యాయి. గత మూడు సెషన్లలో బంగారం ధర రూ. 310 మేర పెరిగింది.

రుణాలు ఎగవేస్తున్నవి ప్రైవేటు సంస్థలే

ఎస్‌బిఐ చైర్మన్ రజనీశ్ కుమార్

హైదరాబాద్ : అద్దాల మేడల్లో ఉండేవారు అవతలి వారిపై రాళ్లు విసరకూడదు అని ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేట్ పరం చేయాలని డిమాండ్ చేస్తున్న విమర్శకులపై భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బిఐ) చైర్మన్ రజనీశ్ కుమార్ విరుచుకుపడ్డారు. ప్రభుత్వ సంస్థల్లోనే అత్యున్నత పరిపాలన ప్రమాణాలు పాటిస్తున్నారని, ఇప్పుడు ఉన్న మొండి బకాయిలు, తక్కువ స్థాయి ప్రమాణాలు ఉన్న కేసులు దాదాపు ప్రైవేటు రంగంలోనే ఉన్నాయని ఆయన తెలియజేశారు. ప్రైవేట్ రంగంలోని సంస్థల్లో కార్పొరేట్ పరిపాలన విధానాలు చాలా బాగుంటే ప్రభుత్వ రంగంలోని ఏ సంస్థ ఇప్పుడు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) వద్ద ఉందో చెప్పాలి అని రజనీశ్ అన్నారు. ప్రస్తుతం లా ట్రిబ్యునల్ వద్ద ఉన్న కంపెనీలన్నీ ప్రైవేటువే కదా అని ఆయన అన్నారు. 'రుణ ఎగవేతదారులంతా వారి పరిశ్రమకు సంబంధించిన సంఘాల్లో ముందు వరుసలో కూర్చుకుంటారు. అందరికీ హితబోధలు చేస్తారు. ఈ కాలంలో జరుగుతున్నదంతా ఇదే కదా'అని రజనీశ్ పేర్కొన్నారు. ఎగవేతదారులంతా ముందు వరుసలో బ్యాంకర్లంతా వెనుక వరుసలో ఎందుకు కూర్చోవాలని ఆయన ప్రశ్నించారు. వజ్రాల వ్యాపారి, విలాస పురుషుడు నీరవ్ మోడీ పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ. 11,400 కోట్ల మేర మోసం చేసి విదేశాలకు పారిపోయిన నేపథ్యంలో బ్యాంకింగ్ వ్యవస్థపై విమర్శలు వచ్చిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పాలన విధానాలు పటిష్ఠంగా లేవని, ప్రమాణాలు ఘోరంగా ఉన్నాయని, ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎక్కువగా అవసరం లేదని కొటక్ మహీంద్రా బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఉదయ్ కొటక్ విమర్శించారు. మరికొందరు వ్యాపారవేత్తలు సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలపై విమర్శలు చేస్తున్న వారిపై ఎస్‌బిఐ చైర్మన్ ప్రతి విమర్శలు చేశారు. సమాజం మెరుగుపడేందుకు ప్రభుత్వ సంస్థలు కచ్చితమైన పాత్ర పోషిస్తాయని రజనీశ్ చెప్పారు. పట్టణాలకు దూరంగా, పల్లెల్లో, ఇబ్బందికరమైన పరిస్థితుల్లో శాఖలను నడుపుతున్న ప్రైవేట్ సంస్థలు ఏమైనా ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు.



పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రజలు, బ్యాంకింగ్ వ్యవస్థ నమ్మకం పోగొట్టే పని చేస్తుందని తాను భావించడం లేదని రజనీశ్ అన్నారు.

షాకింగ్! పిఎన్‌బిలో మరో రూ.1300 కోట్ల స్కామ్

- **బయటపెట్టిన బ్యాంకు**
- **నీరవ్ మోడీ చేసిన అనధికారిక లావాదేవీలను గుర్తించిన పిఎన్‌బి**
- **రూ. 12,622 కోట్లకు చేరిన నీరవ్ మోడీ కుంభకోణం**
- **వెల్లడించిన బిఎస్‌ఇ**

ముంబయి : పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి)లో మరొక కుంభకోణం జరిగినట్లు బ్యాంకు వెల్లడించింది. ఇప్పటికే రూ. 11300 కోట్లకు నీరవ్ మోడీ సదరు బ్యాంకును ముంచేసినట్లు తేలగా, ఆయన మరి రూ. 1,322 కోట్ల మేర మోసం చేసినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. నీరవ్ మోడీ, తన అంకుల్, వ్యాపార భాగస్వామి అయిన మేహుల్ చోక్సీతో కలసి రూ. 1,322 కోట్ల మేర అనధికారిక లావాదేవీలు నిర్వహించినట్లు బ్యాంకు వెల్లడించింది. ఫలితంగా ఈ




కుంభకోణం మొత్తం రూ. 12,622 కోట్లకు చేరుకుంది. ఈ విషయాలను సోమవారం రాత్రి బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్‌ఇ) తెలియజేసింది. నీరవ్ మోడీ, మేహుల్ చోక్సీ కలసి 204 డాలర్లు విలువ చేసే అనధికారిక లావాదేవీలు నిర్వహించినట్లుగా తేలిందని అంతకుముందు స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సమర్పించిన స్టేట్‌మెంట్‌లో పిఎన్‌బి పేర్కొంది. బ్యాంకు కుంభకోణం వెలుగు చూడడంతో విదేశాలకు పారిపోయిన నీరవ్ మోడీని భారత్‌కు రప్పించేందుకు సిబిఐ చర్యలను వేగవంతం చేసింది. అంతే కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు ఉన్న ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు సిబిఐ సిద్ధమవుతోంది. తాజా సమాచారం పర్యవసానంగా మంగళవారం ట్రేడింగ్‌లో బ్యాంకు షేర్లు భారీగా పడిపోయాయి. బిఎస్‌ఇలో మంగళవారం ఉదయం రూ. 107.80 వద్ద ప్రారంభమైన షేరు విలువ 8.75 శాతం పడిపోయి రూ. 102.10 వద్ద ట్రేడ్ అయింది. ఇది దాదాపు 52 వారాల కనిష్ఠం. అదే విధంగా ఎన్‌ఎస్‌ఇలోనూ నష్టాలు కొనసాగాయి. ఉదయం షేరు విలువ రూ. 106.80 వద్ద ప్రారంభమై 8.82 శాతం పడిపోయింది. ఇక్కడ కూడా 52 వారాల కనిష్ఠమైన రూ. 102 వద్ద కొనసాగుతోంది. ఫిబ్రవరి 14న ముంబాయిలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచిలో భారీ కుంభకోణం బయటపడిన సంగతి విదితమే.

నష్టాలతో ముగిసిన

దేశీయ మార్కెట్లు

● ఘోరంగా నష్టాలపాలైన బ్యాంకింగ్ షేర్లు ● సింఫనీ, ఆస్ట్రల్ పాలీ టెక్‌నిక్ లాభాల బాట ● సెన్సెక్స్ 34346.39 పాయింట్ల వద్ద, నిఫ్టీ 10554.30 పాయింట్ల వద్ద ముగింపు



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ సూచీ 99.36 పాయింట్ల మేర నష్టపోయి 34346.39 పాయింట్ల వద్ద, ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ సూచీ 28.30 పాయింట్లు నష్టపోయి 10 554.30 పాయింట్ల వద్ద ముగిశాయి. ప్రధానంగా బ్యాంకింగ్ షేర్లు నష్టాలను మూట గట్టుకున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, రిలయన్స్ నావల్, ఒబెరాయ్ రియల్టీ షేర్లు భారీ నష్టాలను చవి చూశాయి. షేర్లు నష్టపోయిన సంస్థలలో అంబుజా సిమెంట్స్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బిఐ, సన్ ఫార్మా, కోల్ ఇండియా కూడా ఉన్నాయి. ఇక లాభాలను ఆర్జించిన కంపెనీల్లో సింఫనీ, ఆస్ట్రల్ పాలీ టెక్‌నిక్, వాబ్కో ఇండియా, అవెన్యూ సూపర్‌మార్ట్స్, ఇండియన్ హోటల్స్ కంపెనీ ప్రధానమైనవి. షేర్లు లాభపడిన కంపెనీలలో ఐడియా సెల్యూలార్, డా.రెడ్డీస్ ల్యాబ్స్, భారతి ఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, హీరో మోటోకార్ప్ కూడా ఉన్నాయి. కాగా, తొలుత ట్రేడింగ్ ప్రారంభం కాగానే బి ఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇ సూచీలు దూకుడును ప్రదర్శించాయి. కానీ, ఆ ఆనందం ఎంతో సేపు నిలబడలేదు. కొద్దిసేపటికే ఆవిరైపోయింది. పిఎన్‌బి కుంభకోణం నేపథ్యంలో బ్యాంకింగ్ రంగ షేర్లకు కొనుగోలుదారుల నుంచి మద్దతు కంవైంది. దానితో మార్కెట్లు 'నెగటివ్' పంథాలో పయనించి చివరకు నష్టాలతో సరిపెట్టుకున్నాయి. కాగా, డాలర్‌తో రూపాయి మారకం విలువ మరింతగా పడిపోయి రూ. 64.93 వద్ద కొనసాగుతోంది.

9.4 శాతం పెరిగే అవకాశం

- **కంపెనీల ఉద్యోగుల వేతనాలు**
- **కన్సల్టెన్సీ సంస్థ సర్వే సూచన**

న్యూఢిల్లీ : భారత్‌లోని పలు సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు ఈ ఏడాది జీతం సగటున 9.4 శాతం పెరుగుతుందని ఒక సర్వే సూచించింది. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా జీతాల పెంపు ఉంటుందని సర్వే సూచించింది. పని తీరుపై అధిక శ్రద్ధ వహిస్తున్న నేపథ్యంలో ప్రతిభావంతులు అత్యధికంగా 15.4 శాతం పెంపుతో ప్రోత్సాహకాలు పొందే అవకాశం ఉందని హెచ్‌ఆర్ కన్సల్టెన్సీ అయాన్ హెవిట్స్ జీతాల హెచ్చింపుపై నిర్వహించిన సర్వేలో సూచించింది. దాదాపు వెయ్యి కంపెనీలు, 20 పరిశ్రమలపై సర్వే చేసిన అనంతరం ఈ నివేదికను సంస్థ వెలువరించింది. ఈ ఏడాది భారత్‌లో ఉద్యోగుల జీతాల పెంపు 9.4 శాతం నుంచి 9.6 శాతం మధ్య ఉంటుందని సంస్థ తెలిపింది. ఈ కన్సల్టెన్సీ సర్వే ప్రకారం 2017లో భారత్‌లో ఉద్యోగుల జీతాల హెచ్చింపు సగటున 9.3 శాతం ఉంటుందని తెలుస్తోంది. అయితే, ఈ ఏడాది కూడా దాదాపుగా అలాగే ఉంటుందని, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో భారత్ ముందంజలో ఉంటుందని సర్వే వెల్లడించింది. చైనాలో ఈ ఏడాది వేతన పెంపు 6.7 శాతంగా ఉంటుందని, ఫిలిప్పీన్స్‌లో 5.8 శాతంగా, మలేషియాలో 5.1 శాతంగా, సింగపూర్‌లో 4 శాతంగా, ఆస్ట్రేలియాలో 3.2 శాతంగా , జపాన్‌లో 2.5 శాతంగా ఉంటుందని సర్వే సూచించింది. ఏడాదికేడాది పని తీరుపై శ్రద్ధ బాగా పెరుగుతోందని, అత్యంత మెరుగైన పని తీరు కనబరిచిన ఉద్యోగి అధికంగా



15.4 శాతం వేతన పెంపు పొందగలరని, ఇది సాధారణ ఉద్యోగి కంటే 1.9 రెట్లు ఎక్కువ అని సర్వే వెల్లడించింది. 2018లో ప్రొఫెషనల్ సర్వీసెస్, కన్స్యూమర్ ఇంటర్నెట్ కంపెనీలు, లైఫ్ సైన్సెస్, ఆటోమోటివ్ అండ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ సెక్టార్లలో వేతన పెంపు రెండు అంకెల సంఖ్యలో ఉండనుందని సర్వే సూచించింది.

వచ్చే నెలలో ఎయిర్‌టెల్- గూగుల్ ఫోన్లు


న్యూఢిల్లీ : భారత్‌లో అతి తక్కువ ధరలో ఆండ్రాయిడ్ ఓరియో (గో ఎడిషన్) స్మార్ట్ ఫోన్‌ను అందించేందుకు గూగుల్‌తో ప్రముఖ టెలికమ్ కంపెనీ ఎయిర్‌టెల్ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. మేరా పెహలా స్మార్ట్ ఫోన్ (నా తొలి స్మార్ట్ ఫోన్)లో భాగంగా ఆండ్రాయిడ్ ఓరియో వెర్షన్‌తో పని చేసే బేసిక్ 4జి స్మార్ట్ ఫోన్‌లను సంస్థ మార్చి నుంచి అందుబాటులోకి తీసుకురాబోతోంది. ఇందులో భాగంగా దేశీయ మొబైల్ కంపెనీలైన లావా, మైక్రోమ్యాక్స్ తొలి సెట్ స్మార్ట్ ఫోన్లను విడుదల చేయబోతున్నాయి. ఈ ఫోన్లలో ఎయిర్‌టెల్‌కు చెందిన మై ఎయిర్ టెల్, ఎయిర్‌టెల్ టివి, వింక్ మ్యూజిక్ వంటి అప్లికేషన్లు ప్రీ లోడెడ్‌గా లభిస్తాయి. 1జిబి ర్యామ్ అంతకంటే తక్కువ సామర్థ్యంతో రూపొందించిన స్మార్ట్ ఫోన్ల కోసం ఆండ్రాయిడ్ ఓరియో (గో ఎడిషన్)ను ప్రత్యేకంగా రూపొందించారు. దీనితో పాటు ఈ ఎడిషన్ కోసం రూపొందించిన యాప్స్ వేగంగా పని చేస్తూ అతి తక్కువ డేటాను వినియోగిస్తాయి. గూగుల్‌తో ఈ భాగస్వామ్యం తమ మేరా పెహలా స్మార్ట్ ఫోన్ కార్యక్రమంలో ఒక మైలురాయిగా నిలచిపోతుందని భారతి ఎయిర్‌టెల్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ (సిఎంఒ) వాణి వెంకటేశ్ చెప్పారు. మార్కెట్‌లోకి తక్కువ ధర కలిగిన స్మార్ట్ ఫోన్‌లను అందించాలన్న తమ లక్ష్యానికి ఆండ్రాయిడ్ గో ఊతం ఇస్తుందని సిఎంఒ



పేర్కొన్నారు. మరొక వైపు ఈ ప్రోగ్రామ్‌లో కొనుగోలు చేసే స్మార్ట్ ఫోన్లకు క్యాష్ బ్యాక్ ఆఫర్‌తో పాటు మరిన్ని ఆకర్షణీయమైన ప్లాన్‌లు లభిస్తాయని సంస్థ వెల్లడించింది.

అమెరికా చదువుపై


భారతీయ విద్యార్థుల్లో తగ్గిన ఆసక్తి



న్యూఢిల్లీ : విదేశాల్లో విద్య అనగానే భారతీయ విద్యార్థులు మొదట అమెరికాపైనే మొగ్గు చూపుతారు. అయితే, ప్రస్తుత పరిస్థితుల కారణంగా అమెరికాకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య తగ్గింది. ఇందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన వీసా, వర్క్ నిబంధనలు విద్యార్థుల సంఖ్య పడిపోవడానికి ఒక కారణం అయితే, భారత్‌లో పెద్ద నోట్ల చలామణీ రద్దు వల్ల ఏర్పడిన నగదు కొరత మరొక కారణం అయిందని నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికా పాలసీ (ఎన్‌ఎఫ్‌ఎపి) చేపట్టిన అధ్యయనంలో తెలిసింది. కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ కోర్సులు చదవడానికి అమెరికా వెళ్లే విద్యార్థుల సంఖ్య 2016-2017 కాలంలో 21 శాతం తగ్గింది. అదే విధంగా భారత్ కాకుండా ఇతర దేశాల నుంచి అమెరికాలో చదువుకోవడానికి వెళ్లే వారి సంఖ్య 2016-2017 కాలంలో 4 శాతం తగ్గింది. 2017లో 2,06,708 మంది విద్యార్థులు భారత్ నుంచి అమెరికా వెళ్లారు.

అమెరికాలో నీరవ్ మోడీ సంస్థ దివాలా పిటిషన్

న్యూయార్క్ : వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీకి చెందిన అంతర్జాతీయ కంపెనీ ఒకటి అమెరికాలో దివాలా పిటిషన్ దాఖలు చేసింది. నీరవ్ మోడీ అమెరికాలో నిర్వహిస్తున్న ఫైర్‌స్టార్ డైమండ్ ఇంక్ సంస్థ లిక్విడిటీ, సప్లై చైన్ సమస్యల కారణంగా రూ. 648 కోట్లకు దివాలా పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను సోమవారం న్యూయార్క్‌లో దివాలా వ్యవహారాలు చూసే న్యాయస్థానంలో సమర్పించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) కుంభకోణంతో సంబంధం లేదని ఫైర్‌స్టార్ సంస్థ అధికార ప్రతినిధి పంపిన ఇ మెయిల్‌లో పేర్కొంది. ప్రస్తుతం దాఖలు చేసిన దివాలా పిటిషన్‌లో



ఫైర్‌స్టార్‌కు చెందిన ఎ. జెఫ్ వెడ్డింగ్ జ్యూయెలరీ అఫిలియేట్ అండ్ ఫాంటసీ ఇంక్ పేరు కూడా ఉంది. ఈ కంపెనీ అమెరికా, యూరోప్, మధ్య ప్రాచ్యంలో వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తోంది. మరొక పక్క పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఈ కుంభకోణంలో నష్టపోయిన మొత్తం మరింత పెరిగినట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు అందజేసిన సమాచారంలో పేర్కొంది. దీనితో బ్యాంకు మోసపోయిన మొత్తం రూ. 13 వేల కోట్లకు చేరినట్లు అయింది.

ఇ-వ్యాలెట్ యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పిన ఆర్బీఐ

- **ఫిబ్రవరి 28 తరువాత కూడా లావాదేవీలు జరుపుకోవచ్చు**
- **కేవైసీ సమర్పణకు రేపటితో లాస్ట్**
- **గడువు పెంచబోమన్న ఆర్బీఐ**

ముంబయి : ఇ-వ్యాలెట్ యూజర్లకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) శుభవార్త చెప్పింది. తమ వ్యాలెట్లలో ఉన్న సొమ్మును ఫిబ్రవరి 28 తరువాత కూడా ఉపయోగించుకోవచ్చని ఆర్‌బిఐ సూచించింది. ఆ సొమ్మును తమ బ్యాంకు ఖాతాలకు తిరిగి పంపుకోవచ్చని ఆర్‌బిఐ సూచించింది. అయితే, బుధవారం లోపు వినియోగదారులు తమ నో యువర్ కస్టమర్ (కెవైసి) విధివిధానాలను పూర్తి చేయవలసి ఉంటుందని బ్యాంక్ పేర్కొంది. ఆర్‌బిఐ తాజా నిర్ణయంతో పేటీఎం, మొబిక్విక్, ఓలా మనీ, అమెజాన్ పే వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు. కెవైసి గడువు ఈ నెల 28తో ముగుస్తుందని, దానిని ఎటువంటి పరిస్థితుల్లోనూ పెంచబోమని ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ బిపి కనుంగో స్పష్టం చేశారు. ఈ విషయంలో ఇప్పటికే చాలినంత గడువు ఇచ్చామని ఆయన తెలిపారు. అయితే, ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్స్ (పిపిఐఎస్)లు జారీ చేసేవారు మాత్రం గడువు లోపల తమ వినియోగదారుల కెవైసిని సమర్పించకున్నా యూజర్లు తమ వ్యాలెట్లలో ఉన్న సొమ్మును కోల్పోరని కనుంగో వివరించారు. ప్రస్తుతం 55 నాన్-బ్యాంక్ పిపిఐలకు ఆర్‌బిఐ లైసెన్స్‌లు జారీ చేసింది. వాటికి అదనంగా 50 ఇ-వ్యాలెట్లు కూడా ఉన్నాయి. నిజానికి వారికి కెవైసి సమర్పించేందుకు గత ఏడాది డిసెంబర్ 31ని గడువుగా ప్రకటించింది. ఆ తరువాత దానిని ఫిబ్రవరి 28కి పొడిగించడమైంది.





లావా నుంచి ఆండ్రాయిడ్ గో ఫోన్లు



న్యూఢిల్లీ : దేశీయ మొబైల్ మేకర్ లావా నుంచి అతి త్వరలో ఆండ్రాయిడ్ 8.1 ఓరియో (గో ఎడిషన్) స్మార్ట్ ఫోన్లు మార్కెట్‌లోకి రానున్నాయి. లావాజడ్50 పేరుతో వస్తున్న ఈ లో ఎండ్ హ్యాండ్‌సెట్లలో ర్యామ్ 1జిబి, అంత కంటే తక్కువ ఉండనుంది. ఇవి మార్చి మధ్య నుంచి వినియోగదారులకు అందుబాటులోకి రానున్నాయి. దేశవ్యాప్తంగా మొత్తం లక్ష రిటైల్ స్టోర్ల ద్వారా వీటిని విక్రయించనున్నారు. లావా జడ్ 50 ఫోన్ ధరను వెల్లడించకున్నప్పటికీ ఎయిర్‌టెల్‌తో కలసి రూ. 2 వేల క్యాష్ బ్యాక్ అందించనుంది. లావా జడ్ సీరీస్‌తో పాటు ఈ ఫోన్‌కు కూడా రెండు సంవత్సరాల వారంటీ ఇవ్వనున్నట్లు లావా తెలియజేసింది. ఫోన్ విశిష్టతలు: 4.5 అంగుళాల డిస్‌ప్లే, 1జిబి ర్యామ్, 8.1 ఓరియో (గో ఎడిషన్) ఒఎస్, మైక్రో ఎస్డీ కార్డు స్లాట్, 1.1 జిహెచ్‌జడ్ క్వాడ్‌కోర్ మీడియా టెక్ ఎంటి 6737 ఎం ప్రాసెసర్. ముందు, వెనుక 5 మెగాపిక్సల్ కెమెరా, 8జిబి ఆన్‌బోర్డు మెమొరీ, ఎస్డీ కార్డు ద్వారా పెంచుకునే వెసులుబాటు ఉన్నాయి.

షియోమీ ఎంఐ బ్యాండ్ 2

తగ్గింపు ధరతో మళ్లీ సేల్ షురూ



న్యూఢిల్లీ : మొబైల్స్ తయారీ సంస్థ షియోమీ గత ఏడాది సెప్టెంబర్‌లో ఎంఐ బ్యాండ్ 2 ఫిట్‌నెస్ ట్రాకర్‌ను లాంచ్ చేసిన విషయం తెలిసిందే. కాగా, ఈ బ్యాండ్ ధర రూ. 1999 గా ఉండేది. కానీ రూ. 200 తగ్గింపుతో ఇప్పుడు ఈ బ్యాండ్‌ను రూ. 1799 ధరకే విక్రయిస్తు న్నారు. అమెజాన్, ఎంఐ ఆన్‌లైన్ స్టోర్‌లలో ఈ బ్యాండ్‌ను యూజర్లు కొనుగోలు చేయవచ్చు. అప్పట్లో ఈ బ్యాండ్‌కు నిర్వహించిన సేల్‌లో దీనిని చాలా మంది యూజర్లు కొనుగోలు చేశారు. దీనితో ఈ బ్యాండ్‌ను షియోమీ ఇప్పటి వరకు మళ్లీ విక్రయించలేదు. అయితే, ఈ బ్యాండ్‌కు మళ్లీ విక్రయాలను మంగళవారం నుంచి ప్రారంభించారు. షియోమీ ఎంఐ బ్యాండ్ 2లో 0.42 అంగుళాల ఓలెడ్ డిస్‌ప్లే, స్క్రాచ్ రెసిస్టెంట్ గ్లాస్, యాంటీ ఫింగర్‌ప్రింట్ కోటింగ్, స్టెప్, హార్ట్ రేట్ సెన్సార్లు, ఐపి67 వాటర్, డస్ట్ రెసిస్టెన్స్, బ్లూటూత్ 4.0 ఎల్‌ఇ, 70 ఎంఎహెచ్ బ్యాటరీ, 20 రోజుల బ్యాటరీ బ్యాకప్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ బ్యాండ్‌ను చేతికి ధరిస్తే దాంతో ఫిట్‌నెస్, నిద్ర, ఇతర యాక్టివిటీలను ట్రాక్ చేసుకోవచ్చు. కేవలం 7 గ్రాముల బరువు మాత్రమే ఈ బ్యాండ్ కలిగి ఉన్నది.


భారత్ చేసిన మేలు శూన్యం



వాషింగ్టన్ : అమెరికాలో తయారయ్యే హార్లీ డేవిడ్‌సన్ బైక్‌ల వ్యవహారంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరొకసారి భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. అత్యంత ఖరీదైన ద్విచక్ర వాహనాలపై భారీ స్థాయిలో విధిస్తున్న దిగుమతి సుంకాన్ని భారత్ ఇటీవల తగ్గించినా ఆ చర్యతో అమెరికాకు ఒరిగేదేమీ లేదని ట్రంప్ మండిపడ్డారు. విదేశాల్లో తయారయ్యే బైకులపై 75 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని 50 శాతానికి తగ్గించినట్లు ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీతనకు ఫోన్ చేసి చెప్పారని అన్ని రాష్ట్రాల గవర్నర్‌లతో శ్వేత సౌధంలో సమావేశం అయిన సందర్భంగా ట్రంప్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దిగుమతి సుంకం తగ్గింపుతో అమెరికాకు ఏదో మేలు చేసినట్లు భారత్ అనుకుంటూ ఉన్నా అటువంటిది ఏమీ లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. భారత్‌కు మాత్రం 50 శాతం దిగుమతి సుంకం రూపంలో ఆదాయం సమకూరుతుందని ఆయన ధ్వజమెత్తారు. భారత్‌లో తయారయ్యే ద్విచక్ర వాహనాలను దిగుమతి చేసుకుంటున్నా తమకు ఎటువంటి లబ్ధీ చేకూరడం లేదని ట్రంప్ చెప్పారు. హార్లీ డేవిడ్‌సన్ బైకుల విషయంలో ట్రంప్ మండిపడడం రెండు వారాల వ్యవధిలో ఇది రెండవ సారి. అవసరమైతే అమెరికాలో అమ్ముడయ్యే భారతీయ మోటార్ సైకిళ్లపై దిగుమతి సుంకాన్ని పెంచుతామని ఈ నెల 14న ట్రంప్ హెచ్చరించిన విషయం విదితమే.


భారత్‌కు జిడిపి వృద్ధి రేటును

పెంచుకునే శక్తి ఉంది : జైట్లీ



న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థకు 7-8 శాతం జిడిపి వృద్ధి రేటును సాధించే శక్తి ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ చెప్పారు. కొన్ని విధానాల్లో మార్పులు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సానుకూల వాతావరణం వంటివి కలసి వస్తే వృద్ధి రేటు తేలికగా పుంజుకుంటుందని ఆయన సూచించారు. జైట్లీ మంగళవారం న్యూఢిల్లీలో భారత్- కొరియా వ్యాపార సదస్సులో మాట్లాడిన సందర్భంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మరి 20 ఏళ్ల పాటు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా భారత్ ఇదే నిరూపించిందని ఆయన చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అధ్వానంగా ఉన్నా భారత్ మాత్రం నిలకడగా ఉందని ఆయన చెప్పారు. అభివృద్ధిని కొనసాగించాలంటే కఠిన నిర్ణయాలు తీసుకోవలసిందేనని మంత్రి అన్నారు. చాలా మంది భారత్ 8 శాతం వృద్ధి సాధించిందంటే అది సాధారణమే అని భావిస్తారని ఆయన అన్నారు. ఆ స్థాయిని దాటినప్పుడే నిజమైన శక్తి తెలుస్తుందని జైట్లీ అన్నారు. కొన్ని సంవత్సరాలుగా భారత్ అంత్యంత సరళమైన ఆర్థిక వ్యవస్థ అని ఆయన చెప్పారు. భారత్‌లో వివిధ రంగాల్లో పెట్టుబడి పెట్టేందుకు అత్యంత సరళమైన విధానాలను ప్రవేశపెట్టినట్లు జైట్లీ తెలిపారు.

సోనీ నుంచి రెండు కొత్త ఫోన్లు



బార్సిలోనా : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల సంస్థ సోనీ మరి రెండు కొత్త మోడళ్లను విడుదల చేసింది. బార్సిలోనాలో జరుగుతున్న మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ (ఎండబ్ల్యుసి)లో ఎక్స్‌పీరియా జడ్2, జడ్2 కంపాక్ట్ మొబైల్స్‌ను ప్రదర్శించింది. మరింతగా అభివృద్ధి చేసిన కెమెరా, 4కె హెచ్‌డిఆర్ డిస్‌ప్లేతో వాటిని రూపొందించారు. క్వాల్‌కమ్ స్నాప్‌డ్రాగన్ 845 ఆక్టాకోర్ ప్రాసెసర్, 4జిబి ర్యామ్, 64 జిబి అంతర్గత మెమొరీ ఉంది. మెమొరీ కార్డు ద్వారా 400 జిబి వరకు స్పేస్ పెంచుకోవచ్చు. అయితే, దాదాపు ఆ రెండు మొబైల్స్‌లోనూ ఫీచర్స్ అన్నీ ఒకేలా ఉన్నా తెర పరిమాణం, డిజైన్, బ్యాటరీ కెపాసిటీ భిన్నంగా ఉన్నాయి. సోనీ ఎక్స్‌పీరియా జడ్2 మోడల్ 5.7 అంగుళాల పూర్తి హెచ్‌డి రిజల్యూషన్‌తో (18:9)తో రూపొందింది.



నామమాత్రంగా సభా కమిటీ సమావేశం

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: సభా కమిటీ, హామీఅమలు కమిటీల సమావేశాలు నామమాత్రంగా మారిపోయాయని మండలి కాంగ్రెస్ శాసనసభాపక్ష ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం శాసన మండలి అస్యూరెన్సెస్ మీటింగ్ జరిగిందన్నా ఆయన, నేను ఈ నామ్ కే వాస్తే మీటింగ్ లో ఉండనని చెప్పి బయటకు విచ్చేసినట్లు తెలిపారు. నిజాం సుగర్స్, ఇల్లీగల్ సాండ్ మైనింగ్, ఇసుక విధివో పై అస్యూరెన్స్ కమిటీ సమావేశంలో చర్చకు పట్టుబట్టినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఒక్క అస్యూరెన్స్ మాత్రమే ఇస్యూ అయ్యిందన్నారు. గార్ల మైనింగ్ పై ఎటువంటి చర్యలు తీసుకున్నారని, ఫిలిం నగర్ సొసైటీ, జూబ్లి హిల్స్ సొసైటీ అవకతవకల పై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని సుధార్‌రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే ఖమ్మం జిల్లాలో రైతులపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలన్నారు. ఖమ్మం మార్కెట్ లో కవరేజ్ కోసం వెళ్లిన మీడియా పర్మిషన్ తీసుకోవాలని నిబంధనలు విధించడం విడ్డూరంగా ఉందన్నారు. ఖమ్మం మార్కెట్ లో రైతు సమస్యలు చెప్పుకునే వీల్లేకుండాపోయిందన్నారు. పోలీసు పహారా మధ్య ఖమ్మం మార్కెట్ క్రయ విక్రయాలు జరుగుతున్నాయన్న సుధాకర్‌రెడ్డి, తక్షణమే ఈ ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

మేఘాలయ, నాగాలాండ్‌లో ముగిసిన పోలింగ్

- నాగాలాండ్‌లో 75, మేఘాలయలో 67 శాతం పోలింగ్
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత
- రెండు రాష్ట్రాల్లోనూ 60 చొప్పున అసెంబ్లీ సీట్లు
- 59 సీట్లకు ఎన్నికల నిర్వహణ
- అభ్యర్థి మృతితో విలియమ్ నగర్‌లో పోలింగ్ రద్దు
- మార్చి 3న ఈ రెండు రాష్ట్రాల ఫలితాలు వెల్లడి
- అకులుటో పట్టణంలో స్వల్ప ఘర్షణ
- మరో పోలింగ్ బూత్‌లో నాటు బాంబు పేలుడు
- ఒకరికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు

కోహిమా: ఈశాన్య రాష్ట్రాలైన మేఘాలయ, నాగాలాండ్‌లో మంగళవారం పోలింగ్ ముగిసింది. నాగాలాండ్‌లో 75 శాతం, మేఘాలయలో 67 శాతం పోలింగ్ నమోదైంది. కొన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల వరకే పోలింగ్ పూర్తి చేశారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. రెండు రాష్ట్రాల్లోనూ 60 చొప్పున అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అయితే 59 సీట్లకు ఎన్నికలు నిర్వహించారు. మేఘాలయాలో ఈ నెల 18న ఎన్‌సిపి అభ్యర్థి జొనాథన్ ఎన్ సంగ్మా హత్యకు గురయ్యారు. దీంతో విలియమ్ నగర్‌లో పోలింగ్‌ను రద్దు చేశారు. నాగాలాండ్‌లో ఉత్తర అంగామి-2 నియోజకవర్గం నుంచి ఎన్‌డిపిపి చీఫ్ నీఫి రియో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ రెండు రాష్ట్రాలతో పాటు త్రివుర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మార్చి 3న ప్రకటించనున్నారు. నాగాలాండ్ శాసనసభ ఎన్నికల సందర్భంగా అకులుటో పట్టణంలోని ఒక పోలింగ్ కేంద్రం వద్ద నాగా పీవుల్స్ ఫ్రంట్, నేషనల్ డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ కార్యకర్తల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణలో ఒక వ్యక్తి మరణించాడు. మరొక ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కాగా మరో పోలింగ్ బూత్‌లో నాటు బాంబు పేలింది. ఈ ఘటనలో ఒకరికి



గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఓ గ్రామ కౌన్సిల్ మెంబర్‌గా గుర్తించారు. టిజిట్ నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ స్టేషన్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది.

శ్రీ కేసు కంచికి



ముంబాయి : శ్రీదేవి పార్థివదేహం మంగళవారం రాత్రి ముంబయి చేరుకుంది. అదేవిమానంలో బోనీకపూర్, అర్జున్‌కపూర్, సంజయ్‌కపూర్‌తో పాటు మరికొందరు బంధువులు మంగళవారం రాత్రి 9.30గంటల సమయంలో ముంబయిలోని ఛత్రపతి శివాజీ విమానాశ్రయానికి చేరుకున్నారు. దీంతో ముంబయి విమానాశ్రయం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తమ అభిమాన తారను కడసారి చూసేందుకు అభిమానులు బరువెక్కిన హృదయాలతో వేచిచూస్తున్నారు. ఇప్పటికే శ్రీదేవి నివాసానికి భారీ సంఖ్యలో సినీ ప్రముఖులు, అభిమానులు చేరుకున్నారు. తన మేనల్లుడి వివాహ వేడుకకు వెళ్లిన ప్రముఖ సినీతార శ్రీదేవి శనివారం రాత్రి దుబాయ్‌లో బసచేసిన హోటల్‌లో ప్రమాదవశాత్తూ బాత్‌టబ్‌లో పడి మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా బుధవారం ఉదయం 9 గంటలకు గ్రీన్ ఎకర్స్ నుంచి కంట్రీ క్లబ్‌కు శ్రీదేవి పార్థివదేహన్ని తరలించనున్నారు. ఉదయం తొమ్మిదన్నర నుంచి మధ్యాహ్నం పన్నెండున్నర వరకు అభిమానుల సందర్శనకు అనుమతి ఉంటుంది. మధ్యాహ్నం పన్నెండున్నర నుంచి ఒకటింటి వరకు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజ నిర్వహిస్తారు. అనంతరం రెండు గంటలకు అంతిమయాత్రను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం మూడున్నరకు విలే పార్లే హిందూ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తారు. కాగా అంతకుముందు శ్రీదేవి మృతి కేసులో విచారణ ముగిసిందని ఈ కేసును మూసి వేస్తున్నట్లు దుబాయి పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో విచారణ ముగిసిందని దుబాయ్ పబ్లిక్ ప్రాసిక్యూషన్ వెల్లడించింది. ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం ఆమె స్పృహకోల్పోవడంతో బాత్‌టబ్‌లో ప్రమాదవశాత్తు మునిగి చనిపోయింది. ఇక ఈ కేసు ముగిసిందని దుబాయ్ మీడియా సెంటర్ ట్వీట్ చేసింది. కేసు ఓ కొలిక్కి రావడంతో శ్రీదేవి భౌతికకాయాన్ని కుటుంబీకులకు అప్పగించేందుకు క్లియరెన్స్ లభించింది. తొలుత ఆమె గుండెపోటుతో మర ణించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. కానీ ఫోరెన్సిక్ నివేదికలో ఆమె ప్రమాదవశాత్తు బాత్‌టబ్‌లో పడి చనిపోయినట్లు వెల్లడైంది. దాంతో శ్రీదేవి మృతిపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. దాంతో విచారణ నిమిత్తం కేసు ను దుబాయ్ పోలీసులు పబ్లిక్ ప్రాసిక్యూషన్‌కు అప్పగించారు. పూర్తి విచారణ అనంతరం భౌతికకాయాన్ని భారత్‌కు తరలించేందుకు క్లియరెన్స్ పత్రాలు జారీ చేశారు.

జిన్‌పింగ్ పదవిపై చైనాలో నిరసనలు

- 2022 తరువాత కూడా అధ్యక్షునిగా కొనసాగేందుకు రంగం సిద్ధం
- ఇది నియంతృత్వ పోకడలకు నాంది అంటూ విమర్శల వెల్లువ
- ఉత్తర కొరియాకు మనకు తేడా ఉండదని హాంకాంగ్ ప్రజాస్వామ్యవాది వ్యాఖ్య
- ప్రభుత్వ ప్రతిపాదనలపై పలువురు అభ్యంతరం



బీజింగ్: చైనా అధ్యక్ష పీఠంపై జిన్‌పింగ్ 2022 తర్వాత కూడా కొనసాగేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారన్న వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో విమర్శలకు దారితీశాయి. ఇది నియంతృత్వ పోకడలకు నాంది అని, ఉత్తర కొరియాకు మనకు తేడా ఉండదని హాంకాంగ్ ప్రజాస్వామ్యవాది వ్యాఖ్యానించినట్లు తెలుస్తుంది. అయితే ఈ విమర్శలపై చైనా ప్రభుత్వం వెంటనే స్పందించింది. ప్రభుత్వ వ్యతిరేక కథనాలను నిలిపివేయడంతో పాటు అనుకూల వార్తలను మాత్రమే ప్రచురించింది. దేశ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవుల్లో ఎవరూ వరుసగా రెండుసార్లు కొనసాగకుండా రాజ్యాంగంలో ఉన్న పరిమితిని ఎత్తివేయాలని పార్టీ కేంద్ర కమిటీ ప్రతిపాదించినట్లు ప్రభుత్వరంగ వార్తా సంస్థ షిన్హువా వెల్లడించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో జరగబోయే పార్టీ వార్షిక సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించేలా ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి అని ఆ కథనం పేర్కొంది. దాంతోపాటు షి జిన్‌పింగ్ రాజకీయ ఆలోచనలను రాజ్యాంగంలో చేర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రతిపాదనపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

భారత్‌లోకి బ్లాక్ బెర్రీ 'ఘోస్ట్'?

ముంబయి : ప్రముఖ మొబైల్ ఫోన్ల సంస్థ బ్లాక్ బెర్రీ త్వరలో ఆండ్రాయిడ్ వెర్షన్‌తో కొత్త ఫోన్‌ను మార్కెట్‌లోకి తీసుకురాబోతోంది. ప్రస్తుతం ఘోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ మోడల్ బెజెల్-లెస్ డిస్‌ప్లేతో రూపొందుతోంది. ఇందుకు సంబంధించిన ఫోటో ఒకటి లీక్ అయింది. ఆండ్రాయిడ్ ఆధారిత ఫోన్లు తయారు చేయడం ప్రారంభించిన తరువాత తొలిసారి క్వర్టీ కీపాడ్‌ను వదిలిపెట్టి పూర్తి డిస్‌ప్లేతో బ్లాక్ బెర్రీ ఈ ఫోన్‌ను రూపొందిస్తోంది. మరొక వైపు ఈ మొబైల్‌ను ఢిల్లీకి చెందిన ఆప్టిమస్ అనే కంపెనీ రూపొందించింది. భారత్‌లో బ్లాక్‌బెర్రీ ఫోన్ల తయారీ, అమ్మకం కోసం సదరు కంపెనీ బ్లాక్‌బెర్రీతో గత ఏడాది ఫిబ్రవరిలో ఒప్పందం చేసుకుంది. ప్రస్తుతం బయటికి వచ్చిన ఫోటో ప్రకారం ఈ మోడల్ 18:9 బెజెల్-లెస్ డిస్‌ప్లేతో రూపొ ందుతోంది. ఐఫోన్ తరహాలో అతి పలుచగా సైతం ఉంది. ఈ మోడల్‌ను భారత్‌లో విడుదల చేయబోతున్నట్లు సమాచారం. ప్రస్తు తితానికి కేవలం ఒక్క ఫోటో బయటికి వచ్చింది. ఈ మొబైల్ స్పెసిఫికేషన్‌కు సంబధించిన ఎటువంటి వివరాలూ ఇంకా వెల్లడి కాలేదు.



మొదటి పేజీ తరువాయి

వ్యాపార బంధం



ప్రధాని నరేంద్ మోడీ పేర్కొన్నారు. ఇంటికి వెళ్లడానికి ఆ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. మంగళవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో హుబ్బళి చేరుకున్న మోడీ తర్వాత హెలికాప్టర్ లో దావణగెరె చేరుకున్నారు. కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప 75వ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రైతుల బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏం న్యాయం చేసిందని ప్రశ్నించారు ప్రధాని మోడీ. తాము కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి.. వాటిని అమలు చేస్తున్నామన్నారు. రైతులకు తీవ్రస్థాయిలో అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ కనపడకుండా చెయ్యాలనిదినికి కర్ణాటక కేంద్ర బిందువు కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కర్ణాటకలకు భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసిందని, అయితే ఇక్కడ ఉన్న సీఎం సిద్దరామయ్య ప్రభుత్వం కమిషన్ల కోసం ఆశపడటంతో ఒక్క పథకం జారీ కాలేదని విమర్శించారు. కర్ణాటకలోని కమిషన్ల కాంగ్రెస్ ప్రభుత్వం మీకు వద్దని.. రైతుబంధు బీఎస్. యడ్యూరప్ప నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇక్కడున్న అన్నదాతలు ఆశీర్వదించాలని ప్రధాని కోరారు.

రాష్ట్రాభివృద్ధికి యజ్ఞం చేస్తున్నా

కొన్నికొన్ని మన చేతుల్లో ఉండవని, కొన్నికొన్ని మాత్రమే ఉంటాయని, అలాంటివి ఊహలకు కూడా అందవని, అలా అనుకుంటే ఏదీ



చేయలేమన్నారు. చాలా మందిని మంత్రులుగా తీసుకుంటాం. కొంతమందిని వద్దనుకుంటాం. అంతేతప్ప ప్రతిఒక్క దాంట్లో ఏదో అయిపోతుంది అనుకుంటే ఎవర్నీ మంత్రిగా రీ ఆర్గనైజ్ చేయలేం. జడ్జిమెంట్ కరెక్ట్‌గా తీసుకోవాలి. అలా చిన్న మిస్టేక్ జరిగింది. 1999లో చాలా సవాళ్లు ఎదుర్కొన్నా. వర్షాలు లేవు. సమస్యలను అధిగమించా. ఎలాగైనా అప్పటి ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి పథంలో నడిపించా. అందుకే ఇండియాలోనే మోస్ట్ ఇంపార్టెంట్ స్టేట్‌గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పేరుగాంచింది. అప్పటి పునాదులే ఇప్పటి అభివృద్ధికికి బాటలయ్యాయి. ఆ తర్వాత గెలిచి రాష్ట్రాన్ని ఇంకా ముందుకు తీసుకుపోయి ఉంటే ఊహించని అభివృద్ధి సాధ్యమై ఉండేది. ఆ సమయంలో బ్రేక్ పడింది. ఆ తర్వాత వచ్చిన వాళ్లు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు.

నాకున్న వ్యసనం అదే...

ఒక్కొక్కరికి ఒక్కో వ్యసనం ఉంటుంది. నా వ్యసనం పని. ఏదైనా పని ప్రారంభిస్తే పూర్తయ్యేవరకు వదలనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అయితే ఏ పని చేసినా అది విభిన్నంగా చేస్తేనే మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. తన రాజకీయ ప్రస్థానం 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తన తెలివితేటలను ఏపీ ప్రజల సుఖం కోసం వినియోగిస్తానని, రాష్ట్రాభివృద్ధి కోసం తానో యజ్ఞం చేస్తున్నానని అన్నారు. తనకు డబ్బు కన్నా పేరు ప్రఖ్యాతలే ముఖ్యమని అన్నారు. వ్యక్తిగతంగా తనకు ఎవరిపై కోపం లేదని, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. లోకేష్ గురించి మాట్లాడుతూ సేవ చేయాలనుకుంటేనే రాజకీయాల్లోకి రావాలని లోకేష్‌కు చెప్పానని అన్నారు. లోకేష్ ఎంత కష్టపడితే అంత వృద్ధిలోకి వస్తాడని చంద్రబాబు అన్నారు.

అమరావతికి ఆ నగరాలతో పోలికే లేదు...

అమరావతిని హైదరాబాద్, బెంగళూరు, ముంబైలాంటి నగరాలతో పోల్చడం లేదని, ప్రపంచంలోని అత్యుత్తమ నగరాలతో పోల్చుకుంటున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంలో పొరపాటున ఓడితే పరిస్థితి ఏంటని పారిశ్రామికవేత్తలు అంటున్నారని చంద్రబాబు వెల్లడించారు. అయితే ఓడిపోయే పరిస్థితే లేదని తాను ధైర్యంగా చెబుతున్నానని అన్నారు. ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఇవ్వడం లేదంటేనే ప్యాకేజీకి ఒప్పుకున్నామని అన్నారు. కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక హోదా పొడిగించారని వార్తలు వచ్చాయని, మిగతా రాష్ట్రాలకు ప్రత్యేక హోదా పొడిగిస్తే ఏపీకి కూడా ప్రత్యేక హోదా ఇవ్వాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

స్టూడెంట్‌గా అన్ని వేషాలు వేశా...

విద్యార్థి దశలో ఉన్నప్పుడు ఎన్ని వేషాలు వేయాలో అవి అన్నీ చేశానని, కానీ ఒక్కటి మాత్రం చేయలేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తనకు 16 ఏళ్లు ఉన్నప్పుడు అన్నీ ఈజీగా తీసుకున్నా. అందువల్లే ఇంటర్ ఫస్టియర్ ఫెయిలయ్యా. ఆ తర్వాత తిరుపతి వెళ్లి చదివా. అక్కడ నుంచి అన్నీ విజయాలే. విద్యార్థిగా ఉన్నప్పుడు సిగరెట్ మాత్రం తాగలేదు. ఒకసారి మా యూనివర్సిటీలో పెద్ద గొడవ జరిగింది. మేం రెండు బ్యాచ్‌లుగా ఉండేవాళ్లం. ఆ సమయంలో అవతలి బ్యాచ్‌ను చూసి మా బ్యాచ్ పారిపోయింది. కానీ నేను వెళ్లి మా బ్యాచ్‌ను ముందుకు తీసుకెళ్లా. దాంతో అవతలి బ్యాచ్ పారిపోయింది. నాపై కేసులు పెట్టారు. ఆ తర్వాత వాటిని కొట్టేశారు. వైలెన్స్ చేయడమనేది నా జీవితంలో జరగలేదు. కానీ ఉద్యమంలో మాత్రం అసలు వెనక్కి తగ్గను. పదవిని బట్టి మనిషి స్వభావాన్ని మార్చుకోవాల్సి ఉంటుంది. స్టూడెంట్‌గా ఉన్నప్పుడు చేసిన రాజకీయాలు మంత్రి, ముఖ్యమంత్రిగా చేస్తే ఫ్యాక్షనిస్టులవుతారని అన్నారు.

అలాంటి వ్యక్తితో నాకు పోలికేంటి...

ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్లే లాంటి వ్యక్తితో తనకు పోలికే ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వైయస్ఆర్‌సీపీ అధినేత, ప్రతిపక్ష నేత జగన్ మీకు పోటీ అని భావిస్తున్నారా అని అడిగిన ప్రశ్నకు చంద్రబాబు ఇలా సమాధానమిచ్చారు. నాలుగు దశాబ్దాల తన వ్యక్తిగత, రాజకీయ జీవితంలో తనను ఇప్పటి వరకు ఎవరూ వేలెత్తి చూపలేదని అన్నారు. తండ్రిని అడ్డం పెట్టుకుని అవినీతి చేసిన వ్యక్తితో తనకు పోలిక ఉండదనే విషయం ప్రజలకు తెలుసని అన్నారు. జగన్‌తో తనను పోల్చుకోవడం ఏ విధంగా సమర్థించుకోవాలో అర్థం కావడం లేదని చంద్రబాబు అన్నారు.

దేశంలో ఎక్కువ సంక్షోభం ఎదుర్కొన్న వ్యక్తి నేనే...

దేశంలో ఏ నాయకుడూ ఎదుర్కోనన్ని సంక్షోభాల్ని తాను ఎదుర్కొన్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మోస్ట్ ఇంపార్టెంట్ స్టేట్‌గా తాను తయారు చేశానని చెప్పారు. 2004 ఎన్నికల్లో ఓడిపోయి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ప్రజా సమస్యల గురించి ఎన్నోపోరాటాలు చేశానని పేర్కొన్నారు. అందుకే రాష్ట్రం విడిపోయాక కూడా రెండు ప్రాంతాల్లో తనను గౌరవించారని అన్నారు. విభజన సమయంలో ఏపీకి జరిగిన అన్యాయంతో తనకు చాలా బాధేసిందని చంద్రబాబు అన్నారు.

అందుకే ప్రధాని పదవి వదులుకున్నా...

తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు చూశానని, 40 ఏళ్ల పొలిటికల్ కెరీర్‌లో ఎప్పుడూ సభ్యతగానే వ్యవహరించానని, ఎదుటివారిని గౌరవంగా సంబోధించానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కానీ తాను ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి వెళ్లినపుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనను ఏకవచనంతో సంబోధిస్తూ, వెటకారంగా మాట్లాడారని చంద్రబాబు గుర్తు చేశారు. యునైటెడ్ ఫ్రంట్‌కు కన్వీనర్‌గా ఉన్నప్పుడు ప్రధాని అయ్యే అవకాశం ఉన్నా ఎందుకు వదులుకున్నారు అని ఆర్కే ప్రశ్నించగా ఈ విషయంపై కూడా చంద్రబాబు తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ప్రధాని అభ్యర్థిపై చర్చించేందుకు జ్యోతిబసు, కరుణానిధి, ములాయం, లాలూ, సూర్జిత్, బర్దన్, బీజూ పట్నాయక్‌లతో ఏపీ భవన్‌లో మాట్లాడానన్నారు. తీరిక లేని ఆనాటి క్షణాలను గుర్తు చేసుకున్నారు. అందరికీ అరగంట చొప్పున టైం ఇచ్చి అందరితోనూ మాట్లాడి ప్రధాన మంత్రి అభ్యర్థిని ప్రకటించాం. అప్పుడు అందరినీ అడిగాను ఎందుకండీ. ఇదంతా నా నెత్తిన పెట్టకండి. ఇద్దరు ముగ్గురు ఉందాం అని అంటే కాదు నువ్వు ఒక్కడే ఉండు. నువ్వు ఏం చెబితే అది వింటాం. అని నా మీద భరోసా ఉంచారు. వాళ్లంతా నా మీద అంత నమ్మకాన్ని ఉంచారు. నేను ప్రధాని కావాలంటే నాది ఒక చిన్న పార్టీ. ఒక రాష్ట్రానికే పరిమితమైన పార్టీ. మన బలం సరిపోదు. అందరిపైనా ఆధారపడాలి. ఒకవేళ అది అయిపోయిందనుకోండి. మళ్లీ నేను ఏం చేయాలి? మాజీ ప్రధానిగా రాష్ట్రానికి వచ్చి మళ్లీ సీఎం అవ్వలేను కదా. అందుకే ఎందుకు మనం అక్కడికి వెళ్లి చేయలేని పనిని నెత్తిన పెట్టుకుని లేనిపోని సమస్యలు తెచ్చుకోవడం అని ఆలోచించా. అయినా ఇక్కడ నా రాష్ట్ర ప్రజలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం అక్కడ ఉండదు కదా అని అనుకున్నా. అని చంద్రబాబు చెప్పారు. భవిష్యత్తులో ప్రధాని అయ్యే అవకాశం వస్తే అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ అలాంటి అవకాశం రాదనుకుంటున్నాను. వచ్చినా అవసరం లేదనుకుంటున్నాను. ఎందుకంటే నేను ఇంతకు ముందే చెప్పాను. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఒక గొప్ప రాష్ట్రంగా తయారు చేయాలి. అదే నా కమిట్‌మెంట్. చివరి శ్వాస వరకూ అందుకోసమే పనిచేస్తా.

సెల్‌ఫోన్‌ను ఒత్తిడికి కారకంగా భావిస్తా...

జీవితంలో ఏ స్థాయికి చేరుకున్నా ఎక్కడి నుంచి వచ్చామన్నది మాత్రం మరిచిపోకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు సమన్వయకమిటీ సమావేశంలో సూచించారు. తానెప్పుడూ కష్టాలకు భయపడలేదని, కలిసొచ్చినప్పుడు ఆనందపడలేదని, రెండింటి మధ్య సమతుల్యం పాటిస్తేనే నిలబడగలమని పేర్కొన్నారు. అను నిత్యం విద్యార్థిలా నేర్చుకుంటూ ఉంటేనే ఎందులోనైనా రాణిస్తారని పేర్కొన్నారు. దేశంలో ఒక్కో పార్టీకి ఒక్కో సిద్ధాంతం ఉండేదని, ఎన్టీఆర్ తెలుగుదేశం పెట్టేటప్పుడు తమ సిద్ధాంతం ఏమిటని అంతా అడిడితే సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు తప్ప వేరే సిద్ధాంతాలు లేవని ఎన్టీఆర్ చెప్పారని సీఎం గుర్తుచేశారు. ప్రజల జీవన ప్రమాణాలు బాగుండి వారు ఆనందంగా గడిపే వాతావరణం కల్పించే ప్రభుత్వాలే మనుగడ సాధిస్తాయన్నారు. ఇందులో తేడా ఉంటే ఎవరూ తమని గుర్తుపెట్టుకోరన్నారు. టీడీపీకి ముందు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో అవకాశాలు వచ్చాయని, అయితే వారు కాసుల కోసం కక్కుర్తి పడి వాటిని దుర్వినియోగం చేసుకున్నారన్నారు. సమాజం శాశ్వతమన్న సంగతి ప్రతిఒక్కరూ గుర్తించాలని, అందుకే ఎన్ని ఇబ్బందులు వచ్చినా తమ పార్టీ మనుగడ సాధించిందన్నారు. కొన్ని సందర్భాల్లో తాము కూడా కఠిన నిర్ణయాలు తీసుకున్నామని వాటి గురించి ప్రజలకు అర్థమయ్యేలా చేశామన్నారు. 2004 నుంచి పదేళ్లు కూడా తామే అధికారంలో ఉండి ఉంటే రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉండేదన్నారు. కట్టుబట్టలతో పాలన ప్రారంభించినా మూడేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. సాంకేతికతను ఎంత అందిపుచ్చుకుంటున్నా తాను ఇప్పటికీ సెల్‌ఫోన్ వాడనని చంద్రబాబు తెలిపారు. స్మార్ట్ ఫోన్ సాయంతో కదలకుండా ఎన్నో పనులు చక్కపెట్టుకోవచ్చని, కానీ తాను ఎంతో అవసరమైతే తప్ప స్మార్ట్‌ఫోన్ వాడనన్నారు. అది దగ్గర ఉంటే ఒత్తిడికి కారకంగా భావిస్తానన్నారు.

శ్రీదేవికి మృతికి సంతాపం...

నటి శ్రీదేవి మృతికి సమన్వయ కమిటీ సంతాపం తెలిపింది. శ్రీదేవి మృతి బాధాకరమని, మన రాష్ట్రంలో పుట్టిన ఆమె జాతీయస్థాయి సినిమా రంగంలో రాణించారన్నారు. ఆమె మృతి పట్ల రకరకాల వాదనలు వస్తుండటం బాధాకరమన్నారు. ఒక హీరోయిన్ ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకోవటం అరుదైన అంశమన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హీరో మంచు విష్ణు



తిరుమల,సూర్యబ్యూరో: తిరుమల శ్రీవారిని ప్రముఖ హీరో మంచు విష్ణు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం స్వామి వారికి జరిగే నైవేద్య విరామ సమయంలో మూలవిరాట్టును దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. టీటీడీ అధికారులు దగ్గరుండి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులచే ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలు,పట్టువస్త్రాలు అందజేసారు. స్వామి వారిని దర్శించుకోవడం చాల సంతోషంగా ఉందని విష్ణు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

నేటితో వంద రోజులు



ఏ విధంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అదే తరహాలో నెల్లూరుజిల్లాలోనూ ప్రస్తుతం యాత్ర కొనసాగుతున్న ప్రకాశంజిల్లాలోనూ యాత్ర ప్రజల నుంచి అదే తరహా స్పందన వస్తోంది. ఇడుపుల పాయ నుంచి ప్రారంభించిన ప్రజా సంకల్పయాత్ర ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో వందో రోజుకు చేరుకోనున్నది. వై.ఎస్.జగన్ పాదయాత్ర బుధవారంనాడు వందో రోజుకు చేరుకోవడంతో వైసీపీ నేతలు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. వైసీపీ ఎమ్మెల్యే కోట్టంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంద దేవస్థానాలలో ప్రత్యేక పూజలకు శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని పలువురు వైసీపీ నేతలు పూజలు, ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమాచారం.

భూ సర్వే దరఖాస్తులు 30 రోజుల్లో పరిష్కారం

తరువాత సర్వే శాఖ పై పనిభారం పెరిగిందని దాంతో ప్రజలు ఆశించిన మేర పనిచేయడం లేదనే విమర్శ సర్వే శాఖ పై వుందని అందుకు జాబు చార్ట్ ప్రకారం సర్వేయర్లు పనిచేస్తూ అలాంటి విమర్శలకు చెక్ పెట్టాలన్నారు. మీ సేవా ద్వారా సర్వే కోసం దరఖాస్తు చేసుకున్న వారి పనిని 30 రోజులలో పూర్తి చేయాలని లేని పక్షంలో అలాంటి వారి పై చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడేది లేదన్నారు. పట్టాదారు పాసు వుస్తకాల మంజూరు, మ్యుటేషన్ మరియు సబ్ డివిజన్ కొరకు సర్వే తప్పనిసరి అని తహశీల్దారులు చెవుతూ పాసు వుస్తకాలు మంజూరు నిలిపేస్తున్నారని, దీని వల్ల ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాన్ని చేరుకోలేక పోతున్నామన్నారు. సర్వే దరఖాస్తులు సకాలంలో పరిష్కారానికి నోచుకోకపోవడానికి ఎమ్ఆర్‌వో లు , ఆర్‌డివోలు కూడా భాధ్యులేనన్నారు. జిల్లాల్లో పనిచేస్తున్న అసిస్టెంటు డైరక్టర్లు, డిప్యూటి డైరక్టర్లు , సర్వేయర్ల పనితీరును మండలాలకు వెళ్లి తహశీల్థారుల సమక్షంలో సమీక్షించారన్నారు. సర్వేయర్ల కొరతతో ఇబ్బందులు ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సర్వే శాఖ రెవ్యూ సమావేశానికి రెవిన్యూ శాఖ స్పెషల్ సిఎస్ మన్మోహన్‌సింగ్ , సిసి ఎల్ ఎ అనిల్‌చంద్రవునీత, రెవిన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖ స్పెషల్ సిఎస్ సాంబశివరావు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వెంకటరామిరెడ్డి, యస్‌యస్ అండ్ ఎల్ ఆర్ కమీషనర్ సి.హెచ్ విజయమోహన్ మరియు 23 జిల్లాలకు చెందిన జాయింట్ కలెక్టర్లు, జిల్లా కు చెందిన సర్వేయర్లు తదితరులు హాజరయ్యారు.



నాలుగేళ్ల తరువాత రైతులను ఆదుకోవాలన్న సోయి వచ్చిందా?

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతులను ఆదుకోవాలనే సోయి నాలుగేళ్లకు వచ్చిందా? అని మాజీమంత్రి డీకే అరుణ ప్రశ్నించారు. నాలుగేళ్లకు రైతు రుణమాఫీ చేస్తే అది రుణ వడ్డీ చెల్లింపుల మాఫికే సరిపోయిందన్నారు. రానున్నా ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని రౌడీ సమన్వయ సమితిలను ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారని ఎద్దేవా చేశారు. వాటీనే రైతు సమన్వయ సమితి అంటున్నారని అపహాస్యం చేశారు. ఒక్క ఎకరా కూడా భూసర్వే చేయలేదన్న ఆమె, పైగా మొత్తం రెవెన్యూ యంత్రాంగాన్ని సర్వే లకే వాడుతున్నారని విమర్శించారు. ఎకరాకు ప్రతి రైతులకు పంట సహాయం కింద నాలుగువేలిచ్చే పథకాన్ని కేవలం ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి తీసుకొచ్చారని ఆరోపించారు. నాలుగు వేలు ఇచ్చినంత మాత్రాన రైతులు టీఆర్ఎస్ పక్షాన ఉంటారనుకుంటే అంతకంటే పొరపాటు మరొకటిఉండదన్నారు. నాలుగేళ్లలో ఒక్క కొత్త ప్రాజెక్టు తీసుకొచ్చారా? అని ప్రశ్నించిన డీకే అరుణ, ఒక్క ఎకరాకు అదనంగా నీళ్ళు అందించారా? అంటూ నిలదీశారు. కేవలం ఉన్నవాటి పేర్లు మార్చి, ప్రాజెక్టుల ఖర్చు పెంచారని విమర్శించారు. గత నాలుగేళ్లలో ఏ ఒక్క విద్యుత్ ప్రాజెక్టు అయినా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిందా? అని ప్రశ్నించిన ఆమె, ఒక్క యూనిట్ విద్యుత్ ఉత్పత్తి చేశారా? అంటూ నిలదీశారు. విద్యుత్పుత్తి ప్రాజెక్టులు నిర్మించకుండానే, 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా ఎలా సాధ్యమైందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రజలికిచ్చిన హామీ నెరవేర్చకుండానే, ఇప్పుడు కొత్త హమిలిస్తున్నారని డీకే అరుణ ఎద్దేవా చేశారు. గత ముఖ్యమంత్రులకు భిన్నంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహారశైలి ఉన్నదంటూ విమర్శించారు. సామాన్య ప్రజలను, రైతులను కలిసేందుకు కెసిఆర్ సుతారం ఇష్టపడడం లేదని మండిపడ్డారు. సీఎం మాత్రం ఇతరులను ప్రశ్నించొచ్చు కానీ ఎవరు కూడా ఆయన్ని ప్రశ్నించొద్దన్నట్లుగా రాష్ట్రంలో అప్రజాస్వామిక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. టీఆర్ఎస్, బీజేపీ దొందూ, దొందేనంటూ డీకే అరుణ ఎద్దేవా చేశారు.

పాడిపంటలు, పరిశ్రమలతో ధనిక జిల్లాగా పెద్దపల్లి

- ఇక్కడ గోదావరినది నిత్యం జలకళను సంతరించుకోబోతోంది
- పట్టువదలని విక్రమార్కుడు రామగుండం ఎమ్మెల్యే సత్తన్న
- మూడు లిఫ్టులతో 22 వేల ఎకరాలకు సాగునీరు
- రామగుండం ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసిన సిఎం కేసీఆర్



గోదావరిఖని, మేజర్‌న్యూస్: పాడిపంటలు, పరిశ్రమలతో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే ధనిక జిల్లాగా ఆవిర్భవించబోతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లాకు వచ్చిన ఆయన రామగుండం నియోజక వర్గంలోని అంతర్గాం మండలం ముర్‌మూర్ గ్రామంలో రూ.80 కోట్లతో నిర్మించనున్న రామగుండం ఎత్తిపోతల పథకానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ముందుగా సిఎంకు ఎత్తిపోతల పథకానికి సంబందించిన లిఫ్టుల నిర్మాణం పై ఇరిగేషన్ అధికారులు మ్యాప్‌ల ద్వారా వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ మాట్లాడుతూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం అనంతరం రామగుండం ప్రాంత రైతులకు సంబందించిన చివరి ఆయకట్టు భూములకు సాగు నీరు అందడం లేదనే విషయాన్ని ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ పదే పదే తన దృష్టికి తీసుకవచ్చేవారని, ఒక దశలో విసుగుకున్న సందర్భాలు సైతం ఉన్నాయని అన్నారు. ఆర్టీసీ చైర్మన్ పదవి ఇచ్చాక మొదటి సారిగా తనను కలిసేందుకు వచ్చిన సత్తన్న ఆ సమయంలో కూడ ఎత్తిపోత పథకం పై మాట్లాడి, చివరికి పట్టువదలని విక్రమార్కుడిలా సాధించుకోవడం ఇక్కడి రైతుల అదృష్టం అని అన్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా అంతర్గాం వద్ద 27 ఎల్ లిఫ్టు, వేంనూర్ వద్ద 17 ఎల్ లిఫ్టుతో పాటు బండలవాగు వద్ద మరొక లిఫ్టు కు కూడ ఎమ్మెల్యే పట్టుబడడంతో దానికి కూడ ఒప్పుకుంటున్నట్లు సిఎం ప్రకటించారు. మూడు లిఫ్టుల ద్వారా రామగుండం గ్రామీణ ప్రాంతంలోని 22 వేల ఎకరాలకు రెండు పంటలకు సాగు నీరు అందుతుందని, ఎఫ్‌సిఐ పునరుద్ధరణ, ఎన్టీపీసీలో 4 వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ల ఏర్పాటుతో పెద్దపల్లి జిల్లా పాడిపంటలు, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ధనిక జిల్లాగా ఆవిర్భవించబోతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఇక్కడ గోదావరినది 200 కిలోమీటర్ల మేరకు 65 టిఎంసిల నీటితో యేడాదిలో 365 రోజులు నిత్యం జలకళను సంతరించుకోబోతుందని, దీని ద్వారా గోదావరి పరివాహక ప్రాంతాలు అన్ని కూడ అభివృద్ధి చెందుతాయని సిఎం వివరించారు. రామగుండం ఎత్తిపోతల పథకంను నాలుగునెలల్లో పూర్తి చేయాలని, ఇందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా మంత్రి ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు కె.కేశవరావు, ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ జి.వివేకానంద, కరీంనగర్ జెడ్‌పి చైర్మన్ తుల ఉమ, ఈద శంకర్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, పోలీస్ హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, రాకేష్, ఎంపి బాల్క సుమన్, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, నగర మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, కలెక్టర్ శ్రీదేవసేన, పోలీస్ కమీషనర్ విక్రమ్‌జీత్‌దుగ్గల్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, కోరుకంటి చందర్ తదితరులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



హైదరాబాద్‌ను క్రైమ్ ఫ్రీ సిటీగా మార్చడమే లక్ష్యం: డీజీపీ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః భాగ్యనగరాన్ని క్రైమ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యమని డీజీపీ మహేందర్‌రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా షీ టీమ్ ఆధ్వర్యంలో 2, 5, 10 రన్‌లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. మార్చి 4న పీపుల్స్ ప్లాజా నుంచి రన్ ప్రారంభమవుతుందన్నారు. ఈ రన్‌లో 7 వేల మంది పాల్గొంటారని చెప్పారు. ముఖ్య అతిథులుగా బ్యాడ్మింటన్ పీవీ సింధు, సినీ హీరో అర్జున్‌రెడ్డి ఫేమ్ విజయ్ దేవరకొండ హాజరవుతారన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. రన్‌లో పాల్గొనే వారు ..లోని లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అలాగే 3, 4 తేదీల్లో రెండజుల పాటు పోలీస్ ఎక్స్ పో ఏర్పాటు చేస్తున్నామని, ఈ ఎక్స్ పోను హోంమంత్రి ప్రారంభిస్తారని డీజీపీ మహేందర్‌రెడ్డి తెలిపారు.

బంద్‌కు మద్దతువ్వండి

టీడీపీని కోరిన మందకృష్ణ మాదిగ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యానికి నిరసనగా మార్చి 13న తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు తెలుగుదేశం పార్టీ మద్దతుని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ కోరారు. గత కొన్నేళ్లుగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత ఇవ్వాలని కోరుతున్నా రాష్ట్ర ప్రభుత్వం, మరో పక్క కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా మార్చి 13న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు టీడీపీ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని మంగళవారంనాడు ఎన్టీఆర్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణను కలిసి మద్దతు కోరారు.

టి.ఎస్.ఆర్టీసీకి మరోసారి ప్రతిష్ఠాత్మక అవార్డులు



- అవార్డులను స్వీకరించిన ఎం.డి. జి.వి.రమణారావు
- తన రికార్డును తానే తిరగరాసుకున్న టి.ఎస్.ఆర్టీసీ

హైదరాబాద్, సూర్య ప్రతినిధి: గతంలో పలుసార్లు అనేక అవార్డులను కైవసం చేసుకున్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరోమారు రెండు ప్రతిష్టాత్మక అవార్డులను తన రికార్డు ఖాతాలో జమచేసుకుంది. వాహనాల ఉత్పాదకత, ఇంధన పొదుపులో మరోమారు మెరుగైన స్థానంలో నిలిచి జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతుల్ని మరింత ఇనుమడింపజేసుకుంది. అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్స్ (ఏ.ఎస్.ఆర్. టి.యు) ప్రామాణికంగా ఎంపిక చేసే ప్రతిష్టాత్మక అవార్డులో భాగంగా వాహన ఉత్పాదకత, ఇంధన పొదుపు విభాగంలో టి.ఎస్.ఆర్.టి.సికి అవార్డులు వరించాయి. 2016-17లో వాహన ఉత్పాదకతలో 318.27 నుంచి 328.27 (కి.మీ/వేహికిల్/డే) మెరుగుదలను సాధించడమే కాక 7500 వాహన రవాణా సంస్థ కేటగిరిలో ఇంధన పొదువులో అత్యధికంగా 5.51 కె.ఎం.పి.ఎల్ సాధించినందుకు టి.ఎస్.ఆర్.టి.సికి ప్రతిష్టాత్మక అవార్డులు వరించాయి. గతంలో 5.46 నుంచి 5.50 కె.ఎం.పి.ఎల్‌తో అవార్డు దక్కించుకున్న టి.ఎస్. ఆర్.టి.సి ఈసారి 5.51 సాధించి తన రికార్డును తానే తిరగరాసు కుంది. న్యూఢిల్లీలో కన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో మంగళవారం జరిగిన ఎస్.ఆర్.టి.యు 62వ వార్షిక జనరల్ బాడీ సమావేశంలో అవార్డులను ప్రదానం చేశారు. ఈ ప్రదానోత్సవ కార్యక్రమంలో మోర్త్ కార్య దర్శి, ఐ.ఎస్.ఎస్ అధికారి యధువీర్ సింగ్ మాలిక్, మోర్త్ జాయింట్ సెక్రటరీ, ఐ.ఆర్.ఎస్ అధికారి అభయ్ దామ్‌లే చేతుల మీదుగా టి.ఎస్.ఆర్.టి.సి మేనేజింగ్ డైరెక్టర్ జి.వి.రమణారావు అవార్డులను స్వీకరించారు. అవార్డుల ప్రధానోత్సవంలో ఎ.పి.ఎస్.ఆర్టీసీ వి.సి అండ్ ఎం.డి. మాలకొండయ్య కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.డి జి.వి. రమణారావు మాట్లాడుతూ మెరుగైన ఇంధన పొదుపు సాధించడం ద్వారా సంస్థకు ఆదాయం సమకూరిందని పేర్కొంటూ హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఉత్పాదకత, రోడ్డు భద్రత, ఇంధన సంరక్షణ వంటి విభాగాలలో పలుమార్లు అనేక అవార్డులు సాధించిన ఘనత సంస్థకు ఉందని చెబుతూ ఈ క్రమంలో మరోసారి ఈ అవార్డులు టి.ఎస్. ఆర్.టి.సి కైవసం చేసుకోవడం ఆనందదాయకమన్నారు. డ్రైవర్, కండక్టర్స్, మెకానిక్స్, శ్రామిక్స్, కోచ్ బిల్డర్స్ తదితర గ్యారేజీ సిబ్బంది తోపాటు సూపర్‌వైజర్స్ నుంచి అధికారుల వరకు సమిష్టి కృషితోనే టి.ఎస్. ఆర్.టి.సికి ఈ ఖ్యాతి లభించిందని పేర్కొ న్నారు. వాహన ఉత్పాదకత, ఇంధన పొదుపు లక్ష్య సాధనలో అందరి కృషి ఫలితమే ఈ విజయమని చెబుతూ కార్మికులందరికీ ఎండిశుభాభినందనలు తెలియజేశారు. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సి.ఎం.ఇ. వెంకటే శ్వర్లు కూడా ఉన్నారు.

ముగియనున్న కాంగ్రెస్ సభ్యత్వ నమోదు



విజయవాడ, సూర్య బ్యూరో : అఖిల భారత యువజన కాంగ్రెస్ పిలువు మేరకు చేపట్టిన యూత్ కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5.00 గంటలతో ముగియనుందని డిఆర్వో (జిల్లా ఎన్నికల అధికారి) ఆర్.కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన, రాజకీయాల పట్ల ఆసక్తి కలిగిన యువ కులకు యువజన కాంగ్రెస్ ఆహ్వానం పలుకుతుందన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను అఖిల భారత యువజన సంఘం వెబ్‌సైట్ ద్వారా అన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చునని అన్నారు.

ఎట్టకేలకు చిక్కాడు.. పరారైన ఆగంతకుడు

- మహిళతో పాటు కారును అపహరించుకుపోయిన ఆగంతకుడు
- అరుపులు కేకలతో తప్పించుకున్న మహిళ
- 26 రోజుల తరువాత సామర్లకోటలో దొరికిన ఆగంతకుడు



అన్నవరం (తూర్పుగోదావరి జిల్లా), మేజర్‌న్యూస్ : గత 26 రోజుల క్రితం తూర్పుగోదావరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరంలో కొండ దిగువన జరిగిన ఓ సంఘటన తీవ్ర కలకలం సృష్టించింది. పెళ్లి రోజు సందర్భంగా ఓ జంట సామర్లకోట నుంచి అన్నవరం సత్యదేవుని సన్నిధికి వచ్చి వ్రతమాచరించి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో తన స్నేహితుడు కారును తీసుకుని వెళుతుండగా సత్యదేవుని తొలిపావంచాల వద్ద ఉన్న స్టేట్ బ్యాంకు ఏటీఎం సెంటర్లో వాటర్‌బాటిల్ కొనేందుకు కారులోంచి భర్త దిగి వెళ్లగా అదే సమయంలో వారిని వెంటాడుతోన్న ఓ అగంతకుడు కారులో ఉన్న మహిళతోపాటు కారును అపహరించుకుపోయాడు. అదే విధంగా అపహ రించుకుపోయే సమయంలో మహిళవద్ద కొంచెం బంగారు ఆభరణాలు ఉండ దంతో మహిళను బెదిరించి వస్తువులను లాక్కునే సమయంలో కారును నెమ్మదిగా వెళ్లనీయడంతో మహిళ ధైర్యంగా కారులోంచి బయటపడింది. సంఘటన జరిగిన వెంటనే ఆమె అన్నవరం పోలీసు స్టేష న్లో ఫిర్యాదు చేయగా కేసుపై పోలీసులు దర్యా ప్తు చేశారు. సంఘట నకు కారణమైన అగంత కుడిని ప్రత్తిపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అద్దంకి శ్రీనువాసరావు ఆధ్వర్యంలో అన్నవరం ఎస్సై పార్దసారథి, ఇతర సిబ్బంది పట్టుకున్నారు. ఇందు కు సంబంధించిన వివరాలను సీఐ శ్రీనువాసరావు మంగళవారంనాడు అన్నవ రం పోలీసుస్టేషన్లో విలేఖర్ల సమావేశంలో వెల్లడించారు. సామర్లకోటకు చెందిన ఏనుగుల శిరీష తన భర్తతో కలిసి అన్నవరం సత్యదేవుని సన్నిధిలో వ్రతం చేయించుకుని అనంతరం వారి బంధువుల యొక్క ఏపీ05డీబీ1567 నెంబరు గల కారులో కొండదిగువన ఎస్‌బీఐ ఏటీఎం ఎదురుగా కారును ఆపి తన భర్త వాటర్‌బాటిల్ తీసుకురావడానికి వెళ్లే సమయం లో శిరీష కారులో కూర్చుని ఉండగా చెల్లూరి దుర్గాప్రసాద్ అనే వ్యక్తి తన ముఖానికి జేబు రుమాలు కట్టు కుని కారు డ్రైవర్ సీట్లో ఎక్కితీ సుకుని పోతూ జాతీయర హదారిలో బెండపూడి గ్రామస మీపంలో కారు నెమ్మదిగా నడుపుతూ శిరీష ఒంటిపైనున్న బంగారు వస్తువులను బలవంతంగా లాక్కునే సమయంలో అతని నుంచి బలవంతంగా వదిలించుకుని కారు దిగిపోయినట్లు వివరించారు. సంఘటనపై కేసు నమోదు చేశామని దర్యాప్తులో భాగంగా అగంతకుడు దుర్గాప్రసాద్ ను ఈనెల 27వ తేదీన సామర్లకోటలో అరెస్టు చేసి వివరా లు రాబట్టగా తను కాకినాడలోని డైరీఫా రం సెంటర్లో రాజీవ్ గృహకల్పలో నివాసముంటున్నట్లు చెప్పాడన్నారు. తను దొంగిలించిన కారును జాతీయరహదారి పక్కన గల వజ్రకూటంలో దాచి ఉంచి విడిభాగాలుగా అమ్మేందుకు వ్యూహం పన్నాడన్నారు. నిందితుడి నుంచి కారుతో పాటు రూ. 500 లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటనపై మరిన్ని అనుమానాలు? : కాకినాడ డైరీఫారం సెంటర్‌లోని రాజీవ్‌గృహకల్పకు చెందిన దుర్గాప్రసాద్(26)కు, సామర్లకోటకు చెందిన ఏనుగుల శిరీషకు అసలు సంబంధమేంటి?శిరీష భర్తకు దుర్గాప్రసాద్‌కు ఏమైనా పాతగొడవలు ఉన్నాయా? అన్న అనుమానాలు రేకెత్తుతు న్నాయి. ఈనెల 1న సామర్లకోట నుంచి అన్నవరం బయలుదేరి వెళ్తున్నారన్న సంగతి ముందు గానే దుర్గా ప్రసాద్‌కు తెలుసా?సామర్లకోట నుంచి అన్నవరం వరకు వారిని వెంబడిస్తూనే వచ్చాడా? అన్నవరంలో శిరీష భర్త కారు దిగగానే శిరీషతో పాటు కారును అపహరించుకు పోయి కొంత దూరం వెళ్లాక శిరీషను వదిలివేయడం ఆ తరువాత శిరీష పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేయడం దర్యాప్తు లో భాగంగా వెతుకుతున్న పోలీసులకు నిందితుడు దుర్గా ప్రసాద్ సామర్లకోటలోనే దొరకడం.. ఈ సంఘటనలపై పలు అనుమానాలు కలుగుతున్నాయి. వీటిపై సీఐ,ఎస్ఐ లు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాల్సి వుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


హోదా సాధన కోసం పార్లమెంట్ ముట్టడి : పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి



నరసాపురం,మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి అన్నారు. నాలుగేళ్ళుగా అంధ్రప్రదేశ్ కు హోదా ఇవ్వాలని వివిధ రూపాలలో ఆందోళన చేస్తున్నామని , చివరి అస్త్రంగా మార్చి 8 వ తేదిన పార్లమెంటు ముట్టడికి సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మంగళవారం నరసాపురంలో జరిగిన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్ని మాట్లాడారు. ఈ సందర్భముగా జరిగిన సభకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ , పిసిసి కార్యదర్శి వర్ధనపు పురుషోత్తమ వర ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సభలో రఘువీరా రెడ్డి మాట్లాడుతూ విభజన చట్టం ద్వారా ఆంధ్రప్రదేశ్ కు కావాల్సిన అన్ని అంశాలను పొందు పరచామని, నాలుగేళ్లుగా ఇదిగో , అదిగో అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నామని అన్నారు. పోలవరం , అమరావతి, లోటు బడ్జెటు తదితర అంశాలన్నింటినీ కాంగ్రెస్ పార్టీ చర్చించి డిల్లీలో సమకూర్తిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ను అట్టడుగు స్థానంలో నెట్టాయ న్నారు. అందుకే ఆంధ్రుల తరపున కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాటం చేస్తుందని రఘువీరారెడ్డి అన్నారు. వివిధ రూపాల్లో ఆందోళన కొనసాగిస్తూ మార్చి 8 వ తేదిన కలసి వచ్చే రాజకీయ పార్టీల అన్నింటితోనూ పార్లమెంటు ముట్టడి చేస్తామని అన్నారు.మాజీ మంత్రులు జెడి శీలం, పల్లంరాజు, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజులు మాట్లాడుతూ తెలుగుదేశం , బిజెపి ప్రభుత్వాలు నాలుగేళ్ళు గడిచి పోయినా ఆంధ్రులను ఇంకా మోసం చేయాలనే చేస్తున్నాయని ఇక వారి ఆటలు సాగనీయబోమన్నారు. ఏడాది పాటు నిరంతరం పోరాటం చేస్తూ హోదా ఇవ్వకపోతే అధికారం లోకి వచ్చిన వెంటనే రాహు ల్ గాంధీ హోదాపై తొలి సంతకం చేస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్‌ల ముఖ్యమంత్రికి ఏడాదిన్నర పాటు ప్రధాన మంత్రి ఇంటర్వ్యూ ఇవ్వడం లేదంటే తెలుగుదేశం పార్టీ దుస్థితి ఏమిటో అర్ధమవుతుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీతో పాటు మరో 14 పార్టీలు కలసి వస్తున్నాయని, ఆంధ్రుల ఆత్మ గౌరవం కోసం ఉమ్మడి పోరాటం కొనసాగిస్తామన్నారు. దేశ స్వాతంత్రం కోసం ఎన్నో వేల మంది ప్రాణ త్యాగాలు చేసిన కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలును స్ఫూర్తిగా తీసుకుని హోదా కోసం ఉధ్యమిస్తామన్నారు. నరసాపురం పాలకొల్లు, బీమవరం తదిర ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరు కాగా రఘువీరారెడ్డి నాయకత్వం లో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తొలుత స్థానిక నీటి పారుదల శాఖ అతిధి గృహం నుండి సభ ప్రాంగణం వర కు ద్విచక్ర వహానాలు పై భారీ ర్యాలీ నిర్వహించారు.

సభ అనంతరం సబ్ కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీకి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజే సారు. ఉభ య గోదావరి జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఫీ యుల్లాబేగ్, పంతం నానా జీ, కేంద్ర మాజీ మంత్రులుతో పాటు మాజీ ఎమ్ఎల్‌సి కంబాల గంగాభవానీఇ, గిడుగు రుద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అహ్మద్ జహాబేగ్, నాయకులు గంగా గౌతమ్, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురున్నాధరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పొన్నమండ మురళి, దేవిరెడ్డి దర్మారావు, కానూరి బుజ్జి, కంచర్ల బన్నీ, కె. కిరణ్, కాకర్ల ప్రసాద్ , నారిన యుగంధర్, జాన్, దానం కర్ణ తదితరు లు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ చైర్మన్ ఎంపికకు ఎస్సీ సంఘాల సమావేశం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః డా. బాబూ జగజ్జీవన్ రాం, డా. అంబేద్కర్ జయంతి ఉత్సవకమిటీ చైర్మెన్ ఎంపిక కై ఉన్నతాధికారులు ఎస్.సి. సంక్షేమసంఘాల నుండి దరఖాస్తులు సేకరించుటకై కొత్తపేటలోని డా.బాబూ జగజ్జీవన్ రాం భవన్ లో వివిధ ఎస్.సి. సంఘాలతో సమావేశమయ్యారు. మంగళవారం రోజున ఎస్‌సి అభివృద్ధి శాఖ సంచాలకులు పి.కరుణాకర్ మరియు తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఉత్సవ కమిటీ సన్నాహకసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నమోదైన సంఘాల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలన కోసం ప్రభుత్వానికిపంపిస్తామని తెలిపారు. ఎస్.సి.ల అభివృద్ధి కోసం ప్రభుత్వంచేపడుతున్న వివిధ పథకాలను వివరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాబోయే సంవత్సరానికిబడ్జెటులో ఎస్.సి. సంక్షేమానికి ఎక్కువ నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి కోరామని చెప్పారు. తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్.సి.రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలలోని ఫలితాలు 80 శాతంసా, దించామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్.సి. కార్పోరేషన్ జనరల్ మేనేజర్ బి. ఆనంద్ కుమార్, ఎస్.సి. అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు అచ్యుతానంద గుప్త, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ డి.ఎస్.డి.శ్రీమతి బి. విద్య, వివిధ ఎస్.సి. సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికలపై నిజామాబాద్ జిల్లా 'వారసులు' గురి

- అధికార, విపక్షమన్న తేడా లేనే లేదు
- రానున్నా ఎన్నికల్లో పోటీకి వారసుల ఆసక్తి
- తండ్రుల సహకారంతో పోటీ సై అంటున్న కుమారులు
- రాజకీయాల్లో డీఎస్, పోచారం, షబ్బీర్, బాజిరెడ్డి తనయులు





హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రానున్నా ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లా రాజకీయాల్లోకి వారసులు ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలన్న తేడా లేకుండా, జిల్లాకు చెందిన సీనియర్ నేతలంతా, తమ వారసులను రానున్న ఎన్నికల్లో రంగంలోకి దించాలని భావిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని పలువురు సీనియర్ నేతలు వయోభారంతో ఇబ్బందులు పడుతుండడంతో, పార్టీ నాయకత్వాన్ని ఒప్పించి తమ రాజకీయ వారసులకు టికెట్లిప్పించుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ప్రత్యేకత స్థానం ఉంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఈ జిల్లాకు చెందిన నాయకులు కీలక పాత్ర పోషిస్తూ ఉంటారు. ఆనాటి అర్గుల్ రాజారాం నుంచి నేటి మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి వరకూ మంత్రి వర్గంలో కీలకభూమిక పోషించారు. సంతోష్‌రెడ్డి, ఏలేటి మహీపాల్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, డి.శ్రీనివాస్, మండవ వెంకటేశ్వరరావు, షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కేశ్‌పల్లి గంగారెడ్డి, మధు యాష్కి, కవిత ఇలా చెప్పుకుంటే పోతే చాలామంది నిజామాబాద్ నేతలు రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో చక్కటి గుర్తింపు పొందారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన నేతలు పలువురు ప్రస్తుతం వయోభారంతో ఇబ్బందులు పడుతుండడం వల్ల, 2019 ఎన్నికల్లో తమ వారసులను బరిలోకి దించాలని నిర్ణయించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పీసీసీ అధ్యక్షుడిగాను, మంత్రిగాను పని చేసి ప్రస్తుతం ఎంపీగా కొనసాగుతున్న డి.శ్రీనివాస్ తనయులు సంజయ్, అర్వింద్‌లు చట్టసభలకు అడుగు పెట్టాలని ఉవ్విళ్లురుతున్నారు. సంజయ్ ఇప్పటికే నగరపాలక సంస్థ మేయర్‌గా కూడా పనిచేశారు. డీఎస్ చిన్న కుమారుడు ఏకంగా తన తండ్రి కొనసాగుతున్న పార్టీని కాదని బీజేపీలో చేరారు. నిజామాబాద్ లోకసభ స్థానం నుంచి రానున్నా ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేయాలని భావిస్తున్నారు. సంజయ్ టీఆర్ఎస్ తరుపున పోటీ చేయాలని చూస్తున్నారు. మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కుమారులు సైతం రానున్నా ఎన్నికల్లో పోటీకి సై అంటున్నట్లు తెలుస్తోంది. పోచారం చిన్న కుమారుడు భాస్కర్ ఇప్పటికే రాజకీయాల్లో కొనసాగుతుండగా, అటు పెద్ద కుమారుడు సురేందర్‌రెడ్డి కూడా రాజకీయాలపై ఆసక్తితో ఉన్నారు. తండ్రి పోచారం శ్రీనివాసరెడ్డి,క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతున్నప్పుడే ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకుని చట్టసభలకు వెళ్ళాలన్న భావనలో ఈ ఇద్దరు అన్నదమ్ములూ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్‌లో సీనియర్ నేత మండలి ప్రతి పక్ష నాయకుడు షబ్బీర్ అలీ తన కుమారుడు ఇలియాస్‌ను రాజకీయ వారసుడిగా బరిలోకి దించాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇలియాస్ కూడా యూత్ కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తన కుమారుడు ఇలియాస్‌ను గత ఎన్నికల్లోనే కామారెడ్డి నుంచి పోటీలో నిలిపేందుకు ప్రయత్నించినా, చివరి నిమిషంలో ఎడ్లరాజిరెడ్డికి పార్టీ నాయకత్వం అవకాశం కల్పించింది. ఈసారి పార్టీ అధిష్ఠానం యువతకే పెద్దపీట వేస్తామని ప్రకటించడంతో తన వారసున్ని కామారెడ్డి నుంచి లేకపోతే ఎల్లారెడ్డి నుంచి బరిలోకి దింపేందుకు షబ్బీర్‌అలీ ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ వర్గాలంటున్నాయి.

టీఆర్ఎస్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కూడా తన కుమారుడు జగన్‌ను రాజకీయ వారసుడిగా ఎన్నికల్లో నిలిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్న జగన్, రానున్నా ఎన్నికల్లో పోటీకీ ఆసక్తి చూపుతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీలోని పలు విభాగాల నాయకులను సమన్వయం చేసుకుంటున్న జగన్, తండ్రికి రాజకీయాల్లో చేదోడువాదోడుగా ఉంటూ తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు.

ఖమ్మంలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ప్రారంభం



(ఖమ్మం-సూర్యబ్యూరో) : ఖమ్మంలో పాస్‌ఫోర్టు సేవా కేంద్రాన్ని పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఖమ్మం హెడ్‌పోస్టు ఆఫీస్‌లో దీని కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదరుచూస్తున్న ఈ కేంద్ర ఏర్పాటు చేయటంపై ఖమ్మం, చుట్టుపక్క జిల్లాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లా వాసులు గతంలో పాసుఫోర్టు కావాలంటే విజయవాడ, హైద్రాబాద్‌లాంటి సూదర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఖమ్మం ఎంపి పొంగులేటి చొరవతో ఖమ్మంలో పాస్ ఫోర్టు కేంద్ర ఏర్పడటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పాస్‌పోర్టు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ఖమ్మం, ఆశ్వారావుపేట ఎమ్మెల్యేలు అజయ్ కుమార్ ఖమ్మం నగర మేయర్ పాపాలాల్ రిజినల్ పాస్‌పోర్టు అధికారి విష్ణువర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ విధానం అమలు

సీఎం డాష్‌బోర్డుతో ఆన్‌లైన్‌లోనూ అనుసంధానం

విజయవాడ, సూర్యబ్యూరో: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 2018 మార్చి 31లోగా ఆధార్ ఆధారిత బయో మెట్రిక్ హాజరు తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే పలు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, గ్రామస్థాయి వరకు ఉన్న అన్ని కార్యాలయాల్లో అత్యంత ప్రాధాన్యతతో బయో మెట్రిక్ పరికరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉద్యోగుల హాజరు వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు ముఖ్యమంత్రి డాష్ బోర్డ్‌తో ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయడం జరిగింది. ఇందువల్ల ఉద్యోగుల్లో జవాబుదారీ తనం పెరుగుతుందని ఉన్నత స్థాయి అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ రెగ్యు లర్, పొరుగు సేవలు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఇతర విభాగాల్లో పనిచేసే ఉద్యోగుల వాస్తవ వివరాలు పొందగలిగే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా సమయపాలనతో ఉద్యోగుల హాజరు తప్పనిసరి చేయడానికి ఈ విధానం ఎంతో మేలు చేస్తుంది అన డంలో ఏ మాత్రం సందేహం లేదు. ఈ విధానాన్ని తదుపరి క్రమంలో జీతాలకు ట్రెజరీతో అను సంధానం చేసి ఆన్‌లైన్ మోనిటరింగ్ ద్వారా జీతభత్యాలు చెల్లింపు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులు ఉదయం 10:30లోగా, సాయంత్రం 5 గంటల వరకు హాజరు వేయాల్సి ఉంటుం ది. ఇప్పటికే ఈ విధానాన్ని అమరావతిలోని వెగలవూడి సచివాలయంతోపాటు విజయవాడ లోని రాష్ట్ర సమాచార శాఖ కేంద్రం సహా చాలావరకు ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యా లయాల్లో బయోమెట్రిక్ మెషీన్లను అందు బాటులో ఉంచారు. అనధికారికంగా జరిగే చెల్లింపు లకు అడ్డుకట్ట వేయకుండా చర్యలు చేపట్టడం జరుగుతుంది.



లక్ష్యంతో పనులు పూర్తి చేయాలి

- పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్స్, సర్వీసులకు సంబంధించి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం
- 70 ఏళ్ల నుంచి రైతువారీ పట్టాలు లేకుండా ఉన్నాం
- ఉప ముఖ్యమంత్రి కె.ఇ. కృష్ణమూర్తి

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారానికి ఒక లక్ష్యం పెట్టుకుని సకాలంలో పూర్తిచేసేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటే సత్ఫలితాలు వస్తాయని ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి కె.ఈ కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం స్థానిక ఇరిగేషన్ కాంపౌండ్ల కార్యాలయంలో రెవెన్యూ మరియు సర్వే శాఖల రెండు రోజుల వర్క్‌షాప్‌లో భాగంగా ఏర్పాటు చేసిన జాయింట్ కలెక్టర్ల సమీక్షా సమావేశంలో తొలిరోజు ముఖ్య అతిథిగా ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి కె.ఈ కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి ఉదయం సర్వేయర్లతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు సాయంత్రం జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా కార్యక్రమంలో పాలొనడం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి కె.ఈ. కృష్ణమూర్తి మాట్లాడుతూ ల్యాండ్ రికార్డ్స్ డిజిటలైజేషన్‌లో భాగంగా రాబోయే 3 సంవత్సరాలో 870 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టేందుక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వేయర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి తగిన న్యాయం జరిగేలా చర్యలు చేపడతామన్నారు. డి.జి.పి.యస్, ఈ.టి.ఎస్ మెషీన్‌లు తీసుకువెళ్లడంలో గల ఇబ్బందులను తొలగించేందుకు తగినచర్యలు చేపడుతున్నామన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్స్, సర్వీసులకు సంబంధించి ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, ఎఫ్.ఎం.బి డిజిటలైజేషన్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 48 లక్షల ఎఫ్.ఎం.బి లు ఉండగా అందులో 40 లక్షల డిజిటలైజేషన్ పూర్తిచేశామన్నారు. సామర్లకోటలోని సర్వే ఆకాడమీని రెవెన్యూ సర్వే అకాడమీగా మార్చామని, ఇందులో ఉద్యోగుల నైపు ణ్యం పెంచేందుకు శిక్షణ అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 సర్వేచైన్ గ్రామాలున్నాయని ఇందులో 8 గ్రామాల సర్వే పూర్తిచేశామన్నారు. సర్వే యర్ లు లేవనెత్తిన అన్ని సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి ఇళ్లు నిర్మించుకొన్న వారి స్థలాల క్రమబద్ధీకరణకు మార్చి 15న మంత్రుల ఆధ్వర్యంలో బృందం బేటీ జరుగుతుందని, అందులో విధి విధానాలపై చర్చించడం జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో ఇళ్ళ స్థలాల ఆక్రమణలకు పట్టాలు ఇవ్వడం జరిగిందని అలాగే కృష్ణా జిల్లాలో ఆక్రమణల ఇళ్ళ స్థలాల క్రమబద్ధీకరణ విషయం మంత్రుల బృందం పరిధిలో ఉందని త్వరలోనే పరిష్కరించటం జరుగుతుందన్నారు. చుక్కల భూమి క్రమబద్ధీకరణకు సంబంధించి ఎన్ని పరిష్కరించారో తెలియజేయాలని జాయింట్ కలెక్టర్లను ఉప ముఖ్యమంత్రి కోరారు. క్రింది స్థాయి సిబ్బంది నిబంధనలు సరిగ్గా పట్టించుకోకపోవడం వల్ల రెవెన్యూ శాఖకు కొంత ఇబ్బందులు వస్తున్నాయని వాటిని పైఅధికారులు సరిచేయాల్సి ఉందన్నారు. రెవెన్యూ వ్యవస్థలో దశాబ్దాల కాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజల నుంచి మా దగ్గరకు వచ్చిన ఆర్జీలను అధికారులకు పంపించడం జరుగుతుందని అవి పరిష్కారమయ్యాయో లేదో తెలిపే లింక్ ఏర్పాటు చేసి సరైన చర్యలు తీసుకుని తెలియజేయాలన్నారు. 22ఏ లిస్ట్ నుంచి ఆభ్యంతరం లేని భూములను తొలగించమని ఆదేశాలు ఇచ్చామని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు ఎన్ని ఉన్నాయో దానికి సంబంధించి వివరాలు అందించా లన్నారు.



జిల్లాలలో తాశీల్దార్, ఆర్డీవోల భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని, వాటికి ప్రతిపాదనలు పంపితే రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఆఫీసు లన్నీ ప్రజలకు అనుకూలంగా ఒకే ప్రాంగణంలో ఉండేలాగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడున్న జాయింట్ కలెక్టర్లు రాబోయే కాలంలో కలెక్టర్లుగా పదోన్నతి పొందే అవకాశం ఉందని అందుకే బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. రైతుల ల్డింగ్స్‌ని సబ్‌డివిజన్ చేస్తామని, అదే విధంగా డిజిటిలైజేషన్ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా కృష్ణాజిల్లా జగ్గయ్యపేట పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామంలో భూములను సర్వే చేసి అన్‌లైన్‌లో పెడుతున్నామన్నారు. ఇది రెవెన్యూ శాఖలో కీలకమైన మార్పు గా చెప్పవచ్చని మూడు నెలల నుంచి పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసి తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఇవి అమలులోకి తెస్తామన్నారు. త్వరలోనే 289 మంది డిప్యూటి సర్వేయర్లు సర్వే శాఖ ఉద్యోగాలలో జాయిన్ అవుతారని, దీంతో సర్వే శాఖ పటిష్టంగా తయారవుతుందన్నారు. లైసెన్స్డ సర్వేయర్స్‌ని త్వరలో అసిస్టెంట్ సర్వేయర్స్‌గా నియమించి కొంత ఫిక్స్‌డ్ ఎమౌంట్‌ని వారికి అందించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ శాఖ స్పెషల్ ముఖ్య కార్యదర్శి మన్‌మ్మోహన్ సింగ్ మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా ఉన్న రెవెన్యూ శాఖ ఇపడు లేదని ఎందుకంటే రెవెన్యూ శాఖలో నూతన సాంకేతిక విధానాలు అమలు చేయడం వల్లనే సాధ్యమైం దన్నారు. అన్‌లైన్, మ్యూటేషన్, టైటిల్ డీడ్, పంట రుణాలకు రుణ సౌకర్యం తదితరమైనవి రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇళ్ల స్థలాలకు ప్రభుత్వ భూమిని 1,75,000 పేదవారికి అందించడం జరిగిందని, 56వేల ఆక్రమణలను క్రమబద్దీకరించామని తెలిపారు. విజయవాడ, మచిలీపట్నంలలో ఉన్న ఇళ్ల స్థలాల ఆక్రమణలకు త్వరలోనే మంత్రుల బృందం మార్చి 15న సమావేశం నిర్వహించి విధి విధానాలు ఖరారు చేసి 40 వేల ఆక్రమణలను క్రమబద్దీకరించ నున్నా మన్నారు. విజయవాడలో ఉన్న ఇళ్ల స్థలాల ఆక్రమణలకు ఎలా అనుమతులు ఇవ్వాలో ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. విశాఖపట్నంలో 50 వేల మంది ప్రజలకు ఇళ్ల స్థలాలు క్రమబద్దీకరించి ఇవ్వడం జరిగిందన్నారు. రెవెన్యూ మరియు సర్వే శాఖల రెండు రోజుల వర్క్‌షాప్‌లో భాగంగా ఏర్పాటు చేసిన జాయింట్ కలెక్టర్ల సమీక్షా సమావేశంలో తొలిరోజు రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి అనిల్ చంద్రపునీత, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ ఐ.జి సాంబశివరావు, 13 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, సర్వేయర్లు, రెవెన్యూ మరియు సర్వే శాఖ సిబ్బంది తదితరులు మొదటి రోజు వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.

కె.ఇ. వ్యాఖ్యలు శోచనీయం

ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం

వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : మంగళవారం జలవనరుల శాఖ కార్యాలయంలో జరిగిన ఏపీ రాష్ట్ర రెవెన్యూ మరియు సర్వే శాఖల సదస్సులో సభను ఉద్దే శించి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు రెవెన్యూ శాఖ మంత్రి ప్రసంగిస్తూ సర్వే ఉద్యోగులు త్వరితగతిన ఆర్జీలను పరిష్కరించడం లేదని, సర్వే శాఖలో అవినీతి పెరిగిపోయిందని, దాని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్యానించారన్నారు. పై వ్యాఖ్యలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వే ఉద్యోగులు తీవ్ర మనోవ్యధకు గురిచేసిందని, కావున వారి వ్యాఖ్యలను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం ఆధ్యక్షులు ఆర్ చిరంజీవిరావు, ప్రధాన కార్యదర్శి రౌతు రామకృష్ణ ఒక ప్రకటనలో నిరసన తెలియజేశారు. అనంతరం వారు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సమావేశమై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం ఆధ్యక్షులు ఆర్ చిరంజీవిరావు, ప్రధాన కార్యదర్శి రౌతు రామకృష్ణలు మాట్లాడుతూ మండలానికి ఒక సర్వే యర్ మాత్రమే ఉండటం భూసమస్యలకు సంబం ధించి ఆర్జీలు ఎక్కువగా రావడంతో ఉన్న ఒక్క సర్వేయరు నిర్దిష్ట వ్యవధిలో వాటిని పరిష్కరించ లేకపోతున్నాడన్నారు. మండలంలో ఉన్న సర్వే యర్లకు ఎఫ్‌లైన్ సమస్యలే కాకుండా ప్రతి నిత్యం భూసేకరణ, ఇంటి నివేశాలు, భూబదలాయింపు, కోర్టు కమీషన్, అధికారుల తనిఖీలు వంటి పనులు చేయడం ద్వారా నిర్దిష్ట కాలంలో ఆర్జీలను పరిష్కరిం చలేక పోతున్నారన్నారు. ఇది మాకే కాక ప్రతి మండల సర్వేయరు వారంలో 3 లేదా 4 రోజులు కేవలం ఎఫ్.ఎం.బి డిజిటలై జేషన్‌కు పనిచేయవలసి ఉన్నదన్నారు. రాష్ట్రంలో 3,500 సర్వేయర్లు కావాల్సి ఉండగా కేవలం 600 మంది సర్వేయర్లు మాత్రమే అందుబాటులో ఉండటం వారిపై తీవ్రమైన పని భారానికి నిదర్శనమన్నారు. సర్వే శాఖని ఆధునీ కరించడం అనే వంకలో సర్వే సమస్యల పరిష్కార కాలవ్యవధిని 90 రోజుల నుంచి 60 రోజులకు, తరువాత 60 రోజుల నుంచి 30 రోజులకు కుదించ టం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సి.జి.జి ప్రతిపాదించిన సి.ఆర్గనైజేషన్‌ను వెంటనే అమలు పరచి సర్వే శాఖను పటిష్టపరిస్తే సర్వే సమస్యలన్నీ ప్రభు త్వం ఆశించి విధంగా త్వరితగతిన పరిష్కరించబడి రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. భూసమస్యల కాలపరిమితిని 30 రోజుల నుంచి 60 రోజులకు పొడి గించాలని ప్రధాన కార్యదర్శి రౌతు రామ కృష్ణ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.



విశాఖ మెట్రోకు ముందడుగు

ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ



అమరావతి, సూర్య ప్రతినిధి : విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు ముందడుగు పడింది. విశాఖ మెట్రో ప్రాజెక్ట్ కోసం అమరావతి మెట్రో కార్పొ రేషన్ బిడ్లు తెరిచింది. పీపీపీ పద్ధతిలో ఐదు జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని మంత్రి నారాయణ తెలిపారు. అదానీ ఎంట్ర ప్రైజస్, షాపూర్‌జీ పల్లోంజీ, టాటా రియాలిటీ, ఎస్సెల్ ఇన్‌ఫ్రా, ఐఎల్ అండ్ ఎఫ్ ఎస్ రైల్ లిమిటెడ్ సంస్థల ఆసక్తి చూపిస్తున్నాయన్నారు. అర్హులైనవారిని ప్రతిపాదనలు పంపమని ఆహ్వానిస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

హోదా ఇవ్వకపోతే బీజేపీని ప్రజలు క్షమించరు

టీడీపీ ఎమ్మెల్సీ బాబూ రాజేంద్రప్రసాద్



విజయవాడ, సూర్య ప్రతినిధి : సీఎం చంద్రబాబు ఒక యూనివర్సిటీ అని, ఎంతో మందికి ఆయన రాజకీయ ఓనమాలు దిద్దారని టీడీపీ ఎమ్మెల్సీ బాబూ రాజేంద్రప్రసాద్ చెప్పుకొచ్చారు. వైసీపీ ఎంపీ విజయ సాయి రెడ్డికి రాష్ట్ర సమస్యలు కంటే కేసుల మాఫీపైనే శ్రద్ధ ఎక్కువని విమర్శించారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోతే లోక్‌సభ ఎంపీలంతా రాజీనామా చేస్తామంటుంటే.. విజయసాయిరెడ్డేమో కేసుల మాఫీ కోసం ఢిల్లీలో పైరవీలు చేస్తున్నారని విమర్శించారు. అందుకోసమే విజయసాయిరెడ్డి ఎప్పుడూ రాజీనామా ప్రస్తావనే తేవడంలేదని ఆరోపించారు. కేంద్రం.. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోతే మాత్రం బీజేపీని ప్రజలు క్షమించరని బాబూ రాజేందప్రసాద్ వ్యాఖ్యానించారు


ప్రశ్న పత్రాల సెట్ నంబరు విడుదల : మంత్రి గంటా



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ బోర్డు ఆఫ్ ఇంటర్ మీడియట్ పరీక్షలు నిర్వహించే పరీక్ష పత్రాల సెట్ నెంబరును రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాస రావు విడుదల చేయనున్నారు. స్థానిక గేట్ వే హోటలునందు బుధవారం ఉదయం (28.02.18) 5.30 నిముషాలకు మంత్రి పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాల సెట్ నెంబరును విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సెకండరీ బోర్డు ఆఫ్ ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి. ఉదయలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

388 జీవో ప్రకారం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు

116 రోజులపాటు జల సంరక్షణ పనులు
మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కృష్ణా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. సమావేశంలో పాల్గొన్న మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ, ఎ. కొండూరు మండలంలోని గిరిజన తండాల్లో కిడ్నీ సమస్యలు పునరావృాఎతం కాకుండా జిల్లా యంత్రాంగం ఈ జాగ్రత్తలు చేపట్టిం దని, మత్తు పదార్థాలు ఇష్టారాజ్యంగా సేవిం చడం ద్వారా కిడ్నీ వ్యాధులకు గురవుతున్నారని గుర్తించడం జరిగిందన్నారు. గ్రామాల్లో త్రాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసి ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండే విధంగా చర్యలు చేపడుతున్నట్లు గతంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. భూగర్భ జల స్థాయి పెంచే విధంగా ఉపగ్రహం సహాయంలో జలసంరక్షణ పెద్దఎత్తున చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. ఒక్కొక్క గ్రామానికి 20 లక్షల రూపాయలతో నీటి సంరక్షణ పనులు చేపడుతున్నామన్నారు. మైలవరం నియోజకవర్గం పరిధిలో 15 నుండి 30 లక్షల విలువైన ఇళ్ల పట్టాలను పదివేలమందికి అందిస్తున్నామన్నారు. అదే విధంగా జీవో నెంబర్ 388 ప్రకారం ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వానికి సంబంధించిన అభ్యంతరం లేని స్థలాలను ఆక్రమించుకొని ఇల్లు కట్టుకున్న వారికి పట్టాలు ఇచ్చే విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టాలు ఇప్పించే విధంగా పని చేయాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీలకు భూమి కొను గోలు చేసే అవకాశం ఉందన్నారు. ప్రతి జిల్లా స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని అధికా రులను ఉద్దేశించి మంత్రి దేవినేని ఉమ మాట్లాడారు.

ప్రత్యేకహోదా భిక్షకాదు ఆంధ్రుల హక్కు: సి.పి.ఐ., సి.పి.ఎం.

విజయవాడ, సూర్య బ్యూరో : ప్రత్యేకహోదా భిక్ష కాదు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సి.పి.ఐ, సి.పి.ఎం నగర కమిటీల ఆధ్వర్యాన మంగళవారం బందర్‌రోడ్ లోని రేడియోస్టేషన్ వద్ద వందలాది మంది కార్యకర్తలతో పికెటింగ్ జరిగింది. కార్యక్రమంలో కార్యకర్తలు ప్లేకార్డులు పట్టుకుని ప్రత్యేకహోదా ఇవ్వాల్సిందేనని, విభజన చట్టంలోని హామీలన్నీ అమలు చేయాల్సిందేనని నినదించారు. ఈ సందర్భంగా సి.పి.ఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఎ.పి.కి హోదా కల్పిస్తామని చెప్పిన ప్రధాని మోడీ మాటమార్చి పిడికెడు మట్టి, చెంబుడు నీళ్ళతో రాష్ట్ర ప్రజలను దగా చేశారని మండిపడ్డారు. కేంద్రంలో మోడీ దొంగాట ఆడుతుంటే రాష్ట్రంలో చంద్రబాబు దోబూచు లాడుతున్నారని దుయ్య బట్టారు. సి.ఎం చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని అఖిలపక్షంగా కేంద్రంపై పోరాడాలని డిమాండ్ చేశారు. విభజన హామీల చట్టంలో వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని, ఎ.పి.కి రైల్వేజోన్ ఇస్తామని ప్రకటించిన బి.జె.పి. ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్‌లో ఏఒక్క అంశాన్ని ప్రస్తావించకపోవడం దుర్మార్గమన్నారు. నవ్యాంధ్ర రాజ ధాని అమరావతి నిర్మాణానికి నయా పైసా రాల్చక పోవడాన్ని ఆక్షేపించారు. పలువురు నాయకులను, కార్య కర్తలను, మహిళలను అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు.



రాజమహేంద్రవరంలో ఏసీబీ కార్యాలయం ప్రారంభం



రాజమహేంద్రవరం, సూర్య ప్రతినిధి : రాజమహేంద్రవరంలో నూతనంగా నిర్మిం చిన అవినీతి నిరోధక శాఖ భవనానికి మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి, హోమ్ శాఖమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్ర మంలో శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఏసీబీ డీజీ ఆర్.పి ఠాకూర్, రాజమహేంద్రవర ఎంపీ మాగంటి మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీడం జార్‌కార్ ఆఫర్‌లో విజేతలకు బహుమతులు



విజయవాడ, సూర్య బ్యూరో : ఫ్రీడం రిఫైండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ఫ్రీడం జార్‌కార్ ఆఫర్ బంపర్ డ్రా విజేతలకు నగరంలో మంగ ళవారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రీడం రిఫైండ్డ సన్‌ఫ్లవర్ ఆయిల్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్రశేఖరరెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఫ్రీడం జార్‌కార్ ఆఫర్ 2, 3, 5, 15 లీటర్ల ఫ్రీడం రిఫైండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ జార్లపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిషా, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. 19 లక్షలకు పైగా వినియోగదారులు గడచిన మూడు నెలల కాలంలో ఎంట్రీలను పంపించారని తెలిపారు. గతేడాది నవంబరు నుంచి ఈ ఏడాది జనవరి 31వ తేదీ వరకు ప్రమోషన్ పథకం నడిచిందన్నారు. ఫైనల్ బంపర్ డ్రాను ఈ నెల మొదటి వారంలో నిర్వహిం చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా 200 మంది వినియోగదారులు ఐదు గ్రాముల బంగారు నాణేలను గెలుచుకోగా, బంపర్ ప్రైజ్ మారుతీ ఆల్టో 800 ఏసీ కారును తిరుపతికి చెందిన రెడ్డప్ప అనే వ్యక్తి గెలుపొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డప్పకు కారు తాళాలు, జార్‌కార్ ఆఫర్‌లో భాగంగా కృష్ణా జిల్లాకు చెందిన ఆరుగురు విజేతలకు బంగారు నాణేలను చంద్రశేఖర రెడ్డి అంద జేశారు. బంగారు నాణేలను అందుకున్న విజేతల్లో కష్ణాజిల్లా మైలవరానికి చెందిన కనకదుర్గ, కంచికచర్లకు చెందిన షేక్ సైదులు, చల్లపల్లికి చెందిన వెంకట శ్రీనివాసరావు, గుడివాడకు చెందిన కుమార స్వామి, జగ్గయ్య పేటకు చెందిన పూర్ణచంద్రరావు, ఉయ్యూరుకు చెందిన దేవేంద్రరావు ఉన్నారు. కార్యక్రమంలో ఫ్రీడం రిఫైండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ కంపెనీ తరవున షెలబ్, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీదేవి మృతి తీరని లోటు

సినీ నిర్మాత కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : శ్రీదేవి మరణా నికి తన ప్రగాఢ సంతాపంను వారి కుటుంబ సభ్యు లకు తెలుపుతూ.. శ్రీదేవి కుటుంబ సభ్యులతో తనకున్న పరిచయంను ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీదేవి చాలా మితభాషి అని.. 10 రోజులపాటు ఆమెతో చేసిన ప్రయాణం మరిచి పోలేనిదని, తనకు ఉక్కు మహిళా ఇందిరా గాంధీ అంటే ఇష్టమని తెలిపె దన్నారు. ఈ భూమి అవకాశం ఉన్నంత వరకు శ్రీదేవి ప్రేక్షకుల గుండెల్లో ఆమె స్థానం చిరస్థాయి అని వారి అమ్మాయి జాహ్నవి తల్లిలాగే ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించాలని సినీనిర్మాత, తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఒక ప్రకటనలో శ్రీదేవి మరణంపై తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సుదీర్ఘ రాజకీయ నాయకుడు చంద్రబాబు

ఏపీ అబ్కారీ శాఖ మంత్రి కె.ఎస్. జవహర్




రాజమండ్రి, సూర్య ప్రతినిధి : రాజకీయ పార్టీ సిద్ధాంతాలు తెలిసిన నాయకుడు చంద్రబాబు అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ పేర్కొన్నారు. మంగళవారం పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేగా 40 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కోశారు. రాష్ట్ర విభజన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి సమర్థుడు అవసరమని ప్రజలు టీడీపీకి పట్టాం కట్టారన్నారు. చంద్రబాబు సారథ్యంలో మంత్రిగా పనిచేయటం చాలా హర్షణీయమని, చంద్రబాబు పాలన విధానాల రూపకల్పన కీర్తి ప్రతిష్టలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. చంద్రబాబుకు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ పచ్చని పశ్చిమ టీడీపి నాయకులు కోరుకుంటున్నట్లు చెప్పారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ : మంత్రి గంటా

చల్లపల్లి ,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జె స్టేట్‌గా ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ నిధులు దాతల విరాళాలతో మంగళాపురం, పురిటిగడ్డ జెడ్పీ హైస్కూళ్ళలలో ఏర్పాటు చేసిన పర్చువల్, డిజిటల్ క్లాస్‌రూమ్‌లను మంగళవారం సాయత్రం ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యకు కీలక ప్రాధాన్యతనిచ్చి, బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు. విద్యాభివృద్ధికి రూ. 23.290 కోట్లు కేటాయించినట్లు వివరించారు. రాష్ట్రంలోని 5916 హైస్కూళ్ళల్లో డిజిటల్, వర్చువల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశా లల్లో మౌలిక సౌకర్యాల అభివృద్ధికి జిల్లాకు రూ. 297 కోట్లు, మండలానికి రూ. 3 కోట్లు, మంగళాపురం గ్రామానికి రూ. 61లక్షలు కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థులనుద్ధేశించి మాట్లాడుతూ లక్ష్యసాధనకు షార్ట్‌కట్‌లు ఉండవని కేవలం కఠోరశ్రమ, క్రమశిక్షణతోనే సాధ్యమన్నారు. హైస్కూళ్లలో డిజిటల్ తరగతులు ఏర్పాటుకు సహకరిస్తున్న తానా సంస్థను అభినందించారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ప్రసంగిస్తూ దాత చంద్ర దిలీప్‌కుమార్ ఆర్థిక సహకారంతో నియోజకవర్గంలోని కోడూరు, మంగళా పురం, పురిటిగడ్డల్లో డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థు లకు దృశ్య మాధ్యమాల ద్వారా బోధన అందిస్తే సత్ఫలితాలు సాధ్యమన్నారు. జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ప్రసంగిస్తూ డిజిటల్ విద్యాబోధనలో కృష్ణాజిల్లా అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. తానా అధ్యక్షుడు సతీష్ వేమన మాట్లాడుతూ రాష్ట్రంలోని 5,300ల హైస్కూళ్ళలో తానా ఆధ్వర్యంలో డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేసే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే 2,700ల హైస్కూళ్లు పూర్తి చేశామని ఈ ఏడాదిలో మిగిలినవి పూర్తి చేస్తామని ప్రకటిం చారు. ఉత్తర అమెరికాలో ఏపీ ప్రత్యేక ప్రతినిధి, తానా మాజీ అధ్యక్షుడు కోమటి జయరాం ప్రసంగిస్తూ ఎన్నారైల సహకారంతో సామాన్య విద్యార్థులకు సైతం డిజిటల్ విద్య అందించాలనే లక్ష్యంతో తానా పనిచేస్తోందన్నారు. ఈ సంధర్భంగా దాతలు చంద్ర ప్రసాద్అమృతలీల పుష్ప కుమారి, చంద్ర రామయ్య మంగమ్మలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఈఓ రాజ్యలక్ష్మి, ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖరప్రసాద్, జెడ్పీటీసీ పైడిపాముల కృష్ణకుమారి, సర్పంచ్ నీలా గౌతమి, ఎంపీటీసీ దిలీప్, అధికారులు గ్రామాభి వృద్ధి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఏపీలో పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలి




విజయవాడ, సూర్యబ్యూరో: విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సు లో జరిగిన ఒప్పందా లపై, ఏపీలో పెట్టుబ డులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామ కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు రామకృష్ణ నేడొక ప్రక టన విడుదల చేశారు. రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయల పారిశ్రామిక పెట్టు బడుల వెల్లువ కొనసాగుతుందని సీఎం చంద్రబాబు ఊదరగొట్టడం వాస్తవానికి దూరంగా ఉంది. మూడు రోజులపాటు విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో 4.39 లక్షల కోట్ల విలువైన 734 ఒప్పందాలు జరిగాయని, 11 లక్షలమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. ఇన్ని లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి ఎక్కడ వచ్చాయో, ఎన్ని పరిశ్రమలు ఏర్పడ్డాయో, ఎన్నెన్ని ఉద్యోగావకాశాలు కల్పించారో రాష్ట్ర ప్రజలకు తెలియ జెప్పాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నామన్నారు. కియా కార్ల ఫ్యాక్టరీకి ఇచ్చిన సబ్సిడీల గురించి వివరణ ఇవ్వాలని, ఏపీకి వచ్చిన పెట్టు బడుపై తక్షణం శ్వేతపత్రం విడుదల చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తున్న దన్నారు

నాలుగు దశాబ్దాల జన నాయకుడు

నారా చంద్రబాబు నాయుడు





తెలుగుదేశంలోని భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని వారి శ్రేయస్సు కోసం దీర్ఘ ఆలోచనలతో ప్రణాళికలు రూపొందించడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్న నాయకుడు నారా చంద్రబాబునాయుడు. అను నిత్యం తెలుగు జాతి భవిత కోసం ఆలోచిస్తూ.. తనదంటూ ప్రత్యేక విజన్‌తో సరికొత్త చరిత్రకు నాంది పలికిన ధీశాలి ఆయన. దేశ రాజకీయ యౌవనికపై ప్రత్యేక గుర్తింపు పొందారాయన రాజకీయాల్లోకి అడుగుపెట్టి 40 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా 21వ శతాబ్దపు విజనరీ లీడర్ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ విశేషాలపై ప్రత్యేక కథనం..

పేదరికం లేని సమాజం నారా చంద్రబాబు నాయుడు ఆశయం. చిన్న వయస్సులోనే రాష్ట్రాధినేత అయ్యే అవకాశం లభించినవుడు ఒక్క క్షణాన్ని కూడా ఆయన వృధా చేయలేదు. సమాజమే దేవాలయం అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం దిశగా వడివడిగా ముందుకు సాగిపోయారు. కష్టపడితే సాధించలేనిదేమీ లేదన్న కఠోర వాస్తవా న్ని ప్రజలకు తెలియజేసి, అందర్నీ కర్తవ్యోన్ముఖుల్ని చేశారు. పేద-గొప్ప అనే తేడా లేకుండా అందరితో శ్రమదానం చేయించారు. దశాబ్దాల తరబడి కార్యాలయాలకు పరిమితమైన ప్రభుత్వోద్యోగుల్ని ప్రజల వద్దకు పంపి ప్రజల వద్దకే పాలన అన్నారు. జన్మనిచ్చిన నేలతల్లి రుణం తీర్చుకోవడానికి జన్మ భూమి ప్రవేశపెట్టి ప్రవాసాంధ్రుల్ని సైతం కదిలించి నేలతల్లి రుణం తీర్చుకొనే మహత్తర అవకాశం కల్పించారు. అన్ని రంగాలలో సంస్కరణలు అమలుచేసి చతికిలపడిన రంగాలను పునరుజ్జీవింపజేశారు. ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రాముఖ్యాన్ని అందరికంటే ముందుగా గ్రహించి రాష్ట్రంలో ఐ.టి.కి విశేష ప్రాధాన్యతనిచ్చి లక్షలాది మంది యువతకు బంగారు భవిష్యత్తు కల్పించారనటంలో సందేహం లేదెవ్వరికీ. అన్ని సామాజిక రుగ్మతలకు విరుగుడు విద్య ఒక్కటేనని చాటిచెప్పి. ప్రాథమిక విద్య మొదలుకొని సాంకేతిక ఉన్నత విద్యకు ఎనలేని ప్రోత్సాహం కల్పించారు. రాష్ట్రం నుండి ఏడాదికి లక్షమంది ఇంజనీర్లను తయారు చేసేందుకు ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ప్రోత్సహించారు. అందరికీ ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టారు. అత్యధిక శాతం ఆధారపడిన రైతాంగ సంక్షేమానికి, సమాజంలో అట్టడుగున వున్న బడుగు బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమానికి దేశంలో ఎక్కడా జరగని విశిష్ట కార్యక్రమాలకు రూపకల్పన చేసి అమలు చేశారు. మహిళాసాధికారతతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని విశ్వసించి డ్వాక్రా లాంటి స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో వృత్తిదారులకు హాన్ని అందించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవకళ తెచ్చారు. ప్రజలందరూ సుఖశాం తులతో జీవించగలిగే పరిస్థితులను కల్పించేందుకు కృషి చేశారు. కుల,మత, వర్గ రాజకీయాలకు అతీతం గా.. అన్ని వర్గాలను సమాన దృష్టితో చూసి లౌకిక వాదానికి కొత్త నిర్వచనం చెప్పారు..

రాజకీయాలలోకి ఇలా....


1950లో అమ్మణమ్మ, ఖర్జూరనాయుడు దంపతు లకు పెద్ద కుమారుడిగా జన్మించిన చంద్రబాబు నాయుడు ప్రజాసేవ చేయడానికి రాజకీయాలే సరైన వని నిర్ధారించి వాటిపై దృష్టిపెట్టాడు. విద్యాభ్యాసం పూర్తి కాకముందే కాంగ్రెస్ పార్టీలో చేరాడు. చదు వుతున్నప్పుడే సెలవులు వచ్చినప్పుడు స్నేహితులను కూడగట్టుకుని గ్రామంలో సామాజిక సేవా కార్యక్ర మాలతో పలువురి ప్రశంసలందుకున్నారు. శ్రీ వెంకటే శ్వర విశ్వవిద్యాలయం ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ప్రతిభ రాజకీయ చతురత బయటపడింది. తరువాత శాసనమండలి ఎన్నికలలో పట్టభద్రుల నియోజకవర్గానికి పోటీచేయాలని ఆసక్తి చూపి నామినేషన్ వేసిననూ స్థానిక నేతల కారణంగా విరమించు కొన్నప్పటికీ చట్టసభకి ఎన్నికవ్వాలని కాంక్షించారు.

శాసనసభ్యుడిగా విజయం

జనతా పార్టీకి బలమైన నాయకులు ఉన్న చంద్రగిరి శాసనసభ నియోజక వర్గం లో పోటీ చేయా లని తలంచిన చంద్రబాబు అందుకు సమాయత్తమవుతున్న తరుణంలో పెద్దలను ఢీకొన టం సరికాదని ఎక్కడ నుంచో వచ్చి ఇక్కడ రాజకీయాలు చేయటమేంటని వచ్చిన హెచ్చరికలను ఛాలెంజ్‌గా తీసుకుని తోటి విద్యార్థుల తో కలిసి సర్వే నిర్వహించుకుని కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్న అమర్నాథరెడ్డి సాయంతో కాంగ్రెస్ టిక్కెట్ తెచ్చుకు న్న చంద్రబాబు కాంగ్రెస పెద్దల ప్రచారం లేకుండానే అనూహ్య విజయంతో ఆశ్చర్య పరిచాడు. దీంతో అధిష్టానం పెద్దల దృష్టిలో పడి కొంత కాలం రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా, ఆపై 1980 నుండి 1983 వరకు రాష్ట్ర సినిమాటోగ్రఫీ, సాంకేతిక విద్య, పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ, చిన్నతరహా నీటి పారుదల శాఖా మంత్రిగా పనిచేశాడు. కాంగ్రెస్ మంత్రివర్గంలో ఉన్నప్పుడే ప్రముఖ సినీ నటుడు ఎన్టీరామారావు కుమార్తె భువనేశ్వరీ దేవిని 1981, సెప్టెంబర్ 10 వ తేదీన వివాహం చేసుకున్నాడు. ఆపై తెలుగుదేశం పార్టీ ఏర్పాటు, ఎన్నికలలో చంద్రబాబు ఓటమి, టిడిపిలో చేరటం, కర్షక పరిషత్ అధ్యక్షుడిగా, తెలుగుదేశం ప్రధాన కార్యదర్శిగా కీలక భూమిక పోషించిన ఆయన ఎన్టీఆర్ ద్వితీయ వివాహం తదుపరి పార్టీలో పరిణామాలతో ముఖ్యమంత్రి పదవితో పాటు పార్టీ అధ్యక్షస్థానం దక్కించుకున్నారు. నాటి నుంచి 9 ఏళ్లపాటు ముఖ్య మంత్రిగా తదుపరి 10 ఏళ్లు ప్రతిపక్షనేతగా ప్రజాసేవ లో తరించారు.

క్లుప్తంగా చెప్పాలంటే నారాచంద్రబాబు నాయుడు ఆధునిక దార్శనికులు. సమాజంలో సంపద సృష్టికి బీజం వేసింది ఆయనే. సృష్టించబడుతున్న సంపద, ప్రభుత్వాలకు చేకూరు తున్న అత్యధిక ఆదాయం.. సమాజంలో రైతులకు, అట్టడుగు వర్గాలకు, మధ్యతరగతి వారికి అందాలన్నిది ఆయన ఆశయం. ప్రభుత్వంలో వున్నా.. ప్రతి పక్షంలో వున్నా.. నిరంతరం ప్రజల గురించి ఆయన ఆలోచన రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామి కావాలి. అంతర్జాతీయంగా లభిస్తున్న అవకాశాలు రాష్ట్రం అందిపుచ్చు కోవాలి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు కావాలి. పేదరికం తొలగిపోవాలి. ఇది అసాధ్యమేమీ కాదు సాధ్యమే అన్నది చంద్రబాబు నాయుడు ఫిలాస ఫీ. ఆయన 9సంవత్సరాల పాలన రాష్ట్రం లోఒక సువర్ణ అధ్యాయం. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాని కి విశిష్ట స్థానం లభించిన అపురూప సందర్భం. తెలుగువారి ఆత్మవిశ్వాసం కొండంత పెరిగిన అద్భుత సమయం అనటం నిస్సందేహం.


– సత్యగోపాల్, హైదరాబాద్



విశ్వ విద్యాలయంలో



విద్యార్థి నాయకుడిగా




తొలిసారి శాసనసభ ఎన్నికలలో పోటీకి దిగుతూ



నాటి రాజకీయ మిత్రులు వైఎస్, కరణంలతో..



రాష్ట్ర మంత్రిగా పలు ప్రారంభోత్సవాలలో



టిడిపి ఆవిర్భావం రోజున జనంతో కలసి..



42 ఏళ్ల క్రితమే పాదయాత్ర

42 సంవత్సరాల క్రితం స్థానికులకు ఏమాత్రం పరిచయం లేని ఓ యువకుడు కాణిపాకం నుంచి నడక ప్రారంభించాడు. గడప గడప తొక్కాడు. ఇళ్ళలోని పెద్దలకు చేతులు జోడించి నమస్కరించాడు. యువకుల భుజం మీద చేతులేసి పలుకరించాడు. ఊరి సమస్యలను అడిగి తెలుసుకున్నాడు. రచ్చబండ్లమీద, ఇళ్ళ అరుగుల మీద సేద తీరాడు. స్థానిక రాజకీయాల కారణంగా చాలా ఊళ్ళల్లో గ్రామపొలిమేరల వద్దే యాత్రకు అడ్డంకులు ఎదురయినా మడమ తిప్పలేదు. ఓ జత దుస్తులు, కాలికి చెప్పులు, తోడుగా కొందరు యువకులు.


ఇంతకు మించి ఎలాటి హంగూ ఆర్భాటాలు లేకుండా కాణిపాకం నుంచి మొదలుపెట్టి చంద్రగిరి నియోజకవర్గం అంతా కాలినడకన కలియ దిరిగాడు. రాజకీయాల్లో తలపండిన ఉద్ధండులను ఢీకొని ఎన్నికల్లో గెలిచాడు. గెలిచి తొలిసారి శాసన సభలో అడుగుపెట్టాడు. ఆయన ఎవ్వరో కాదు, సమైక్య రాష్ట్రాన్ని సుదీర్ఘ కాలం పాలించిన ముఖ్యమంత్రిగా రికార్డు కైవసం చేసుకుని, ప్రస్తుతం నవజాత ఆంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు. ఉమ్మడి రాష్ట్రంలో మొదటి రాజకీయ పాద యాత్ర చేసిన రాజకీయ నాయకుడిగా ఆయనే నేటి పాదయాత్రలు అన్నింటికీ మూలం. ఆరోజు నుంచి ఈరోజు వరకు ఆయన సంకల్పబలం, పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావం ఆయన ఖ్యాతిని ప్రపంచానికి తెలియచేసింది.



ఎన్టీఆర్ కుమార్తెతో వివాహం



భార్య, కొడుకు, కోడలు, మనుమడితో...



భార్య భువనేశ్వరితో...



అభిమానం ఇంకా పోటెత్తుతూనే ఉంది!

శ్రీదేవి భౌతికంగా దూరమై నాలుగు రోజులు కావస్తోంది. భారత కాలమానం ప్రకారం ఆమె దుబాయిలో ఆదివారం రాత్రి తన శరీరాన్ని విడిచిపెట్టారు. కానీ ఇప్పటికీ ఆమె మరణం దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా కలకలం సృష్టిస్తూనే ఉంది.

తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషలకు చెందిన హీరోలు, హీరోయిన్లు, సాంకేతిక నిపుణులు ఆమెతో తమకు గల అనుబంధాన్ని పంచుకుంటూనే ఉన్నారు. నెమరువేసుకుంటూనే ఉన్నారు.

అవన్నీ చదువుతున్నవారికి, వింటున్నవారికి.. 'అరె.. శ్రీదేవి ఇంత మంచిదా? ఇంత క్రమశిక్షణ పాటించేదా? ఓ నటిగా ఆమెలో ఇంత అంకితభావం ఉండేదా? ఇన్ని గొప్ప సినిమాల్లో చేసిందా? అని ఆశ్చర్యం కలుగుతూనే ఉంది.

కోట్లలో అభిమానుల్ని కలిగిన చిరంజీవి, రజనీకాంత్, కమల్‌హాసన్, అమితాబ్ బచ్చన్, రేఖ, హేమమాలిని వంటి లెజండ్స్ శ్రీదేవి గురించి అంత గొప్పగా చెబుతుంటే శ్రీదేవి అభిమానులు మురిసిపోతున్నారు.

ఆమె మృతిపై తలెత్తుతున్న అనుమానాలు, అపోహలు వంటివి వారు పట్టించుకోవడం లేదు. అటువంటివేమైనా ఉంటే.. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గని దుబాయ్ ప్రభుత్వం వాటి సంగతి తేల్చుతుంది. అవి మనకు అనవసరం' అని వారు భావిస్తున్నారు.

ఆమె పార్థివ దేహాన్ని చేడడం తమకు ఇష్టం లేదని.. శ్రీదేవి అనగానే.. 'జగదేకవీరుడు అతిలోక సుందరి, దేవత, వేటగాడు, చాందిని, చాల్‌బాజ్, మిస్టర్ ఇండియా, ఇంగ్లీష్ వింగ్లీష్' వంటి చిత్రాల్లోని శ్రీదేవి మాత్రమే తమకు గుర్తు రావాలి తప్ప.. మరొకటి కాదని పలువురు సోషల్ మీడియాలో పలువురు పోస్టులు పెడతున్నారు. దీన్నిబట్టి శ్రీదేవిపై గల అభిమానం అర్థం చేసుకోవచ్చు!!

శ్రీదేవి రాకతో స్వర్గంలో సంబరాలు మొదలయ్యాయంట!

శ్రీదేవి రాకతో స్వర్గంలో ఉన్న మన ప్రముఖులంతా సంబరాలు చేసుకుంటున్నారంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఓ సరదా కథనం శ్రీదేవికి గల ఫ్యాన్ పాలోయింగ్‌కి అద్దం పడుతోంది. అది యదాతథంగా మీ కోసం..!!

శ్రీదేవికి స్వాగతం పలికేందుకు యన్‌టిఆర్, ఎయన్నార్, శోభన్‌బాబు పోటీ పడడం వల్ల స్వర్గంలో స్వల్ప ఉద్రిక్తత.. లాఠీ చార్జ్‌లో పలువురికి తేలికపాటి గాయాలు!

శ్రీదేవి వల్ల తమ ప్రాభవానికి ఎదురయ్యే ప్రమాదం గురించి స్పెషల్ మీటింగ్ పెట్టుకొన్న రంభ ఊర్వశి మేనక తిలోత్తమ!

'ప్రేమాభిషేకం' సినిమాని మళ్లీ రీమేక్ చేసే పనిలో దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు.. ఇమీడియట్‌గా ఒకే చెప్పిన అక్కినేని నాగేశ్వర్రావు!

అతిలోక సుందరిని సీతగా చూపిస్తామంటున్న బాపు-రమణలు. వెంటనే షూటింగ్ మొదలుపెట్టమన్న యన్‌టిఆర్!

'చాందిని-2' కోసం బాలీవుడ్ దిగ్గజం యష్‌చోప్రాత సైతం సన్నాహాలు!

'ఎల్లువొచ్చి గోదారమ్మ' పాట కోసం యముడ్ని బిందెలు అడుగుతున్న శోభన్‌బాబు!


పాట చెడగొడదామని విశ్వప్రయత్నాలు చేస్తున్న రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య!

బంగారు బిందెలయినా పర్వాలేదు.. డబ్బులు నేను పెట్టుకుంటానంటున్న డాక్టర్ డి.రామానాయుడు!

ఇంతకాలానికి సరైన ఆడతోడు దొరికిందని సంతోషపడుతున్న తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత!

28 ఏళ్ల తరువాత ఇంద్రజ స్వర్గ లోకానికి రావడంతో భారీ ఎత్తున పార్టీ ఇచ్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్న తండ్రి ఇంద్రుడు. ముల్లోకాల దేవతలకు ప్రత్యేక ఆహ్వానాలు!

మళ్ళీ ఉంగరం పోగొట్టుకుని భూలోకం వెళ్లిపోతుందేమోనని.. ముందస్తు జాగ్రత్తగా.. .శ్రీదేవి దగ్గర నుంచి ఉంగరం తీసుకొన్ని బ్యాంక్ ఆఫ్ దేవలోకం భద్రపరిచిన ఇంద్రలోకాధిపతి!!



తప్పు చేసినవాడు ఎంతటివాడైనా సరే తూటా పేల్చాల్సిందే తాట తీయాల్సిందే



'శివ' చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన రామ్‌గోపాల్‌వర్మ, ఆ తర్వాత నాగార్జునతో 'అంతం, గోవిందా.. గోవిందా' సినిమాలు చేశాడు. అయితే అవి 'శివ' స్థాయిలో విజయం సాధించలేదు. కానీ వారిద్దరి కాంబినేషన్‌కి గల క్రేజ్ మాత్రం తగ్గలేదు.

రామ్‌గోపాల్‌వర్మ దర్శకుడిగా వరుసగా పెయిల్యూర్స్ ఫేస్ చేస్తూనే ఉన్నా.. నాగార్జునతో రామ్‌గోపాల్‌వర్మ తీస్తున్న సినిమాపై అంచానాలు పెరుగుతూనే ఉన్నాయి.

ఇప్పటివరకు 'నాగ్-ఆర్జీవి-4'గా పిలుస్తూ వచ్చిన ఈ సినిమాకు ఇప్పుడు నామకరణం చేసేశారు. 'ఆఫీసర్' అనే టైటిల్‌ను అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు.

ప్రస్తుతం ముంబయిలో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని మేలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు!!

మరణం మిస్టరీ వీడిపోయింది!



ఇక ఎటువంటి అనుమానాలకి తావులేదు. మూడు రోజుల అనంతరం దుబాయ్ పోలీసులు శ్రీదేవి కేసుని క్లోజ్ చేశారు. ఆత్మహత్యనా, హత్యనా.. అంటూ వెలువడుతూ అభిమానులను గందరగోళపరుస్తున్న కథనాలకి పూర్తిగా తెరపడింది.

దుబాయ్ పోలీసులు రిపోర్ట్ అందించారు. ఆమె నీటిలో మునగడం వల్లే చనిపోయిందని ఆ నివేదికలో తేల్చారు. ఆమె బాత్‌టబ్బులో ఎలా మునిగిందనేదానికి కూడా సమాధానం ఇచ్చారు ఆ రిపోర్ట్‌లో. అన్‌కాన్సియస్ కావడం వల్లే మునిగిందని తేల్చారు. ఆమె ఎందుకు స్పృహ కోల్పోయింది అంటే.. బాగా మద్యం సేవించడం వల్లే! ఎందుకంటే ఆమె రక్తనమూనాల్లో అధికంగా ఉన్న ఆల్కహాల్ శాతాన్ని ఫోరెన్సిక్ నిపుణులు గుర్తించారు.

ఆల్కహాల్ మత్తులో ఆమె స్పృహలో లేకపోవడం వల్లే అనుకోని ఈ ఘటన జరిగిందని అనుకోవాలి.

గత మూడు రోజులుగా రకరకాల ఊహాగానాలు, ప్రచారాలు సాగాయి. శ్రీదేవిది ముమ్మటికీ హత్యే అని బీజేపీ నాయకుడు సుబ్రమణ్య స్వామి సంచలన ప్రకటన కూడా చేశాడు. ఐతే అదృష్టవశాత్తూ ఆయన ప్రకటనని ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. కానీ దుబాయ్ అధికార యంత్రాంగం..శ్రీదేవి పార్థివదేహాన్ని కుటుంబ సభ్యులకి అందచేసేందుకు మూడున్నర రోజులు తీసుకోవడంతో సహజంగానే అనుమానాలకి తావిచ్చింది. దానికి తోడు, బోనీ కపూర్ పోలీసులకి మొదట అందించిన సమాచారానికి (హార్ట్ అటాక్ అని చెప్పడానికి), ఆ తర్వాత ఫోరెన్సిక్ నివేదికలో తేలినదానికి తేడా ఉండడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి.

అయితే అన్ని కల్పనలకి తెర దించారు దుబాయ్ పోలీసులు. కేసుని క్లోజ్ చేశామని అధికారికంగా ప్రకటించారు. సెలబ్రిటీలు అయినా, సామాన్య ప్రజలైనా.. దుబాయ్‌లో అనుమానాస్పద స్థితిలో మరణిస్తే ఈ ప్రోసీజర్ అంతా తప్పనిసరి అని అక్కడ స్థిరపడిన బారతీయులు ముక్త కంఠంలో చెబుతున్నారు. అయితే చనిపోయింది.. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను కలిగిన శ్రీదేవి కావడంతో అది చర్చనీయాంశమై, అనేకానేక అనుమానాలకు తావిచ్చింది. మూడు రోజులకి ముందే మృతదేహాన్ని కుటుంబ సభ్యులకి అందచేయడం దుబాయి రూల్స్ ప్రకారం సాధ్యం కాదని ఇప్పుడు అందరూ చెబుతన్న మాట!!

బ్రహ్మరథం పడుతున్నారు



ట్రైలర్ విడుదల అయినప్పటి నుండి 'టాక్ అఫ్ ది టౌన్' గా ఉన్న 'రాజరథం' గురించి పరిచయం అక్కర్లేదు. అనేక అంశాలతో ఆకట్టుకుంటున్న 'రాజరథం', ఇప్పుడు ఆ చిత్రానికి పని చేస్తున్న టెక్నిషియన్స్ గురించే ఇండస్ట్రీ పెద్దలు మాట్లాడుకోవడం విశేషం. ఈ చిత్రానికి 'సౌండ్ విభాగాన్ని పర్యవేక్షిస్తున్న రాజాకృష్ణన్ దేశంలోనే పేరొందిన టాప్ సౌండ్ మిక్సర్స్‌లో ఒకరు. 'ప్రేమమ్, బెంగుళూరుడేస్,విక్రమ్‌వేద,అర్జున్ రెడ్డి,అ..ఆ.., నా పేరు సూర్య' వంటి చిత్రాలకి ఈయన పని చేశారు. ఆయన 'రాజరథం' కి మిక్సింగ్ చేస్తున్నప్పుడు దర్శకుడు అనూప్ చిత్రాన్ని సాంకేతికంగా అత్యున్నతంగా తీర్చిదిద్దిన విధానం చూసి రాజా కృష్ణన్ మెచ్చుకోకుండా ఉండలేక పోతున్నారు. ఆయనే ఈ చిత్రానికి 'డాల్బీ అట్మాస్' అవసరం అని, దాని వల్ల ప్రేక్షకులకి మరింత అనుభూతిని అందిచగలమని టీంని ప్రోత్సహించారు. ఈ చిత్రానికి సంబందించిన 'సౌండ్' విషయంలో ఆయన స్పెషల్ కేర్ తీసుకుని చేస్తున్నారు. 'ఈ సినిమా నా కెరీర్ లోనే ఒక మైల్‌స్టోన్‌గా నిలిచిపోతుంది. ప్రేక్షకులు సినిమా చూశాక సౌండ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు" అన్నారు.

ఇకపోతే 'బాహుబలి, ఈగ, దృశ్యం, రంగితరంగా' వంటి చిత్రాలకి పని చేసిన 'కలరిస్ట్' శివ కుమార్ 'రాజరథం'కి పని చేయడం ఒక గొప్ప అనుభవంగా చెప్తున్నారు. దర్శకుడు అనూప్‌తో ఎన్నో చర్చలు, ఎంతో సమయం గడిపిన శివకుమార్ స్క్రిప్ట్‌కి తగ్గట్టు ఆకట్టుకునే కలర్ పాల్లేట్స్ ని ఈ సినిమా కోసం వాడారు. 'రాజరథం' విడుదల అయ్యాక ఈ కలర్ పాల్లేట్స్‌ని మరిన్ని సినిమాల్లో చూస్తారని అన్నారాయన.

నిరూప్ భండారి, అవంతిక శెట్టి, ఆర్య, రవిశంకర్, రానా దగ్గుబాటి వాయిస్‌తో ఉన్న 'రాజరథం' ఆకట్టుకునే స్క్రీన్‌ప్లేతో అత్యున్నత ప్రమాణాలతో ఉండబోతోంది. 'రాజరథం'తో దర్శకుడు అనూప్ భండారి మరోసారి తెర మీద తన మేజిక్ చూపించబోతున్నారు. నిర్మాణంలో తమ తొలి ప్రయత్నంగా 'జాలీ హిట్స్' నిర్మించిన సంస్థ 'రాజరథం' చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మార్చ్ 23 న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నది!!

వెన్నెలకే కన్ను కుడితే??



నాగశౌర్య, సాయిపల్లవి జంటగా ఎన్.వి.ఆర్. సినిమా సమర్పణలో లైకా ప్రొడక్షన్స్ పతాకంపై విజయ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కణం'. ఈ చిత్రం మొదటి సింగిల్ 'సంజాలి..'ను విడుదల చేశారు. 'నిను చూసి ఎన్నెలంత అలిగెల్లి పోదా ఇల్లా..' అంటూ మొదలయ్యే ఈ 'సంజాలి' పాట చక్కని సాహిత్యంతో, మధురమైన శ్యామ్ సి.ఎస్. సంగీతంతో రూపొందింది.

'ఫిదా, ఎం.సి.ఎ' చిత్రాలతో సాయిపల్లవి, 'ఛలో' సినిమాతో నాగౌశౌర్య మాంచి ఊపు మీదుండడం వల్ల 'కణం' సినిమాకి బిజినెస్ పరంగా విపరీతమైన క్రేజ్ ఏర్పడుతోంది!!

ఇంకోటి కూడా ఖాయమంటున్నారు

దేవిశ్రీప్రసాద్ సంగీత సారథ్యంలో రూపొంది విడుదలైన 'రంగస్థలం'లోని 'ఎంత సక్కగున్నావే' పాట సోషల్ మీడియాలో కుమ్మేస్తోంది. చూసినవాళ్లే ఈ పాటను చూస్తున్నారు. వింటున్న వాళ్లు మళ్లీ మళ్లీ వింటున్నారు. అందుకే విడుదలైన రెండు వారాల వ్యవధిలోనే ఈ పాటకు కోటికి పైగా వ్యూస్ వచ్చాయి.

అయితే ఈ వ్యూస్ ఇక్కడితో ఆగవని, విజువల్స్ వచ్చాక మరో కోటి ఈజీగా వస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. పాటల చిత్రీకరణలో సుకుమార్ ఎంతటి సిద్ధహస్తుడో తెలిసిందే.

అందువల్ల రామ్‌చరణ్-సమంతలపై చిత్రీకరించిన ఈ పాట విజువల్స్ కోసం చెర్రీ ఫ్యాన్స్ తోపాటు, దేవిశ్రీ ఫ్యాన్స్, సమంత ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాణం అవుతున్న ఈ చిత్రాన్ని మార్చి 30న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు!!



రా రమ్మంటున్న రత్తాలు

ఖైదీ నెంబర్ 150'లో చిరంజీవితో ఒక స్పెషల్ సాంగ్‌లో స్టెప్పులేసి, ఆ సినిమా విజయంలో ఉడతాభక్తిగా తన వంతు పాత్ర పోషించిన రాయ్ లక్ష్మి.. ఆ చిత్రం తర్వాత తెలుగులో ఏ సినిమాకూ సైన్ చేయలేదు. అలా అని ఆమె గోళ్లు గిల్లుకుంటూ కూర్చుని ఉందనుకుంటే పప్పులో కాలేసినట్లే.

హిందీలోనూ, మలయాళంలోనూ యమ బిజీగా ఉన్న రాయ్ లక్ష్మి తెలుగులోనూ మంచి అవకాశాల కోసం ఎదురు చూస్తోంది.

'ఖైదీ నంబర్ 150' తర్వాత తెలుగులో చాలా అవకాశాలే వచ్చాయి. అవనీ ఐటెం సాంగ్ ఆఫర్సే. అవి కూడా పెద్ద హీరోల సినిమాలు కావు. అందుకే నాకు పెద్దగా ఆసక్తి అనిపించలేదు' అంటోంది రాయ్‌లక్ష్మి.

అయితే అసలు విషయం ఏమిటంటే ఐటం సాంగ్ చేయడానికి అరకోటి వరకు రాయ్ లక్ష్మి డిమాండ్ చేసిందని, అంతిచ్చుకోలేమని చెప్పి సదరు దర్శకనిర్మాతలు వేరేవాళ్లతో ఆ ఐటం సాంగ్స్ కానిచ్చేసుకున్నారని కొందరు చెబుతున్నారు.

అయితే జనాలు తనని పూర్తిగా మర్చిపోకుండా.. అప్పుడప్పుడూ హాట్ హాట్‌గా ఫోటో షూట్స్ చేస్తూ 'రా..రమ్మని' ఆహ్వానం పంపే రత్తాలు ఈ విషయంలో ఏమేరకు సక్సెస్ అవుతుందో వేచి చూడాల్సిందే!!





భారత్ ఆహ్వానానికి మాల్దీవుల తిరస్కారం

న్యూఢిల్లీ: అండమాన్ నికోబార్ దీవుల్లో నౌకాదళ విన్యాసాలకు మాల్దీవులను ఆహ్వానించినా, ఆ దేశం తిరస్కరించిందని నేవీ చీఫ్ అడ్మిరల్ సునిల్ లంబ వెల్లడించారు. అయితే తాముకు ఎందుకు రాలేకపోతున్నామో కారణాలను కూడా మాల్దీవులు తెలియజేయలేదని పేర్కొన్నారు. మిలన్ పేరుతో నిర్వహించే ఈ విన్యాసాల్లో 16 దేశాలకు చెందిన నేవీ విభాగాలు పాల్గొంటాయని నేవీ వర్గాలు తెలిపాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా తన సైనిక ప్రాబల్యాన్ని పెంచుకుంటోన్న నేపథ్యంలో మిలన్ పేరుతో రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ నౌకాదళ విన్యాసాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

మిలన్ విన్యాసాల్లో భారత్‌తోపాటు 16 దేశాలకు చెందిన నేవీ చీఫ్‌లు కూడా పాల్గొంటారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై వారు చర్చించనున్నారని, ప్రాంతీయ సహకారం, నౌకాయానం, సముద్రంపై చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను అడ్డుకోవడం లాంటి అంశాలపై తమ అభిప్రాయలను, ఆలోచలను పంచుకుంటారని నేవీ అధికార ప్రతినిధి డీకే శర్మ తెలిపారు. నౌకాదళ విన్యాసాలు, వృత్తిపరమైన పరస్పర చర్యల ద్వారా సహకారాన్ని మిలన్ ప్రోత్సహిస్తుందని కెప్టెన్ శర్మ వ్యాఖ్యానించారు. అలాగే భద్రతపరంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొవడానికి, దేశాల మధ్య బలమైన సంబంధాలను పెంపొందించడానికి అవకాశం కల్పిస్తుందని ఆయన అన్నారు. దక్షిణ చైనా సముద్రం విషయంలో చైనా వ్యవహరిస్తోన్న తీరుపై భారత్, అమెరికాతోపాటు అనేక దేశాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. దక్షిణ చైనా సముద్రం ప్రాదేశిక జలాల్లో చైనా సైన్యం పన్నాగాలపై కూడా మిలన్‌లో పాల్గొనే వివిధ దేశాల నేవీ చీఫ్‌లు చర్చించే అవకాశం ఉంది.

శ్రీదేవి ఇంటి వద్ద భద్రత కట్టుదిట్టం

- నేడు పవన్‌హన్స్ శ్మశానవాటికలో అంత్యక్రియలు
- శ్రీదేవిని హత్య చేశారు: సుబ్రహ్మణ్యస్వామి
- అప్పట్లో రజనీ కోసం శ్రీదేవి ఉపవాసం చేశారట!
- రాజకీయంగానూ మెరిసిన శ్రీదేవి





ముంబయి: ప్రముఖ సినీ నటి శ్రీదేవి భౌతిక కాయం మంగళవారం రాత్రికి ముంబయి చేరుకోనుంది. దుబాయ్‌లోని ముహైస్నా కేంద్రం వద్ద ఆమె పార్థివశరీరానికి ఎంబామింగ్ ప్రక్రియ ముగిసింది. అనంతరం ఆమె బంధువులకు భౌతికకాయాన్ని అప్పగించారు. దుబాయ్ విమానాశ్రయం నుంచి మరికొన్ని గంటల్లో ఆమె మృతదేహం ముంబయి చేరుకోనుంది. మరోవైపు తమ అభిమాన కథానాయికకు కడసారి వీడ్కోలు పలికేందుకు ముంబయిలోని ఆమె నివాసం వద్దకు అభిమానులు భారీ సంఖ్యలో చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. శ్రీదేవి కుమార్తెలు కుషి కపూర్, జాహ్నవి కపూర్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులు అనిల్‌కపూర్ నివాసం వద్ద వేచి ఉన్నారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6.00 గంటలకు శ్రీదేవి పార్థివ దేహంతో ఆమె కుటుంబ సభ్యులు దుబాయి నుంచి కార్గో విమానంలో ముంబయికి బయల్దేరనున్నారు. బుధవారం పవన్‌హన్స్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఓ పక్క శ్రీదేవి మృతిపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భాజపా నేత సుబ్రహ్మణ్యస్వామి ఆమె మరణంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీదేవిని హత్య చేశారని ఆమెకు మద్యం తాగే అలవాటు లేదని అన్నారు. శ్రీదేవి



మృతిపై మంగళవారం సుబ్రహ్మణ్యస్వామి మీడియా ద్వారా మాట్లాడారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ ప్రకటన ఇచ్చేవరకు వేచి చూడాలి. మీడియా చెప్పిన వివరాలు కచ్చితంగా లేవు. శ్రీదేవికి మద్యం తాగే అలవాటు లేదు. అలాంటప్పుడు ఆమె రక్తంలో మద్యం ఆనవాళ్లు ఎలా ఉంటాయి? హోటల్‌లో సీసీటీవీ ఏమైంది? ఉన్నట్టుండి వైద్యులు మీడియా ముందుకు వచ్చి శ్రీదేవి గుండెపోటుతోనే మరణించినట్లు ఎందుకు చెప్పారు? అని వ్యాఖ్యానించారు స్వామి. బాత్‌టబ్‌లో పడి చనిపోవడం అంత సులభం కాదని.. ఎవరో బలవంతంగా నీటిలో ముంచితే తప్ప చనిపోలేరని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఆమెతో బలవంతంగా మద్యం తాగించి ఉంటారని కూడా పేర్కొన్నారు. మరోపక్క బంగ్లాదేశ్‌కు చెందిన ప్రముఖ రచయిత్రి తస్లీమా నస్రీన్ కూడా శ్రీదేవి మృతిపై వ్యాఖ్యలు చేశారు. శ్రీదేవి నీరు నిండుగా ఉన్న బాత్‌టబ్‌లో కన్పించారు. ఇది హత్య, ఆత్మహత్య లాంటిది కాకూడదని కోరుకుంటున్నాను అని ట్వీట్ చేశారు. దాంతో నెటిజన్లు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆమె చేసిన ట్వీట్ల వల్లే ఇతర మీడియా వర్గాలు శ్రీదేవి మరణంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా గతంలో సూపర్‌స్టార్ రజనీకాంత్ కోసం దివంగత నటి శ్రీదేవి ఉపవాసం చేశారట. రజనీకాంత్ కొచ్చాడాయన్ సినిమాలో నటిస్తున్న రోజులవి. ఆ సమయంలో రజనీ తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. దాంతో రజనీని మెరుగైన చికిత్స నిమిత్తం సింగపూర్‌కు తరలించారు. ఈ విషయం తెలిసి శ్రీదేవి చాలా బాధపడ్డారట. ఆయన త్వరగా కోలుకోవాలని సాయిబాబాకు పూజలు చేశారట. అంతేకాదు వారం రోజుల పాటు ఉపవాసం కూడా ఉన్నారట. రజనీ కోలుకునే వరకు శ్రీదేవి ఈ విషయం బయటికి చెప్పలేదని ఓ ఆంగ్ల పత్రిక పేర్కొంది. ఈ విషయం తెలిసి రజనీ అభిమానులు శ్రీదేవికి సామాజిక మాధ్యమాల వేదికగా ధన్యవాదాలు చెప్పారట. రజనీ, శ్రీదేవి కలిసి దాదాపు 20 చిత్రాల్లో నటించారు. శ్రీదేవి చనిపోయారని తెలిసి రజనీ చాలా బాధపడ్డారు. దేశం ఓ గొప్ప సూపర్‌స్టార్‌ను కోల్పోయిందని, తానో మంచి స్నేహితురాలిని కోల్పోయానని రజనీ పేర్కొన్నారు. సినీ రంగంలో ఉన్నత శిఖరాలకు చేరిన శ్రీదేవి.. వెండి తెరపై తన నటనతో అలరించారు. ఆమె తండ్రి అయ్యప్పన్ రాష్ట్రంలోని శివకాశి నియోజకవర్గం నుంచి 1989 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో దిగారు. దివంగత ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్ మరణం తర్వాత వచ్చిన ఎన్నికలు కావడంతో అన్నాడీఎంకేలో గ్రూపుల మధ్య రసవత్తరమైన పోటీ నెలకొంది. అదే సమయంలో అయ్యప్పన్‌ను కాంగ్రెస్ పార్టీ శివకాశి అభ్యర్థిగా ప్రకటించింది. ఈ క్రమంలో డీఎంకే, అన్నాడీఎంకే వర్గాల మధ్య హోరాహోరీ పోరు నెలకొంది. ఆయనది రాజకీయ కుటుంబమే. అప్పటి వరకు ఏ ఎన్నికలోను పోటీచేయని అయ్యప్పన్‌కు అప్పటి టీఎన్‌సీసీ అధ్యక్షుడు జీకే మూపనార్ చొరవతో సీటు దక్కింది. ఆయనకు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పట్టు ఉన్నప్పటికీ ప్రచారం జోరుగా సాగించారు. కాంగ్రెస్ పార్టీ గట్టిగా పట్టుపట్టి సినీ గ్లామర్‌ను వాడుకోవాలని నిర్ణయించింది. అనుకున్నదే తడవుగా శ్రీదేవితో ప్రచారం చేయించాలని కోరడంతో అయ్యప్పన్ సరేనన్నారు. దీంతో తండ్రి తరఫున ప్రచారం చేయడానికి శ్రీదేవి రంగంలోకి దిగారు. కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించాలని కోరినా తిరస్కరించిన ఆమె ముంబయి నుంచి వచ్చి తండ్రి కోసం శివకాశి నియోజకవర్గంలో మాత్రమే నాలుగు రోజులు ప్రచారం చేశారు. కానీ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. చివరకు ఇక్కడ డీఎంకే అభ్యర్థి పి.శ్రీనివాసన్ 5 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అనంతరం ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉన్న శ్రీదేవి భర్త బోనీకపూర్‌తో కలిసి 2014 లోక్‌సభ ఎన్నికల్లో అమర్‌సింగ్ తరఫున ఉత్తరప్రదేశ్‌లో ప్రచారం చేశారు. తమిళంలో అనేక చిత్రాల్లో నటించి రాష్ట్ర ప్రజల అభిమానాలు చూరగొన్న శ్రీదేవి హఠాన్మరణంతో రాష్ట్రంలోని తెలుగు, తమిళ ప్రముఖులు,, నటులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మరణవార్త తెలిసి వెంటనే సంతాపం తెలిపిన రజనీకాంత్, కమల్‌హాసన్ తదితరులు సోమవారం ముంబయి వెళ్లారు. ఈ సందర్భంగా రజనీకాంత్ ముంబయి విమానాశ్రయంలో మాట్లాడుతూ శ్రీదేవి కెమెరా ముందు విశ్వరూపం చూపించేదని, తన అభినయంతో అందరినీ మంత్ర ముగ్ధులను చేసేదన్నారు. కమల్‌హాసన్ మాట్లాడుతూ శ్రీదేవితో సినీ ప్రయాణంలోని అనుభవాలను గుర్తుకు తెచ్చుకున్నారు. రజనీకాంత్, కమల్‌హాసన్‌లతో కలిసి శ్రీదేవి దాదాపు 40 సినిమాల్లో నటించారు. అమె అంత్యక్రియల్లో పాల్గొనడానికి తమిళనాడు సినీ పరిశ్రమకు నాజర్, ఇతర ప్రముఖులు ముంబయి వెళ్లారు.

కమల్ పార్టీ సభ్యుల జాబితా ఇదే



చెన్నై: నటుడు కమల్‌హాసన్ మక్కళ్ నీది మయ్యమ్(జస్టిస్ ఫర్ పీపుల్) పేరుతో రాజకీయ పార్టీని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ నెల 21న తమిళనాడులోని ఒత్తకడై మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన తన పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమల్ నేను ప్రజలకు సలహాలు ఇచ్చే నాయకుడ్ని కాదు.. ప్రజల సలహాలు తీసుకునే నాయకుడ్ని అని ప్రసంగించారు. కాగా మంగళవారం కమల్ పార్టీ సభ్యుల జాబితాను సోషల్‌మీడియా వేదికగా ప్రకటించారు. మక్కళ్ నీది మయ్యమ్ కోసం పనిచేసే వారిలో ప్రధాన వ్యక్తులు వీరని పేర్కొన్నారు. ఎ. అరుణాచలం (వ్యవసాయ నిపుణుడు/అడ్వకేట్), ఎ.జి. మౌర్య (విశ్రాంత ఐపీఎస్ అధికారి), భారతి కృష్ణకుమార్ (రచయిత/దర్శకుడు), ఎ. రాజశేకరన్ (అడ్వకేట్), సి.కె. కుమారవేల్ (వ్యాపారవేత్త), కమీలా నాజర్ (నిర్మాత), జ్ఞానసంబంధన్ (రచయిత, ప్రొఫెసర్), రాజా నారాయణ్ (రచయిత/జర్నలిస్టు), రంగరాజన్ (విశ్రాంత ఐఏఎస్ అధికారి), ఆర్.ఆర్. శివరాం (వ్యాపారవేత్త), ఎస్. మూర్తి (ఆర్కేఎఫ్ఐ-సీనియర్ ఎగ్జిక్యూటివ్), సౌరిరాజన్ (వ్యాపారవేత్త), శ్రీ ప్రియా రాజ్‌కుమార్ (నటి, నిర్మాత, దర్శకురాలు), సుక (రచయిత/ దర్శకుడు), తంగవేలు (కమల్ హాసన్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ) మొదలైనవారు ఉన్నారు.

'కొట్టనంటేనే కేబినెట్ మీటింగ్‌కు వస్తా !'



న్యూఢిల్లీ: కొట్టనంటేనే కేబినెట్ మీటింగ్‌కు వస్తానని సాక్షాత్తూ ఢిల్లీ సీఎస్ అన్షు ప్రకాష్ అన్నారు. ఆప్ పార్టీ ఎమ్మెల్యేలు తనపై దాడి చేసిన తర్వాత ఆయన కాస్త కలత చెందినట్లు ఉన్నారు. బడ్జెట్ సెషన్స్‌పై చర్చించేందుకు ఓ సమావేశం ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు... సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఆయన ఓ లేఖ రాశారు. ఈ లెటర్‌లో తన ఆవేదనను తెలియజేశారు. ప్రభుత్వ పాలన సజావుగా సాగాలని... ఢిల్లీ ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారని ప్రస్తావించారు. బడ్జెట్ సమావేశాలకు సంబంధించి షెడ్యూల్‌ను చర్చించేందుకు తాను, ఇతర అధికారులు సమావేశానికి వస్తున్నామన్నారు. బడ్జెట్ సెషన్స్ అంశాలతో పాటూ... మరికొన్ని విషయాలను ప్రస్తావించారు. ఈ సమావేశానికి వచ్చినప్పుడు తమపై ఎలాంటి దాడి జరగదని సీఎం హామీ ఇస్తేనే వస్తామన్నారు అన్షు ప్రకాష్. సమావేశం హుందాగా నడవాలని కోరుకుంటున్నామని లేఖలో రాశారు. ఇప్పుడీ లెటర్ హాట్ టాపిక్‌గా మారింది. మరి దీనిపై కేజ్రీవాల్ ఎలా స్పందిస్తారన్నది ఆసక్తిగా మారింది.

త్రిపురలో బీజేపీ జెండా?

వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్



త్రిపుర: త్రిపురలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టే అవకాశాలున్నాయని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేస్తున్నాయి. త్రిపురతోపాటు నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు మీడియా సంస్థలు ఎగ్జిట్ పోల్స్ వెలువరించాయి. త్రిపురలో అధికారంలో ఉన్న సీపీఎం పార్టీకి భారతీయ జనతా పార్టీ షాకిచ్చిందని తేల్చాయి. ఎన్నికల సమయంలో ఈ రెండు పార్టీలు హోరా హోరీగా ప్రచారం నిర్వహించాయి. అయితే, సీపీఎం పాలనతో కొంత విసిగిపోయిన ప్రజలు ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్ విషయానికొస్తే.. యాక్సిస్ మైఇండియా అండ్ న్యూస్24: బీజేపీ కూట్డమి: 45-50, లెఫ్ట్ ఫ్రంట్: 9-10 న్యూస్ఎక్స్: బీజేపీ కూటమికి 35-45 సీట్లు వస్తాయని తేల్చగా.. లెఫ్ట్ ఫ్రంట్‌కు 14-23, కాంగ్రెస్-0 న్యూస్ఎక్స్-జన్ కీ బాత్ ఎగ్జిట్ పోల్స్: బీజేపీ-31-37 స్థానాలు కాగా, ఎగ్జిట్ పోల్స్.. త్రిపురలో బీజేపీదే అధికారమని తేల్చాయని బీజేపీ నేత తన ట్విట్టర్‌లో ఎగ్జిట్ పోల్స్ వివరాలను వెల్లడించారు.

ఇక సైన్యంలో సౌదీ మహిళలు



మనామా: సౌదీ అరేబియా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. చరిత్రలో తొలిసారి సౌదీ అరేబియాలోని మహిళలు సైన్యంలో చేరేందుకు అవకాశం కల్పిస్తోంది. మహిళలపై పలు ఆంక్షలు విధించే సౌదీ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. సైన్యంలో చేరాలని ఆసక్తి ఉన్న మహిళలు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రభుత్వం గత వారం ప్రకటన చేసింది. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సైన్యంలో చేరాలనుకునే మహిళలకు కచ్చితంగా సౌదీ పౌరసత్వం ఉండాలని, సౌదీలో పెరిగి ఉండాలని, హైస్కూల్ లేదా దానితో సమానమైన చదువు కలిగి ఉండాలని నిబంధనలు విధించింది. అభ్యర్థి వయసు 25 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలని, కనీసం 155సెంటీమీటర్ల పొడవు ఉండాలని, దానికి తగిన బరువు ఉండాలని ప్రభుత్వం ప్రకటనలో పేర్కొంది.

పరీక్ష పాసైన తర్వాత వ్యక్తిగత ఇంటర్వ్యూ , మెడికల్ పరీక్షలు ఉంటాయని తెలిపింది. అలాగే అభ్యర్థి సౌదీయేతర వ్యక్తిని వివాహం చేసుకుని ఉండకూడదని కూడా నిబంధన విధించారు. ఎంపికైన మహిళలను రియాద్, మక్కా, మదీనా, ఖాసీమ్, అస్సేర్, అల్ బహా, ఈస్ట్రన్ ప్రావిన్స్‌లలో నియమిస్తామని పబ్లిక్ సెక్యూరిటీ జనరల్ డైరెక్టరేట్ వెల్లడించారు.

ఆయుధం లేకుండానే వెళ్లేవాడిని: ట్రంప్



వాషింగ్టన్: తన వద్ద ఆయుధం లేకపోయినా సరే విద్యార్థులను కాపాడడానికి ఫ్లోరిడా స్కూల్‌లోకి వెళ్లేవాడినని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ఇటీవల ఓ పాఠశాలలో మాజీ విద్యార్థి కాల్పులు జరిపి 17 మందిని బలిగొన్న సంగతి తెలిసిందే. మృతుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారు. వైట్‌హౌస్‌లో గవర్నర్లతో సమావేశమైన ట్రంప్ ఈ ఘటనపై స్పందించారు. మీరు నన్ను పరీక్షించే వరకు నమ్మలేరు.. కానీ అలాంటి పరిస్థితుల్లో ఆయుధం లేకున్నా నేను కాపాడడానికి వెళ్లేవాడిని. నాకు నాపై ఆ విశ్వాసం ఉంది. ఇక్కడ ఉన్న చాలా మంది కూడా అదే చేసేవారు.. ఎందుకంటే మీలో చాలా మంది నాకు తెలుసు. కానీ ఘటనాస్థలంలో మాత్రం పలువరు చాలా అవమానకరంగా ప్రవర్తించారని ట్రంప్ అన్నారు. ఫ్లోరిడాలోని ఆర్మ్‌డ్ షరీఫ్స్ డిప్యూటీ(పోలీసు అధికారి)ని విమర్శిస్తూ ట్రంప్ ఈ విధంగా మాట్లడారు. పాఠశాలల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ట్రంప్ తెలిపారు. ఇలాంటివి జరగకుండా దీర్ఘకాలిక చర్యలు అవసరమని పేర్కొన్నారు. స్కూల్ సిబ్బందిలో శిక్షణ పొందిన, తగిన ధ్రువీకరణ పత్రం కలిగిన వారి వద్ద ఆయుధాలు ఉంచాలని సూచించారు. స్కూల్లో ఆయుధాలతో సెక్యూరిటీ గార్డులను నియమించడం కుదురతుందని అనుకోవట్లేదని పేర్కొన్నారు. ఫ్లోరిడా స్కూల్‌లో దాడి జరిగిన సమయంలో డ్యూటీలో ఉన్న డిప్యూటీ షెరీఫ్‌ల ప్రవర్తన చాలా దారుణంగా ఉందని అన్నారు. గత వారం కొందరు డిప్యూటీ షెరీఫ్‌ల పనితీరు గమనించానని చెప్పారు. న్యాయ విభాగం ముందు తనతో సహా ఎవ్వరూ ఎక్కువ కాదని వెల్లడించారు.

లూధియానాలో కాంగ్రెస్ విజయభేరి



లూధియానా: లూధియానా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ సాధించింది. 95 వార్డుల్లో 62 వార్డులను కైవసం చేసుకుంది. శిరోమణి అకాలీదళ్-బీజేపీ కూటమి కేవలం 22 వార్డుల్లో గెలవగా, ఎల్‌పీ-ఏఏపీ కూటమి 8 వార్డులను సొంతం చేసుకుంది. నాలుగు వార్డుల్లో ఇండిపెండెంట్లు గెలిచారు. అతిపెద్ద మున్సిపాలిటీగా చెప్పుకునే లూధియానాలో ఎలాగైనా పాగా వేయాలని ప్రధాన పార్టీలు గట్టి ప్రయత్నాలే చేశాయి. అమృతసర్, పాటియాలా, జలంధర్ మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగిన రెండు నెలలు తర్వాత ఇక్కడ ఎన్నికలు జరిగాయి. కెప్టెన్ అమరీందర్ సింగ్ సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ అమృతసర్, పాటియాలా, జలంధర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసింది. మంగళవారం లూధియానా ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా 108 టేబుల్స్‌తో తొమ్మిది కౌంటింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం పది గంటలకే కాంగ్రెస్ ఆధిక్యతలోకి రాగా, 11 గంటల సమయానికి కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యత సాగించింది. గత శనివారంనాడు లూధియానా సివిక్ పోల్స్ జరిగాయి.

మోడీ విదేశీ ప్రయాణాల ఖర్చెంత?: సీఐసీ



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ ప్రయాణాల కోసం ఎయిరిండియా విమాన ఖర్చుల బిల్లులను అందజేయాలని కేంద్ర సమాచార కమిషన్ విదేశీ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. 2013-14 ఆర్థిక సంవత్సరం నుంచి 2016-17 ఆర్థిక సంవత్సరం వరకూ మోడీ విదేశీ ప్రయాణాలకు ఎయిరిండియా ఖర్చును తెలియజేయాలని అడిగింది. నేవీలో పదవీ విరమణ పొందిన లోకేశ్ భత్రా అనే వ్యక్తి మోడీ విదేశీ ఖర్చుల వివరాలు కోరగా.. తగిన వివరాలు పంపించాలని విదేశీ మంత్రిత్వ శాఖను సీఐసీ అడిగింది. తొలుత ఈ విషయంపై విదేశీ మంత్రిత్వ శాఖను కోరగా అస్పష్టమైన సమాచారం అందించారని భత్రా తెలిపారు. దీంతో ఆయన సమాచార హక్కు చట్టం కింద సీఐసీని ఆశ్రయించారు. మోడీ విదేశీ పర్యటన నేపథ్యంలో భారత వైమానిక దళం, ఎయిరిండియాకు సంబంధించి భత్రా అడిగిన వివరాలు చాలా ఎక్కువగా ఉన్నాయని, ఆయన అడిగిన సమాచారం ఇచ్చేందుకు భారీ సంఖ్యలో రికార్డులను చాలా మంది అధికారులు పరిశీలించాల్సి వస్తోందని విదేశీ మంత్రిత్వ శాఖ తెలిపింది. అయితే ఈ వాదనలను సీఐసీ కమిషనర్ ఆర్కే. మాథుర్ తిరస్కరించారు. బిల్లుల ప్రకారమే పేమెంట్స్ జరిగాయో లేదో తెలుసుకోవడానికి, ఇంకా చెల్లించాల్సిన డబ్బు ఎంతో ప్రజలకు తెలియజేయాలని వివరాలు కోరినట్లు భత్రా తెలిపారు. దీంతో 2013-17 సంవత్సరాల మధ్య మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించిన ట్రావెల్ బిల్లులను విదేశీ మంత్రిత్వ శాఖ వెల్లడించాల్సిందేనని సీఐసీ ఆదేశించింది.

హోలీ వేడుకలకు సీఎం దూరం



పాట్నా: ముజఫర్ నగర్ ఘటనలో తొమ్మిదిమంది చిన్నారులను ఓ వాహనం చిదిమేసిన ఘటన నేపథ్యంలో ఈసారి హోలీ వేడుకలకు దూరంగా ఉంటాలని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నిర్ణయం తీసుకున్నారు. మృత్యు శకటాన్ని మనోజ్ బైతా అనే బీజేపీ నేత నడిపారంటూ ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఆ పార్టీ నుంచి బైతాను సస్పెండ్ చేశారు. బైతాను ఎలాగైనా బయట పడేసేందుకు, నేపాల్ పారిపోయేందుకు ప్రభుత్వం సహకరిస్తోందంటూ విపక్షాలు ఇప్పటికే నితీష్ సర్కార్‌పై విమర్శల దాడి చేసింది. ఈ నేపథ్యంలో ఈసారి హోలీ వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణ యం తీసుకున్నట్టు నితీష్ ప్రకటించారు. అయితే విపక్షాలు సైతం ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ముఖ్యమంత్రి వేడుకల దూరమంటూ చెబుతున్నా... ఉప ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ షిండే సహా పలువురు బీజేపీ నేతలు రాజ్యసభ ఎంపీ ఆర్కే సిన్హా నివాసంలో హోలీ ఆడిన ఫోటోలను ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ విడుదల చేశారు. సుశీల్ మోదీతో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మంగల్ పాండే, రోడ్ల శాఖ మంత్రి నంద్ కిషోర్ యాదవ్ తదితరులు ఆ ఫోటోల్లో హోలీ ఆడుతున్నారు. చిన్నారుల మృతికి రాష్ట్రప్రజానీకం విచారంలో మునిగిపోతే బీజేపీ నేతలు ఏమాత్రం పట్టనట్టుగా హోలీ వేడుకలు జరుపుకొంటున్నారంటూ తేజస్వి పలు ఫోటోలను ట్వీట్ చేశారు. గత ఏడాది నితీష్ కుమార్ తన పార్టీ నేతలతో కలిసి పాట్నాలోని అన్నే మార్గ్‌లో ఉన్న తన అధికార నివాసంలో హోలీ ఆడారు.

పోకిరీని స్టేషన్‌కు ఈడ్చుకెళ్లింది



న్యూఢల్లీ: వేధిస్తున్న వ్యక్తిని లాగి పెట్టి చెంపపై కొట్టి పోలీస్ స్టేషన్‌కి ఈడ్చుకెళ్లిన ఘటన రాజధాని నగరం ఢిల్లీలో చోటుచేసుకుంది. వెస్ట్ ఢిల్లీలో రద్దీగా ఉన్న గఫ్ఫార్ మార్కెట్‌లో శనివారం ఓ యువతి తన స్నేహితులతో కలిసి నడుస్తుండగా.. నలుగురైదుగురు అబ్బాయిలు వెనుక వస్తూ అసభ్యంగా వ్యాఖ్యలు చేస్తూ వేధింపులకు గురిచేశారు. దీంతో వారిని తప్పించుకునేందుకు అమ్మాయిలు ఆటో ఎక్కారు. అయినా ఆ పోకిరీలు ఆగలేదు. ఆటోను కూడా ఫాలో అవుతూ అసభ్యంగా కామెంట్లు చేస్తూ వచ్చారు. దీంతో ఓ యువతికి ఓపిక నశించి ఆటో ఆపి కిందకు దిగింది. పట్టరాని కోపంతో పోకిరీల్లో ఒకడిని కాలర్ పట్టుకుని చెంప పగలగొట్టింది. ఈ పరిణామంతో చుట్టూ జనం మూగారు. ఆమె అంతటితో ఆగకుండా వాడిని కాలర్ పట్టుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు లాక్కుపోయింది. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. వారిని హరియాణాకు చెందిన మనీశ్, అభిషేక్‌లుగా గుర్తించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జైళ్ల పరిస్థితులపై వివరాలకు సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న జైళ్ల పరిస్థితులపై వివరాలు సమర్పించాలని జాతీయ న్యాయసేవల సంఘానికి (ఎన్ఏఎల్ఎస్ ఏ, నల్సా) సుప్రీంకోర్టు ఆదేశించింది. గత ఏడాది డిసెంబరు నాటికి జైళ్లలో ఖైదీల ఆక్యుపెన్సీ శాతం 150పైగా ఉన్న కరాగారాల వివరాలు అందజేయాలని, అలాగే కిక్కిరిసిన జైళ్ల సమస్యలను కూడా పరిశీలించాలని సూచించింది. మహిళా ఖైదీల పునరావాసం, వారి పిల్లల సంక్షేమాన్ని కూడా పరిశీలించాలని ఈ విషయంలో అమికస్ క్యూరీగా వ్యవహరిస్తున్న న్యాయవాదిని జస్టిస్ మదన్ బి లోకూర్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. జైళ్లు, అండర్ ట్రయల్ రివ్యూ కమిటీల (యుటీఆర్‌సీ)కు నిర్దేశించిన ప్రామాణిక నిర్వహణ ప్రక్రియపై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు సమర్పించిన వివరాలపై మార్చి 27న విచారణ జరుపుతామని తెలిపింది.

మైనర్ బాలికపై వైద్యుడి అఘాయిత్యం



సవాయ్: ఆసుపత్రిలో వైద్య పరీక్షల కోసం వచ్చిన మైనర్ బాలికపై వైద్యుడు అత్యాచారం చేశాడు. రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్‌లో ఈ దారుణం చోటు చేసుకుంది. స్థానిక కుటుంబానికి చెందిన ఓ బాలిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. వైద్య పరీక్షల అనంతరం తిరిగి ఇంటికెళ్లే నిమిత్తం ఆసుపత్రి ముందు ఉన్న బస్టాప్‌లో వేచి ఉంది. ఇదే సమయంలో ఆ ఆసుపత్రిలో పనిచేసే వైద్యుడు తన కారులో వచ్చాడు. ఆ మైనర్ బాలికకు లిఫ్ట్ ఇస్తానని చెప్పి కారులో ఎక్కించుకున్నాడు. ఆమెను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి కారులోనే అత్యాచారానికి పాల్పడ్డాడు. వైద్యుడు తనపై అఘాయిత్యానికి పాల్పడుతున్న సమయంలో బాధితురాలు తన సోదరుడికి ఫోన్ చేయడానికి ప్రయత్నించి విఫలమైంది. కీచకపర్వం తర్వాత ఆ డాక్టర్ ఆమెను అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. కుటుంబసభ్యుల సహకారంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసిన పోలీసులు ఆ కీచక డాక్టర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

న్యూగినియాలో భూకంపం



పపువా న్యూగినియా: పపువా న్యూగినియాలో శక్తిమంతమైన భూకంపం కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 31కి చేరింది. మరో 300 మంది గాయపడగా.. భారీగా ఆస్తినష్టం జరిగింది. యంగా రాష్ట్రం ఫోర్జెరా కేంద్రంగా 7.5 తీవ్రతతో వచ్చిన భూకంపం కారణంగా అనేక ప్రాంతాల్లో సమాచార వ్యవస్థ కుప్పకూలింది. క్షేత్రస్థాయిలో సహాయ చర్యలు ముమ్మరం చేసిన అధికారులు ప్రకృతి ప్రకోపంతో జరిగిన నష్టంపై ఇప్పుడిప్పుడే ఓ అంచనాకు వస్తున్నారు. దక్షిణ ఐల్యాండ్స్ రాజధాని నిందిలో భూకంపం వల్ల 13 మంది మరణించినట్లు తెలిపారు. హుటుబా, ఓసాబేలో మరో 18 మంది చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. భూకంపం కారణంగా పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడి అనేక ఇళ్లు ధ్వంసమైనట్లు తెలిపారు.

చారిటీ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో బోల్ట్ సారథ్యం




పారిస్ : ఇన్నాళ్లూ మనం దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ పరుగును, ప్రపంచ రికార్డులను చూశాం. ఇక మీదట అతని సారథ్యాన్ని చూడబోతున్నాం. ఈ జమైకన్ స్ప్రింట్ స్టార్ చిన్నారుల సంక్షేమం కోసం యూనిసెఫ్ సంస్థ నిర్వహిస్తున్న ఛారిటీ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో తలపడేందుకు సిద్ధమయ్యాడు. ఫుట్‌బాల్ అంటే ఎంతో ఇష్టపడే ఉసేన్ బోల్ట్ సాకర్ ఎయిడ్ వరల్డ్ ఎలెవన్ జట్టుకు సారథిగా వ్యవహరిస్తాడు. అవతలి జట్టు (ఇంగ్లండ్)కు బ్రిటిష్ రాక్‌స్టార్ రాబీ విలియమ్స్ నాయకత్వం వహించనున్నాడు. మాంచెస్టర్ యునైటెడ్‌కు చెందిన ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో జూన్ 10న ఈ మ్యాచ్ జరగనుంది. దీనికి సంబంధించిన ప్రచార వీడియోలో బ్రెజిల్ స్టార్ రొనాల్డినో, రియల్ మాడ్రిడ్ కోచ్ జినెదిన్ జిదాన్, అమెరికన్ కామెడీ యాక్టర్ విల్ ఫెరెల్ నటించారు. తన సాకర్ ముచ్చటపై బోల్ట్ ట్విట్టర్‌లో సెలబ్రిటీస్, లెజెండ్స్, బ్రాండ్ న్యూ కెప్టెన్‌తో సాకర్ ఎయిడ్ వరల్డ్ ఎలెవన్ జట్టు సిద్ధమైంది అని ట్వీట్ చేశాడు.

ముక్కోణపు టీ20 సిరీస్‌కు మాథ్యూస్ దూరం



కొలంబో : భారత్-శ్రీలంక-బంగ్లాదేశ్ మధ్య మార్చి 6 నుంచి 18 వరకు ముక్కోణపు టీ20 సిరీస్ జరగనుంది. కొలంబో వేదికగా జరిగే ఈ టోర్నీకి భారత్ ఇప్పటికే జట్టును ప్రకటించింది. సారథి విరాట్ కోహ్లీకి విశ్రాంతి ఇచ్చిన బీసీసీఐ రోహిత్ శర్మకు జట్టు పగ్గాలు అప్పగించింది. ఇదిలా ఉండగా.. ఆతిథ్య శ్రీలంక ఆటగాళ్లు గాయాలతో సతమతమవుతున్నారు. వన్డే సారథి మాథ్యూస్‌తో పాటు నువాన్ ప్రదీప్, కుశాల్ జనిత్ పెరీరా, చమీర కూడా గాయాలతో బాధపడుతున్నారు. ఇటీవల బంగ్లాదేశ్ పర్యటనలో వీరు గాయపడ్డారు. దీంతో త్వరలో సొంతగడ్డపై జరిగే ముక్కోణపు టీ20 టోర్నీకి మాథ్యూస్ దూరం కానున్నట్లు ఆ దేశ బోర్డు ప్రకటించింది. 30 ఏళ్ల మాథ్యూస్ బంగ్లాదేశ్‌తో ఆడిన మొదటి వన్డేలోనే గాయపడ్డాడు. కాలి కండరాలు పట్టేయడంతో మాథ్యూస్ సిరీస్ మధ్యలోనే స్వదేశానికి వచ్చేశాడు. గాయం తీవ్రమైంది కాకపోయినప్పటికీ లంక క్రికెట్ బోర్డు మాథ్యూస్ ఆడేందుకు క్లియరెన్స్ ఇవ్వలేదు. జట్టు వైద్యులు, ఫిజియోలు ఇచ్చిన నివేదిక కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. చమీరా కూడా ఫిట్‌నెస్ పరీక్షకు హాజరుకానున్నాడు. ఒకట్రెండు రోజుల్లో శ్రీలంక క్రికెట్ బోర్డు కూడా జట్టును ప్రకటించనుంది. దినేశ్ చండీమాల్‌కు కెప్టెన్సీ దక్కే అవకాశం ఉంది.

అమ్మాయిల కుస్తీ పోటీల్లో అబ్బాయి విజయం



సైప్రెస్ : అమెరికాలోని టెక్సాస్‌లో జరిగిన అమ్మాయిల కుస్తీ పోటీలో ఓ అబ్బాయి గెలుపొందాడు. అదెలాగ అనుకుంటున్నారా? అతడు ఓ ట్రాన్స్‌జెండర్. ఆమె నుంచి అతడుగా మారి లింగమార్పిడి చేయించుకున్న 18 ఏళ్ల మాక్ బెగ్స్ టెక్సాస్ గర్ల్స్ క్లాస్ 6-ఏ 110 పౌండ్ల డివిజన్‌లో విజయం సాధించాడు. హూస్టన్‌కు సమీపంలోని సైప్రెస్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో చెల్సియా శాంచెజ్‌ను భారీ తేడాతో ఓడించి అతడు టైటిల్ దక్కించుకున్నాడు. గత ఏడాది కూడా అతడు చెల్సియాపైనే విజయం సాధించి ఈ టైటిల్‌ను దక్కించుకోవడం గమనార్హం. డలాస్‌కు సమీపంలోని ఈలస్ ట్రినిటీ హైస్కూల్‌లో చదువుకుంటున్న మాక్ బెగ్స్ అసలు పేరు మాకెన్జీ. అమ్మాయిగా జన్మించిన మాక్ అబ్బాయిగా మారేందుకు కొంతకాలంగా చికిత్స తీసుకుంటున్నాడు. చికిత్సలో భాగంగా అతడి శరీరంలో కొంత మోతాదులో టెస్టోస్టిరాన్ హార్మోన్‌ను కూడా ఎక్కించారు. అయితే టెక్సాస్ చట్టాల ప్రకారం.. ఆటగాళ్లు తమ జనన ధ్రువీకరణ పత్రంలో నమోదు చేసిన జెండర్ ప్రకారమే పోటీ పడాల్సి ఉంటుంది. మాక్ పుట్టినప్పుడు అమ్మాయిగా నమోదుచేసినందున ఇప్పుడు కుస్తీ పోటీల్లో అమ్మాయిల విభాగంలోనే పోటీ పడాల్సి వస్తోంది. అయితే మాక్‌కు అబ్బాయిల విభాగంలో పోటీ పడాలని అనుకుంటున్నాడట. కానీ సాధ్యపడలేదు. మాక్ విజయంపై మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. టెక్సాస్ చట్టాలపైనా, ట్రాన్స్‌జెండర్ హక్కులపైనా మాక్ విజయం పెద్ద చర్చకు తెరతీసింది. టెస్టోస్టిరాన్ తీసుకుంటూ అమ్మాయిలతో పోటీ పడడాన్ని కొందరు విమర్శిస్తున్నారు. స్కూల్ అథ్లెట్లు స్టెరాయిడ్స్ తీసుకోవడం నిషేధమని మరికొందరు అంటున్నారు. అయితే మాక్ చికిత్సలో భాగంగా చాలా తక్కువ మోతాదులో వైద్య అవసరం నిమిత్తం తీసుకోవడం నిబంధనలకు లోబడే ఉందని తెలిపారు. ఏదైమైనా తాను మాత్రం విజయం కోసం చాలా కష్టపడ్డానని, ఎవరేమనుకున్నా తాను ఛాంపియన్‌నే అని మాక్ తెలిపాడు.

ఐపీఎల్ ఆధారంగా టీమిండియాలోకి

పునరాగమనమా..?



- నేనలా అనుకోవడం లేదు
- అశ్విన్ మనసులో మాట

న్యూఢిల్లీ : దాదాపు ఏడాది క్రితం భారత పరిమిత ఓవర్ల క్రికెట్ నుంచి దూరమైన రవిచంద్రన్ అశ్విన్.. పునరాగమనం చేయడం కోసం శ్రమిస్తూనే ఉన్నాడు. కేవలం టెస్టు ఫార్మాట్‌కే పరిమితమైన ఈ సీనియర్ ఆఫ్ స్పిన్నర్.. పరిమిత ఓవర్ల క్రికెట్ జట్టులో చోటు కోల్పోవడం జీవితంలో భాగంగానే పేర్కొన్నాడు. అందుకోసం నిద్రలేని రాతలు ఏమీ గడపలేదన్నాడు. ఈ మేరకు వచ్చే ఐపీఎల్ సీజన్‌లో కింగ్స్ పంజాబ్‌కు కెప్టెన్‌గా ఎంపికైన అశ్విన్ మాట్లాడుతూ.. తాను భారత పరిమిత ఓవర్ల జట్టులోకి పునరాగమనం చేయడం అనేది కచ్చితంగా జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశాడు. కాగా, దీనికోసం ఐపీఎల్‌ను ప్లాట్‌ఫామ్ చూడటం లేదన్నాడు. 'టీమిండియాలో రీఎంట్రీ కోసం ఐపీఎల్‌ను ప్రామాణికంగా చూడటం లేదు. ప్రతీ ఏడాది ఐపీఎల్ ఆడుతున్నట్లే ఈ ఏడాది కూడా ఆడుతున్నా. అదే మైండ్ సెట్‌తో పోరుకు సిద్ధమవుతున్నా. అయితే ఈ సీజన్‌లో నాపై అతి పెద్ద బాధ్యత పడింది. కెప్టెన్‌గా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడం నా ముందున్న సవాల్. దానిపైనే దృష్టి పెట్టా. అంతేకానీ ఐపీఎల్‌ను టీమిండియా జట్టులోకి పునరాగమనం కోసం మాత్రం చూడటం లేదు. జాతీయ జట్టులో నా రీఎంట్ర కచ్చితంగా ఉంటుందనే నమ్మకం ఉంది' అని అశ్విన్ తెలిపాడు.

యువీ, గేల్‌ను హ్యాండిల్ చేయగలను

పరిమిత ఓవర్ల క్రికెట్‌లో టీమిండియా తరఫున పునరాగమనం చేసేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను వేదికగా భావించడం లేదని సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. కింగ్స్ ఎలెవన్ పంజాబ్‌కు సారథ్యం వహించడమే తనకు ఇప్పుడున్న పెద్ద బాధ్యతని పేర్కొన్నాడు. యువరాజ్ సింగ్, ఆరోన్ ఫించ్, డేవిడ్ మిల్లర్‌లను కాదని జట్టు యాజమాన్యం అశ్విన్‌ను పంజాబ్ సారథిగా ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. భారత్ తరఫున పునరాగమనం చేసేందుకు ఐపీఎల్‌ను వేదికగా భావించడం లేదు. ఒక ప్రత్యేకమైన దృక్పథంతో ఏటా ఐపీఎల్‌కు సన్నద్ధం అవుతాను. ఈ ఏడాది నాకు కొత్త బాధ్యతలు (సారథ్యం) అందాయి. ఆ సవాల్‌ను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాను అని అశ్విన్ అన్నాడు. సీనియర్లు, స్టార్లు ఉన్న కింగ్స్‌లో తుది జట్టును ఎంపిక చేయడం అశ్విన్ కత్తిమీద సామే. అయితే దానిని సమర్థవంతంగా నిర్వహిస్తానని అంటున్నాడు. పదేళ్లు అంతర్జాతీయ క్రికెట్ ఆడాను. సీనియర్ ఆటగాళ్లను హ్యాండిల్ చేయడంలో ఇబ్బంది వస్తుందని అనుకోవడం లేదు. నేనూ వారిలో ఒకడిని. జట్టును విజయవంతంగా నడపడంలో అంతర్గతంగా వారంతా కీలక పాత్ర పోషిస్తారని అనుకుంటున్నా. యువరాజ్, గేల్, మిల్లర్‌ను హ్యాండిల్ చేయడం సమస్యేమీ కాదు అని అశ్విన్ పేర్కొన్నాడు. కొత్త కుర్రాడు, అఫ్గాన్ నయా స్పిన్నర్ ముజీబ్ జర్దాన్ నుంచి కొత్త టెక్నిక్‌లు నేర్చుకుంటానని అశ్విన్ అన్నాడు. 2009 నుంచి 2015 వరకు చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడడం ప్రత్యేకమని వెల్లడించాడు.

ఆసీస్‌తో తలపడే టీమిండియా ఎంపిక



ముంబయి : వచ్చే నెల సొంతగడ్డపై ఆసీస్‌తో తలపడే భారత మహిళల జట్టును బీసీసీఐ ప్రకటించింది. మిథాలీ రాజ్, హర్మన్‌ప్రీత్ కౌర్‌కు కెప్టెన్, వైస్‌కెప్టెన్ బాధ్యతలు అప్పగించారు. భారత్-ఆస్ట్రేలియా మధ్య మార్చి 12 నుంచి మూడు వన్డేల సిరీస్ జరగనుంది. వడోదర వేదికగా ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. సఫారీ గడ్డపై వన్డే, టీ20 సిరీస్‌లను కైవసం చేసుకున్న భారత మహిళల జట్టు రెట్టించిన ఉత్సాహంతో ఆసీస్‌తో పోరుకు సిద్ధమౌతోంది. దక్షిణాఫ్రికా పర్యటనలో గాయపడిన స్టార్ బౌలర్ జులన్ గోస్వామి ఆసీస్‌తో వన్డే సిరీస్‌కు దూరమైంది.

జట్టు : మిథాలీ రాజ్ (కెప్టెన్), హర్మన్‌ప్రీత్ కౌర్ (వైస్ కెప్టెన్) స్మృతి మంధాన, పూనమ్ రౌత్, వేద కృష్ణమూర్తి, రోడక్స్, మోనా మిశ్రం, స్మృతి వర్మ (వికెట్ కీపర్), రాజేశ్వరి గైక్వాడ్, శిఖా పాండే, సుకన్య పరిద, పూజ, దీప్తి శర్మ.

*షెడ్యూల్ : తొలి వన్డే-మార్చి **12**న - వడోదర, రెండో వన్డే-మార్చి **15**న-వడోదర, మూడో వన్డే-మార్చి **18**న-వడోదర*

వార్న్ ఉన్నా... కొత్త స్పిన్ కోచ్



ముంబయి : టీమిండియా మాజీ స్పిన్నర్ సాయిరాజ్ బహుతులేను రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీ స్పిన్ బౌలింగ్ కోచ్‌గా ఎంపిక చేసింది. రెండేళ్ల నిషేధం తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అడుగుపెడుతున్న రాయల్స్ ఆయన ఎంపికకు మొగ్గుచూపింది. ముంబయి తరఫున ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడిన బహుతులే 188 మ్యాచుల్లో 26 సగటుతో 630 వికెట్లు తీశారు. బ్యాటింగ్‌లోనూ రాణించి 31.83 సగటుతో 6,176 పరుగులు చేశారు. బహుతులే భారత్ తరఫున రెండు టెస్టులు ఆడి 3 వికెట్లు తీశారు. ఎనిమిది వన్డేల్లో ప్రాతినిధ్యం వహించారు. మూడేళ్లుగా ఆయన బెంగాల్ రంజీ జట్టు కోచ్‌గా పనిచేస్తున్నారు. ఐపీఎల్‌లో అవకాశం ఇచ్చినందుకు బహుతులే సంతోషం వ్యక్తం చేశారు. రాజస్థాన్ రాయల్స్ శిక్షణ బృందంలో భాగం అవ్వడం గౌరవంగా భావిస్తున్నా. దిగ్గజ స్పిన్నర్ షేన్‌వార్న్ మెంటార్‌గా ఉన్న జట్టులో ఉన్నందుకు సంతోషంగా ఉంది. ఆటగాళ్లకు నా విజ్ఞానాన్ని పంచేందుకు సిద్ధంగా ఉన్నా అని ఆయన అన్నారు. రాజస్థాన్ రాయల్స్ షేన్‌వార్న్‌ను మెంటార్‌గా, ఆస్ట్రేలియా సారథి స్టీవ్‌స్మిత్‌ను సారథిగా ఎంపిక చేసింది.

ఇంగ్లాండ్, ఆసీస్ గడ్డపై విజయం మనదే : గంగూలీ




న్యూఢిల్లీ : సఫారీ గడ్డపై వన్డే, టీ20 సిరీస్‌లు గెలిచిన కోహ్లీ సేనపై మాజీ క్రికెటర్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా భారత క్రికెట్ జట్టు మాజీ సారథి సౌరభ్ గంగూలీ మాట్లాడుతూ.. కోహ్లీ నాయకత్వంలోని టీమిండియా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా గడ్డపై కూడా తప్పక విజయాలు నమోదు చేస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశాడు. సఫారీ గడ్డపై జరిగిన టెస్టు, వన్డే, టీ20 సిరీస్‌ల్లో కోహ్లీ తన బ్యాటింగ్ ప్రదర్శనతో ఎంతో ఎత్తు ఎదిగాడు. ఇది శుభపరిణామం. ఎందుకంటే ఈ ఏడాది కోహ్లీ సేన ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా పర్యటనలకు వెళ్లనుంది. ఈ రెండు దేశాల్లో కోహ్లీ సేనకు టెస్టు సిరీస్‌లను సొంతం చేసుకునే సత్తా ఉంది. భువనేశ్వర్ కుమార్, బుమ్రాతో భారత బౌలింగ్ బలంగా ఉంది. సఫారీ గడ్డపై భారత్‌కు శుభారంభం దక్కలేదు. టెస్టు సిరీస్ కోల్పోయింది. అయినా ఏ మాత్రం ఆత్మవిశ్వాసం కోల్పోలేదు. చివరి టెస్టులో విజయంతో పాటు వన్డే, టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. అంతేకాదు, కీలకమైన చివరి టీ20 ఆడే సమయంలో జట్టులో విరాట్ కోహ్లీ కూడా లేడు. జట్టు సభ్యులంతా సమష్టిగా రాణిస్తున్నారు. ఇలాగే రాణిస్తే ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా గడ్డపై కూడా కోహ్లీ సేన విజయం సాధిస్తుంది అని గంగూలీ తెలిపాడు. ఈ ఏడాది జులై మొదటి వారంలో భారత్-ఇంగ్లాండ్ మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. సిరీస్ ప్రారంభానికి నెల రోజుల ముందే టీమిండియా ఇంగ్లీష్ గడ్డపై అడుగుపెట్టనుంది. గతంలో ధోనీ నాయకత్వంలో టీమిండియా ఇంగ్లాండ్, ఆసీస్ గడ్డపై జరిగిన సిరీసుల్లో ఓటమిపాలైన విషయం తెలిసిందే.

అప్పుడు గంభీర్.. ఇప్పుడు కోహ్లీ

న్యూఢిల్లీ : ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహించిన ఇంగ్లాండ్ క్రికెటర్ క్రిస్ వోగ్స్ ఈ ఏడాది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడనున్నాడు. రూ.7.4 కోట్లు పెట్టి ఆర్.సి.బి. వోగ్స్‌ను సొంతం చేసుకుంది. తాజాగా వోగ్స్ మాట్లాడుతూ..విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్, మొయిన్ అలీ లాంటి అగ్రశ్రేణి ఆటగాళ్లతో ఆడటం ఎంతో సంతోషంగా ఉంది. డ్రెస్సింగ్ రూమ్‌లో వీరి నుంచి నేర్చుకునేందుకు నాకు ఎంతో సమయం దొరుకుతుంది. గతంలో గౌతమ్ గంభీర్ కెప్టెన్‌లో ఆడాను. ఇప్పుడు కోహ్లీ నాయకత్వంలో ఆడబోతున్నాను. ప్రపంచం మెచ్చిన ఆటగాళ్లలో కోహ్లీ ఒకడు. ఐపీఎల్ కోసం ఎదురుచూస్తున్నాను అని వోగ్స్ తెలిపాడు. అనంతరం తాను బౌలింగ్ విభాగంలో మరింత మెరుగ్గా రాణించేందుకు భారత మాజీ క్రికెటర్ లక్ష్మీపతి బాలాజీ ఎంతో సాయం చేశాడని వోగ్స్ పేర్కొన్నాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు బౌలింగ్ మెంటార్‌గా ఉన్న లక్ష్మీపతి బాలాజీ నుంచి ఎంతో నేర్చుకున్నా. అతనిచ్చిన విలువైన సలహాలు, సూచనలతోనే ఇప్పుడు బాగా రాణించగలుగుతున్నాను అని వోగ్స్ వివరించాడు.

'ఆఫ్గన్' పగ్గాలు రషీద్‌ఖాన్‌కు



కాబూల్ : స్పిన్ మిస్సైల్‌గా పిలుచుకునే ఆఫ్ఘనిస్తాన్ లెగ్‌స్పిన్నర్ రషీద్‌ఖాన్ మరో రికార్డు సృష్టించాడు. అతి చిన్న వయస్సులోనే కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి అరుదైన రికార్డును అందుకున్నాడు. అఫ్ఘనిస్తాన్ కెప్టెన్ అస్గర్‌కు శస్త్ర చికిత్స జరగడంతో అతని స్థానంలో రషీద్‌కు తాత్కాలిక సారథిగా భాధ్యతలు అప్ప గిస్తూ ఆ దేశ క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంది. దీంతో 19 ఏళ్ల 159 రోజు లకే కెప్టెన్ బాధ్యతలు స్వీకరించిన పిన్నవయస్కుడిగా రషీద్ ఘనత సాధించాడు. రషీద్ కంటే ముందు బంగ్లాదేశ్ క్రికెటర్ రాజిన్ సలేహ్ తక్కువ వయస్సులో నాయకత్వ బాధ్యతలు చేపట్టిన వారిలో టాప్‌లో కొనసాగాడు. తాజాగా అతని రికార్డును రషీద్ బ్రేక్ చేశాడు. మరోవైపు మహిళ క్రికెట్ లోనూ రషీద్ కంటే చిన్న వయస్సులో కెప్టెన్సీ చేపట్టిన వారు లేరు. ఇటీవల ఐసీసీ ప్రకటించిన వన్డే, టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్ జాబితాలో కూడా రషీద్ అతి పిన్న వయసులో బౌలింగ్ విభాగంలో అగ్రస్థానానికి చేరి రికార్డ్ సృష్టించాడు. 19 ఏళ్ల 153 రోజుల వయసున్న రషీద్ ఖాన్ వన్డే క్రికెట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్‌లో నిలిచిన అత్యంత పిన్న వయసున్న క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. గతంలో పాకిస్థాన్ మాజీ ఆఫ్ స్పిన్నర్ సైక్లెన్ ముస్తాక్ 21 ఏళ్ల వయస్సులో నం.1 స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·